ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 343, పేజీలు : 12 వెల : 6.50

అయోధ్య రామునికి అరుదైన కానుకలు
విమానం తలుపు తెరచి కిందకు దూకిన వ్యక్తి
5లో


మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
స్వయం ఉపాధి మహిళలకు స్వావలంబన కల్పిస్తుంది
10 కోట్ల కంటే ఎక్కువ మంది మహిళలు స్వయం సహాయక సంఘాలలో చేరారు,
2 కోట్ల మంది మహిళలను లఖపతి దీదీగా తీర్చిదిద్దుతామని సంకల్పించారు
మరింత సమాచారం కోసం స్కాన్ చెయ్యండి
మన సంకల్పం వికసిత భారత్
CBC 22201/13/0127/2324


# చిరు వ్యాపారులకు భారీ సాయం

## అందరూ బాగుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## 'జగనన్న తోడు'లో రూ. 86 కోట్ల వడ్డీలేని రుణాలు అందజేసిన సిఎం జగన్


గురువారం జగనన్నతోడు లబ్దిదారుల ఖాతాలకు కంప్యూటర్ బటన్ నొక్కి నిధులు జమచేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో కుల,మత రహితంగా ప్రతి కుటుంబం బాగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.జాతీయ స్థాయిలో ఈ పథకం రాష్ట్రానికి మంచి గుర్తింపు తెచ్చిందన్నారు.మనది చెప్పిందిచేస్తున్న ప్రభుత్వం అన్నారు.ఎక్కడా మాట తప్పమన్నారు.ఆ లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. మన ప్రభుత్వం మానవత్వానికి చిరునామా అన్నారు.అందుకే అందరికి అండగా ఉంటున్నామన్నారు.రోజు వారి వ్యాపారాలపై బతికే చిరుజీవులకు బ్యాంకర్లుతో మాట్లాడి ఆర్థికంగా సాయం అందిస్తున్నామన్నారు. మన సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగానే చిరు వ్యాపారులపై వడ్డీ భారం పడకుండా వాళ్ల కాళ్లపై వారు నిలబడేందుకే జగనన్న తోడు కార్యక్రమం తీసుకొచ్చామని జగన్ అన్నారు. చిరువ్యాపారులు ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ,మరో ఇద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న,చిరు వ్యాపారులు వడ్డీల బారిన పడకుండా వారికి అండగా నిలబడుతూ వారి ఇంట ముందుగానే పండగ సంతోషాలు వెల్లి విరిసేలా పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూందన్నారు.

ఒక్కొక్కరికి రూ.10వేలు అంతకు పైగా 3,95, 000చిరు వ్యాపారులకు రూ.417.94 కోట్ల వడ్డీ లేని కొత్త రుణాలు,మొత్తం 16,73,576 మంది లబ్దిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81 లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ కలిపి మొత్తం రూ.431.58 కోట్లను సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తన కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో జమ చేసారు.లబ్ధిదారులకు వరుసగా 8వ విడుతగా ఈ నిధులను సిఎం జగన్ జమ చేసారు. ఇందుకు సంబంధించిన భారీ చెక్కు నకలును ఆవిష్కరించారు. అంతకు ముందు ఆయన రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టర్లులోఉన్న ఆయాజిల్లా మంత్రులు, ఎంఎల్ఎలు, కలెక్టరు, ఇతర అధికారులతో వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన జగనన్నతోడు కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. నిరుపేదలైన చిరు వ్యాపారులు,హస్త కళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారిని వారి కాళ్ల మీద వారిని నిలబెడుతూ ఒక్కొక్కరికి ఏటా రూ.10వేల రుణం సున్నా వడ్డీకి అందిస్తూ,రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన వారికి రూ.10వేలకు అదనంగా ఏడాదికిమరో రూ.10వేలచొప్పున ప్రభుత్వం జోడిస్తూంది రూ.13వేలువరకు వడ్డీ లేని రుణం.నేడు అందిస్తున్న వడ్డీ రీయంబర్స్
≫2


గురువారం న్యూఢిల్లీలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు అందుకుంటున్న మంత్రి ఆదిమూలపు, గుంటూరు మేయర్ తదితరులు

## గుంటూరు, విశాఖ, విజయవాడకు

# స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపికి కేంద్రప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల పంట పండింది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో ఎపి నాలుగు జాతీయ అవార్డులు,ఒక రాష్ట్ర స్థాయి అవార్డును గెల్చుకుంది.

జాతీయ స్థాయిలో గుంటూరు ఆలిండియా రెండవ ర్యాంకు, గ్రేటర్ విశాఖకు ఆలిండియా 4వ ర్యాంక్, విజయవాడ ఆలిండియా 6వ ర్యాంకు,తిరుపతి ఆలిండియా 8వ ర్యాంకును సాధించాయి. అత్యంత పరిశుభ్రంగా నగరాలను తీర్చిదిద్దినందుకు గాను ఎపి ఈ అవార్డులను దక్కించుకుంది. పట్టణాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తోన్న కృషికి ఈ అవార్డులు చిహ్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

క్లీన్ ఏపి (/క్లాప్) ప్రోగ్రాం విజయవంతమైందన్నారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించామని, వారంతా తిరిగి విధుల్లో చేరారన్నారు. సమ్మె వల్ల కొంత ఇబ్బంది కల్గిందని ఇప్పుడు ఆ సమస్య పరిష్కారమయ్యిందన్నారు.

**రాష్ట్రానికి కొత్త రైళ్లు**

రాష్ట్రానికి కొత్త రైళ్లు వచ్చేసాయి. మూడు రైళ్లను శుక్రవారం గుంటూరు స్టేషన్
≫2

# ఆర్టీసి వెయ్యి స్పెషల్ బస్సులు

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త ప్రతినిధి:** అవకాశాలు సద్వినియోగం చేసుకొని ప్రయాణీకులకు మెరుగైన సేవలందించడంలో ఆర్టీసి కొత్త పుంతలు తొక్కుతోంది. ఇటీవల పరిణామాల నేపథ్యంలో తెలంగాణా ఆర్టీసికీ ఉన్న పరిమితులను ఏపీఎస్ఆర్టీసి సమర్ధంగా అందిపుచ్చుకోవడమే ఇందుకు తాజా నిదర్శనం. హైదరాబాద్ నుండి రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలకు అదనంగా వెయ్యి సంక్రాంతి స్పెషల్ బస్సులను నడపాలని ఆర్టీసి నిర్ణయించింది. అందులో హైదరాబాద్ నుండి సంక్రాంతి ముందు 1,600 బస్ సర్వీసులు, సంక్రాంతి తర్వాత 1500 బస్సు సర్వీసులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించింది.కాని తెలంగాణలోమహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తుండటంతో అంచనాలకు మించి మహిళా ప్రయాణీకులతో బస్సులు కిక్కిరిసి పోతున్నాయి. ఈనేపథ్యంలో సంక్రాంతికి ఎపిలోని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక
≫2

# జాతీయ రహదారులపై సంక్రాంతి సందడి

## కీసరవద్ద నాలుగు కి.మీ. మేర నిలిచిన ట్రాఫిక్


గురువారం కీసర వద్ద ట్రాఫిక్ నిలిచిన దృశ్యం

**విజయవాడ,జనవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా ప్రాంత జాతీయరహదారులపై పండుగ సందడి కొట్టొచ్చినట్లు కన్పడుతుంది.దారులన్ని కార్లతో రద్దీరద్దీగా ఉన్నాయి.ఫాస్ట్‌ట్యాగ్‌లున్నా ఈ పరిస్థితి తప్పడం లేదు.ఒక్కో ప్లాజా దగ్గర మాములు సమయాల్లో ఫాస్ట్‌ట్యాగ్ ఉంటే సెకన్లలో వాహనాలను ముందుకు అనుమతించే వారు. ఇప్పుడా సమయం ఎక్కువగా తీసుకుంటుంది.పైగా విఐపీలు,ఎంఎల్‌ఏ,ఎంఎల్‌సీ,ఎంపీల స్టికర్లులతో వాహనాలు రావడంతో వాటిని పరిశీలించడం, అనుమతిలేదని పక్కకు పంపించడంలో జాప్యం ఎక్కువగానే ఉంటుంది. 65వ, 16వ జాతీయ రహదారులను గమనిస్తే కార్లు బారులుతీరి మారథాన్ పరుగు తరహాలో ముందుకు సాగుతున్నాయి. గురువారం జాతీయరహదారులపై టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా కన్పించింది.వాహనాల తాకిడితో రోడ్డుపై సాధారణ ట్రాఫిక్ ఇబ్బందికరంగానే ఉంది.తెలంగాణా నుంచి భారీగా అక్కడి ఆంధ్ర ప్రాంతం నుంచి వెళ్ళి స్థిరనివాశితులుగా వున్నవారు తమతమ సొంత ఊర్లకు కార్లలో,ఆపై స్థాయివాహనాల్లో సంక్రాంతి వేడుకల్లో పాల్గొనే నిమిత్తం భారీగా తరలివెళ్లటంతో 65వ జాతీయ రహదారిపై నందిగామ,గట్టు భీమవరం టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ నిలిచివుంటుంది.

కీసర టోల్‌ప్లాజా వద్దనాలుగుకిలో మీటర్లు మేరకు ట్రాఫిక్ నిలిచిపోయింది.భారీగా తరలివెళుతున్న కార్లతో రహదారి సందడిగా ఉంది.శుక్రవారం అప్షనల్.రెండవ శనివారం,ఆదివారం కలిసిరావడంతో దీంతో గురువారంకుడా ,సీఎల్స్ తీసుకుని ఉద్యోగులు,పిల్లలకు సెలవులు కలిసిరావడంతో ఇతర రంగాలకు చెందిన వారు సొంత వాహనాల్లో తూర్పు కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలకు బయలుదేరారు, దాంతో వాహనాల రద్దీ రోడ్లపై భారీగా కన్పడుతుంది.సంక్రాంతి పండుగ తెలుగువారి సాంస్కృతిక ఆచారాల్లో ప్రధానమయిన పండుగయినప్పటికి, ఆంధ్రా ప్రాంతంలో ప్రత్యేకంగా నిర్వహిస్తారు. బోగినుంచి ముక్కనుమవరకు దాదాపు నాలుగురోజులు పాటుసాగే ఈ పర్వదినం కోసం ఉభయగోదావరి, గుంటూరు, కృష్ణాజిల్లాలకు హైదరాబాద్, వరంగల్,ఇతర తెలంగాణా నగరాలు, పట్టణాలనుంచి తరలివెళ్లే ఆంధ్ర ప్రాంతస్థిర నివాశితులు ఎక్కువగా విజయవాడ -హైదారాబాద్ రహదారినే ఎన్నుకుంటారు.దాంతో ఈ దారిపై కార్లసందడి అధికంగా ఉంది.
≫2



## 31నుంచి

# పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ, జనవరి 11:** పార్లమెంటు బడ్జెట్‌సమావేశాలు ఈనెల 31వ తేదీనుంచి ప్రారంభం అవుతున్నాయి. ఫిబ్రవరి 9వ తేదీవరకూ ఈ సమావేశాలు కొనసాగుతాయి. పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి తొలిరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి ఒకటవ తేదీనే ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. బడ్జెట్ సమావేశాల వెనువెంటనే పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతుందన్న ఊహాగానాల నేపథ్యంలో సీతారామన్ తాత్కాలిక బడ్జెట్‌లో పెద్దగా చెప్పుకోదగిన అంశాలు ఉండకపోవచ్చు. మహిళా రైతులకు పిఎం కిసాన్‌నిధికింద 12వేలు, పిఎం కిసాన్‌నిధి పెంపు వంటి ప్రచారాల నేపథ్యంలో తాత్కాలిక బడ్జెట్‌లో ప్రత్యేకాంశాలపై ఇప్పటికే కార్పొరేట్, పారిశ్రామిక రంగం రైతాంగాల్లో తీవ్రచర్చ జరుగుతోంది.

సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న క్రమంలో పూర్తిస్థాయి బడ్జెట్‌ప్రవేశపెట్టేందుకు వీలులేదు. కొత్తప్రభుత్వం ఎన్నికై పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత కొత్తగా సమగ్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఈలోపు తక్షణ కేటాయింపుల కోసం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం పార్లమెంటరీ చరిత్రలో ఆనవాయితీగా వస్తోంది.


గురువారం మూడో జాబితా విడుదల చేస్తున్న మంత్రి బొత్స, సజ్జల రామకృష్ణా రెడ్డి

# 21 మందితో వైఎస్సార్సీ మూడో జాబితా

**ఆరుగురు ఎంపి అభ్యర్థులు, 15 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు**

**విశాఖ పార్లమెంటుకు బొత్స ఝూన్సీ, మంత్రి గుమ్మనూరుకు కర్నూలు పార్లమెంటు**

**మంత్రి జోగు రమేష్‌కు స్థాన చలనం**

**విజయవాడ,జనవరి11, ప్రభాతవార్తప్రతినిధి:** అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 6గురు ఎంపీ,15 మంది ఎంఎల్‌ఏ అభ్యర్థుల (ఇన్‌చార్జీల) జాబితాను వెల్లడించింది.మొత్తం 21 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను సిఎం కార్యాలయ ప్రాంగణంలో గరువారం రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ, వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిలు విడుదల చేసారు.ఈ జాబితాను అనుసరించి మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు పార్లమెంటు పంపిస్తున్నారు.మంత్రి జోగి రమేష్‌కు స్థాన చలనం చేసారు. తెలుగుదేశం పార్టీకి నిన్న రాజీనామా చేసి, వైఎస్సార్సీలో చేరుతున్నట్లు ప్రకటించిన ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) విజయవాడ పార్లమెంటు ఇన్‌చార్జిగా నియమించారు. విశాఖ పార్లమెంటుకు బొత్స ఝాన్సీని, తిరుపతి పార్లమెంటుకు కోనేటి ఆదిమూలపు (ప్రస్తుతం సత్యవేడు ఎమ్మెల్యే), కర్నూలు పార్లమెంటుకు గుమ్మనూరు
≫2


# ఉత్తరాదిని కుదిపిన భూకంపం

## ❖ తీవ్రత 6.1గా నమోదు ❖ అఫ్ఘాన్, పాకిస్థాన్, ఇరాన్, నేపాల్‌లోనూ ప్రభావం

**న్యూఢిల్లీ, జనవరి 11:** ఉత్తరభారతంలోని ఢిల్లీ, దేశరాజధానిప్రాంతంలో స్వల్పభూప్రకంపనలు సంభవించాయి. గురువారం ఆఫ్ఘనిస్థాన్‌లో మధ్యాహ్నం 2.50 గంటలకు సంభవించిన తీవ్రస్థాయి భూకంపప్రభావం భారత్‌లోను కనిపించింది. ఈ భూకంపం ఆదేశంలో రిక్టర్‌స్కేలుపై 6.1 తీవ్రతతో నమోదయినట్లు సీస్మాలజీ అధికారులు వెల్లడించారు. 220 కిలోమీటర్ల లోతున ఈ భూప్రకంపనలు సంభవించాయి. ఆఫ్ఘన్‌భూకంప ప్రభావం భారత్‌లోని ఢిల్లీ, పాకిస్థాన్‌ప్రాంతాల్లోను,జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్ ప్రాంతంలోకూడా కనిపించాయి. అయితే ఎలాంటి ప్రాణ ఆస్థినష్టాలు సంభవించలేదని తేలింది. అంతేకాకుండాపొరుగునే ఉన్న నేపాల్, ఇరాన్‌లలోనూ ఈ ప్రకంపనలు సంభవించినట్లు భూగర్భ సర్వేశాఖ అధికారులు వెల్లడించారు. భారత్‌లోని పంజాబ్, చండీఘడ్ జమ్ముకాశ్మీర్‌లతోపాటు ఢిల్లీ దేశరాజధాని ప్రాంతంలోకూడా 30 సెకన్లపాటు భూమి కంపించింది. దీనితో వణికిపోయిన ప్రజలు నివాసితులు ఇళ్లనుంచి కార్యాలయాలనుంచి బయటకు పరుగులుతీసారు. భూప్రకంపనల ధాటికి ఇండ్లతోపాటు కార్యాలయాల్లోని ఫ్యాన్లు, ఇతర వస్తువులు ఊగిపోయినట్లు జనం తెలిపారు. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ జిల్లా, దక్షిణ పీర్‌పంజాల్ ప్రాంతాల్లో కూడా ఈప్రభావం ఉంది. కొన్ని ప్రాంతాల్లో
≫2

# అంతన్నారు, ఇంతన్నారు.. ఐదేళ్లు నెట్టుకొచ్చేసారు!

## ● రైల్వే ప్రాజెక్టులో అక్కరకు రాని కోనసీమ ప్రజాప్రతినిధులు ● రాష్ట్ర వాటా సాధించలేని ఎంపి, మంత్రులు


నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన రైల్వే బ్రిడ్జి పనులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 11, (ప్రభాతవార్త):** కోనసీమ వాసుల చిరకాలవాంఛైన కోనసీమ రైల్వే ప్రాజెక్టు విషయంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు వైఫల్యం అడుగడుగునా దర్శనమిస్తోంది. రాష్ట్రప్రభుత్వం ఈ ప్రాజెక్టులో వెచ్చించాల్సిన 25శాతం నిధులు రాబట్టడంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా వైఫల్యం చెందారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపి చింతా అనురాధ ఈ ప్రాజెక్టు విషయంలో మాటలు తప్ప కాసులనైతే తీసుకురాలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంకేముందు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రైల్వే ప్రాజెక్టుకు కావాల్సిన భూసేకరణను పూర్తి చేసి అప్పగిస్తామంటూ ప్రకటనలు చేసినా జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపి అసలు ఆ దిశగా ఒక్క కిలోమీటరు సైతం భూసేకరణ చేయని దుస్థితి దర్శనమిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ వాటాపై ఎప్పుడు ఎంపిని ప్రశ్నించిన గత తెలుగుదేశం ప్రభుత్వం ఏం కేటాయించలేదు కదా అని ఎదురు ప్రశ్నించటం కనిపిస్తుందే తప్పా ఫలితం శూన్యమని కోనసీమ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు పట్టించుకోలేదు కాబట్టే తమను గెలిపించారని తాము పట్టించుకోకుంటే తమను కోనసీమ వాసులు పక్కనపెడతారని నిజాన్ని మాత్రం గ్రహించుకోలేకపోవడం విశేషం.

జిల్లా నుండి ఇద్దరు రాష్ట్ర మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అమలాపురం నుండి పినిపే విశ్వరూప్ రవాణా శాఖా మంత్రిగా ఉండగా రామచంద్రపురం నుండి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ బిసి సంక్షేమం, సమాచార శాఖా మంత్రులుగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లా నుండి ఇద్దరు మంత్రులు ఉన్నా కోనసీమ రైల్వే ప్రాజెక్టు అంశంలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం
≫2



గురువారం జగనన్నతోడు లబ్ధిదారులకు చెల్లించిన మొత్తాలకు భారీ నగదుల చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# చిరు వ్యాపారులకు భారీ సాయం

మెంట్ రూ.13.64 కోట్లతో కలిపి సకాలంలో రుణాలు చెల్లిస్తే 15.87లక్షల లబ్ధిదారులకు ఇప్పటి వరకు మన ప్రభుత్వం చెల్లించిన వడ్డీ రూ.88.33 కోట్లు.నేడు అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతోకలిపి ఇప్పటివరకు చిరువ్యాపారులు చేసుకొని 16,73,576మంది లబ్ధిదారులకు అందించిన వడ్డీలేని రుణాలు రూ.3,373.73 కోట్లు. సకాలంలో రుణాలు చెల్లించిన మీ తరపున వడ్డీని భరించనున్న జగనన్న ప్రభుత్వం.లబ్ధిదారులు బ్యాంకులకు కట్టిన వడ్డీ మొత్తాన్ని ప్రతి ఆరు నెలలకొకసారి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా తిరిగి చెల్లిస్తున్నది. వీరందరికి జగనన్న తోడు ద్వారా 10 అడుగుల పొడవు,10 అడుగుల వెడల్పు స్థలంలో శాశ్వత లేదా తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్న వారు, తోపుడు బండ్లపై వస్తువులు, కూరగాయలు,పండ్లు,ఆహార పదార్థాలు అమ్ముకొని జీవించే వారు,రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు, సైకిల్, మోటారు సైకిల్,ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకొనే వారు, గంపలు,బుట్టలతో వస్తువులు అమ్మేవారు, చేనేత, సాంప్రదాయ చేతివృత్తుల కళాకారులు, చిరువ్యాపారులకు ఆదుకోవడంలో దేశానికే ఆదర్శంగా ఏపి జగనన్న తోడు ద్వారా పూర్తి వడ్డీ రాయితీ(7.32% నుండి 15.85% వరకు) కల్పించిన జగనన్న ప్రభుత్వం దేశవ్యాప్తంగా సిఎం స్వనిధి ద్వారా 58,65,827 మంది చిరు వ్యాపారులకు రుణాలందిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 16,73,576 మందికి జగనన్న తోడు ద్వారా వడ్డీ లేని రుణాలు. దేశ వ్యాప్తంగా సిఎం స్వనిధి క్రింద ఇప్పటి వరకు చిరు వ్యాపారులకు ఇచ్చిన రుణాలు రూ.10, 220.47 కోట్లు అయితే మన రాష్ట్రంలో జగనన్న తోడు ద్వారా అందించిన రుణాలే అక్షరాల రూ.3,373.73 కోట్లు.దేశ వ్యాప్తంగా పిఎం స్వనిధి క్రింద చిరు వ్యాపారులకు రీయింబర్స్ చేసిన వడ్డీ రూ.138.49 కోట్లుగా ఉంటే జగనన్న తోడు ద్వారా రీయింబర్స్ చేసిన వడ్డీ రూ.88.33 కోట్లు మొత్తంగా ఉంది.గడువు మీరిన జగనన్నతోడు రుణాలకు ప్రభుత్వం ద్వారా వడ్డీ జమ సాధ్యం కాదన్నారు.అందువలన లబ్ధిదారులు తీసుకున్న రుణాలు చెల్లించాలన్నారు.

ఈ విషయంపై లబ్ధిదారులకు అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు అవగాహన కలిగించాలన్నారు. తీసుకున్న రుణాన్ని ప్రతినెల వాయిదా మొత్తం (ఇఎంఐ)ని చెల్లించాలన్నారు. ఇప్పటి వరకు జరిగిపోయింది, జరిగినా ఇప్పటినుండి,ఇక రుణాల గడువు మీరకూడదన్నారు. బ్యాంకుల దీనిపై సందేహాల నివృత్తికి 08912890525 నెంబరుకు ఫోన్ చేయవచ్చని, పార్టీలకతీతంగా పారదర్శకంగా పథకాలను అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

జగనన్న తోడుకు సంబంధించి సమస్యలు ఉంటే 1902టోల్‌ఫ్రీ నెంబరు కాల్ చేయాలన్నారు. .జగనన్నతోడు కార్యక్రమంలో అంతర్భాగంగా తోపుడు బండ్లపైన,రోడ్డపక్కన స్థలాలపై వ్యాపారాలు చేసుకునేవారు సిఎం జగన్‌ను ఆయన కార్యాలయ ప్రాంగణంలోనే కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూడి ముత్యాల నాయుడు, గ్రామ,వార్డు సచివాలయాలశాఖ ప్రత్యేక కార్యదర్శి బి.మహమ్మద్ దీవాన్ మైదిన్, మెప్మా ఎండీ విజయలక్ష్మి, స్త్రీ నిధి ఎండీ నాంచారయ్య, ఎస్‌ఎల్‌బీసీ కన్వీనర్ ఎం.రవీంద్రబాబు,వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఇతర అధికారులు సీఎం జగ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.



గురువారం కిర్లంపూడిలో ముద్రగడను కలిసిన జ్యోతుల నెహ్రూ

# ముద్రగడను కలిసిన టిడిపి నేత జ్యోతుల నెహ్రూ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడి/గండేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త:** కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కిర్లంపూడిలోని పద్మనాభం స్వగృహంలో కలిశారు. ఈ విషయమై నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ జగ్గంపేటలో తన గెలుపు కోసం సహకరించమని కోరానని తెలిపారు. అదేవిధంగా తాను చేపట్టినట కోటి మట్టి లింగాల అభిషేకం కార్యక్రమానికి వచ్చి తనను ఆశీర్వదించాలని కోరానని చెప్పారు. మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న నేత ఆశీస్సులు కావాలనే ఉద్దేశ్యంతో ఆయనను కలవడం జరిగిందని తన రాజకీయ స్వలాభం కోసమే కలిశానని నెహ్రూ చెప్పారు. ఆయన వెంట పలువురు టిడిపి నేతలు ఉన్నారు.

# సంక్రాంతి సందడి

వీకెండ్ తోడు ఆర్టీసి,ప్రత్యేక సర్వీసు బస్సులు అధికంగానే ఐటువున్నాయి. చిల్లకల్లు వద్ద పున్నటోల్‌ప్లాజా వద్ద ఆరుకుపైగా గేట్లు,కీసరటోల్‌ప్లాజా వద్ద నాలుగు గేట్లు వాహనాలు వేగంగా వెళ్లేందు వీలుగా నిర్వహిస్తున్నా ట్రాఫిక్ నిలిచిపోతుంది.కీసరనుంచి ఇంచుమించు సందిగామ శివారు వరకు వాహనాలు నిలిచిపోతున్నాయి.పోలీసులు ఎక్కడి కక్కడ దృష్టి కేంద్రికరించి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు వారాంతపు సెలవులు కలిసిరావటంతో హైదరాబాద్‌తో పాటు తెలంగాణాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు గురువారం తమ సొంతళ్లకు బయల్దేరారు. దీంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లయితే ఇసుకేస్తే రాలనంతగా ప్రయాణీకులతో క్రిక్కిరిసి పోతున్నాయి. సొంత వాహనాల్లో బయల్దేరే వారితో జాతీయ రహదారుల్లోను ట్రాఫిక్ ఎక్కువగా ఉంటోంది. దీంతో వివిధ టోల్ ప్లాజాల వద్ద వాహనాలు కిలోమీటర్ మేర బారులుతీరుతూ కనిపిస్తున్నాయి. ఫాస్టాగ్ వ్యవస్థ వల్ల టోల్ ప్లాజాలో వాహనాల వద్ద కొంతవరకు తగ్గినప్పటికి ఇంకా అనేకచోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా టోల్‌ప్లాజాల వద్ద పోలీసులను నియమించారు. కొన్నిచోట్ల అదనపు గేట్లను ఏర్పాటు చేశారు. ప్లాజాల నిర్వాహకులు కూడా అదనపు సిబ్బందిని రంగంలోకి దింపారు. అది, సోమవారాల్లో వాహనాల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. మునుపెన్నడూ లేని విధంగా ఆర్టీసి తొలిసారిగా ప్రయాణీకులకు కోసం ప్రత్యేక సర్వీసులు పెంచింది. సంక్రాంతి సీజన్‌లో హైదరాబాద్ నుంచి విజయవాడకు ఉన్నంత రద్దీ విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సుల్లో ఉండదు.. ఈ సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని ఏపిఎస్ఆర్టీసి భారీగా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. గేడాది కంటే రెట్టింపు బస్సులను సిద్ధం చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వందల సంఖ్యలో స్పెషల్ బస్సులు నడుపుతున్నారు. విజయవాడ నుంచి రాజమండ్రి, భీమవరం, విశాఖపట్నం వైపుకు అదనంగా వందల సంఖ్యలో బస్సులను తిప్పుతున్నారు. ఇక పండుగ తర్వాత 16 నుంచి 21 వరకు తిరుగు ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా వందల బస్సులను నడుపుతున్నారు.

# వెయ్యి స్పెషల్ బస్సులు

బస్సు సర్వీసులు నడపలేమని తెలంగాణ ఆర్టీసి చేతులెత్తేసింది. ఈ అవకాశాన్ని ఏపీఎస్ఆర్టీసి సద్వినియోగం చేసుకుంది పండుగకు హైదరాబాద్ నుండి ఏపీ లోని వివిధ ప్రాంతాలకు వచ్చే వారికి సౌలభ్యంగా ఉండేందుకు గాను అదనంగా వెయ్యి ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని నిర్ణయించింది. హైదరాబాద్ నుండి ఏపీ లోని విజయవాడ, గుంటూరు, రాజమహేంద్రవరం, అమలాపురం, కర్నూలు, అనంతపురం, తిరుపతి,నెల్లూరు,ఒంటోలు,చీరాల,విశాఖపట్నాలకు అదనపు వెయ్యి బస్సు సర్వీసులను నడుపుతారు. బెంగుళూరు,చెన్నైల నుండి కూడ మన రాష్ట్రం లోని తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడపనుండి.వీటితో పాటు విజయవాడ నుండి కర్నూలు,అనంతపురం,తిరుపతిలకు అదనపు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసి నిర్ణయించింది.

# తొలి టి20లో ఏడు వికెట్ల తేడాతో భారత్ గెలుపు

**మొహాలి:** ఆఫ్గనిస్తాన్‌తోజరిగిన తొలి టి20 మ్యాచ్‌లో భారత జట్టు బోణీకొట్టింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘనిస్తాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లన్నష్టానికి 158 పరుగులు చేసింది. తర్వాత ఛేదనకు దిగిన టీమిండియా చెలరేగిఆడటంతో టీమిండియా మరో 15 బంతులు మిగిలి ఉండగానే విక్టరీనమోదుచేసింది. ముఖ్యంగా శివమ్‌దూబే 40 బంతుల్లో 60 పరుగులుచేసి జట్టును ఆదుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ఆఫ్ఘనిస్థాన్‌కు బ్యాటింగ్ అప్పగించింది. ఆ జట్టు బ్యాటర్లలో మహ్మద్ నబీ 42 పరుగులతో రాణించడంతో ఆజట్టు గౌరవప్రదమైన స్కోరేచేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 57 పరుగులుచేసిన ఆఫ్ఘనిస్థాన్ చివరిపదిఓవర్లలో 101 పరుగులు పిండుకుంది. భారత బౌలర్లలో ముఖేష్‌కుమార్ రెండు, అక్షర్‌పటేల్‌రెండు, శివం దూబే ఒకవికెట్ తొప్పున పడగొట్టారు. ఒకమోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. సమన్వయలోపంతో కెప్టెన్ రోహిత్‌శర్మ తొలి ఓవర్‌లోనే డకౌట్‌గా పెవిలియన్‌చేరాడు. యశస్వి జైశ్వాల్ గాయంతో దూరం కావడంతో ఓపెనర్‌గా వచ్చిన శుభమన్‌గిల్ ధాటిగా ఇన్నింగ్స్ ఆడాడు. 12 బంతుల్లోనే 23 పరుగులుచేసాడు. నాలుగోస్థానంలో బ్యాటింగ్ కువచ్చిన శివమ్‌దూబే చెలరేగిపోయాడు. 40 బంతుల్లో 60పరుగులుచేసి జట్టువిజయంలో కీలకపాత్రపోషించాడు. జితేశ్‌శర్మ 20 బంతుల్లో 31, రింకూసింగ్ తొమ్మిది బంతుల్లో 16, తిలక్‌వర్మ 22 బంతుల్లో 26 పరుగులుచేసి రాణించారు.

# 'క్లీన్ సిటీ'గా ఏడోసారి ఇండోర్

**న్యూఢిల్లీ, జనవరి11:** దేశంలోఅత్యంత పరిశుభ్ర నగరాల జాబితాలో తెలుగు రాష్ట్రాలు సత్తాచాటాయి. టాప్10లో నాలుగు స్థానాలు దక్కించుకున్నాయి. వరుసగా ఏడోసారి ఇండోర్ క్లీన్‌సిటీగా నిలిచింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరం మరోసారి సత్తాచాటింది. దేశంలోనే అత్యంత పరిశుభ్ర నగరాల జాబితాలో తొలిస్థానం దక్కించుకొంది. 2023 సంవత్సరానికిగానూ ప్రకటించిన స్వచ్ఛ సర్వే క్లీన్ అవార్డుల్లో వరుసగా ఏడోసారి కైవసం చేసుకుంది.. ఈ ఏడాది ఇండోర్‌తోపాటు గుజరాత్‌లోని సూరత్ కూడా తొలి ర్యాంక్ దక్కించుకుంది. నవీ ముంబయి ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది.తెలుగు రాష్ట్రాలకు చెందిన విశాఖపట్నం(4), విజయవాడ(6), తిరుపతి(8) హైదరాబాద్ (9) నగరాలు టాప్ 10లో ఉన్నాయి.

# భూకంపం

కొండచరియలు కూడా విరిగిపడ్డాయి. ఆఫ్గన్‌లో 6.1 తీవ్రతతో సంభవించిన భూకంపం ధాటికి పాకిస్థాన్‌లో కూడా భూమి కంపించింది. లాహోర్, ఇస్లామాబాద్, ఖైబర్ ఫఖ్తూన్క్వా సహా పలు ప్రావిన్సుల్లో భూప్రకంపనలు నమోద య్యాయి. ముందురోజు కూడా ఆఫ్ఘనిస్థాన్‌లో 4.1 తీవ్రతతో భూమి కంపించింది. ఆసియాఖండంలో భూకంపాలు అధికంగా వస్తున్నాయి. హిమాలయ పర్వతప్రాంతాలయిన భారతలోని జమ్ముకాశ్మీర్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, తజికిస్తాన్, హిందుకుష్ హిమాలయన్‌జోన్‌కనడ చుట్టుపక్కల వీటి కేంద్రాల ఉంటాయి. ప్రపంచంలోని అత్యధిక భూకంపాలు నమోదయ్యేజోన్ల జాబితాలో ఇది కూడా ఒకటి. భారత ఉపఖండ భూఫలకం యూరేసియా ఫల కంతో ఢీకొనడమే ఇందుకు కారణమని భూకంప అధ్యయనకేంద్రం శాస్త్రవేత్తలు చెపుతున్నారు.

# సర్వేక్షణ్ అవార్డులు

నుండి ప్రారంభించనుండి రైల్వే శాఖ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఇవి పట్టాలపై పరుగెడనున్నాయి. హుబ్బల్లి-నర్సాపూర్, విశాఖ, గుంటూరు, నంద్యాల-రేణిగుంట రైళ్లను ఆయన జెండాఊపి ప్రారంభిస్తారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:11/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 285408
2nd Prize Rs.7000/- 10108
3rd Prize Rs.3500/-
02550 10735 12982 14377 43390
49499 66980 86450 93777 98592
4th Prize Rs.200/-
0171 1250 2064 4789 6995 7163 7255
7720 8096 9449
5th Prize Rs.100/-
0935 1174 1313 2320 3420 4134 6201
7041 8474 9776
6th Prize Rs.50/-
0369 1939 3367 4688 6227 7490 9153
0404 2272 3632 4914 6340 7619 9182
0455 2377 3641 4950 6422 7637 9203
0576 2507 3682 4987 6487 7649 9282
0925 2532 3733 5146 6672 7743 9354
1236 2584 3825 5149 6703 7811 9407
1252 2624 3979 5416 6729 8021 9614
1257 2641 3981 5429 6786 8372 9642
1294 2930 4149 5547 6791 8435 9802
1405 2950 4222 5722 6861 8536 9900
1439 3108 4253 5786 7028 8580
1642 3128 4325 5993 7077 8816
1747 3228 4482 6030 7192 9000
1893 3311 4596 6090 7317 9075
1916 3341 4665 6137 7402 9145

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 532255
2nd Prize Rs.7000/- 85865
3rd Prize Rs.3500/-
06790 08117 14916 17336 31579
55042 72312 72937 75157 75949
4th Prize Rs.200/-
2286 2331 2748 3825 4306 5728 7853
8160 8696 9715
5th Prize Rs.100/-
0024 1630 2411 2423 3231 6787 6886
7587 7616 8166
6th Prize Rs.50/-
0057 0977 2599 3757 5261 6761 8807
0084 1082 2603 3778 5330 6799 8845
0090 1098 2689 3790 5359 6945 9024
0124 1170 2698 3827 5400 7083 9100
0136 1184 2757 3860 5657 7303 9135
0159 1242 2862 3888 5684 7350 9210
0211 1297 2872 3964 5770 7611 9352
0228 1308 2968 4049 5789 7970 9359
0233 1402 3006 4182 5857 7989 9577
0326 1618 3123 4245 6164 8071 9880
0424 1689 3152 4314 6264 8085
0643 1862 3239 4372 6393 8216
0816 1934 3250 4447 6531 8241
0857 2363 3319 4518 6553 8354
0906 2377 3711 4702 6607 8515

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:11/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 697938
2nd Prize Rs.7000/- 17864
3rd Prize Rs.3500/-
01830 03701 29672 37716 49770
52528 56988 67739 84457 99999
4th Prize Rs.200/-
0613 1167 4515 5107 5167 7014 7910
8885 9470 9860
5th Prize Rs.100/-
0214 0876 2531 4006 6043 6285 6492
6509 6980 7903
6th Prize Rs.50/-
0021 1608 2834 3673 5351 7212 9176
0356 1628 2976 3914 5454 7509 9209
0466 1662 3070 4234 5599 7580 9281
0648 1714 3078 4299 6039 7589 9393
0808 1791 3136 4333 6045 7627 9563
0921 1982 3198 4416 6080 7780 9571
0924 1988 3287 4525 6211 8082 9590
0998 2077 3430 4621 6239 8179 9700
1014 2181 3445 4784 6313 8727 9753
1040 2285 3474 4878 6355 8823 9965
1419 2408 3478 4949 6391 8923
1513 2550 3571 4969 6430 8948
1517 2757 3585 5050 6556 8968
1564 2771 3600 5090 6783 9115
1587 2811 3649 5295 6927 9146

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 757773
2nd Prize Rs.7000/- 91848
3rd Prize Rs.3500/-
12981 14955 22571 27569 31388
50289 50729 60867 71610 77458
4th Prize Rs.200/-
0993 1853 2554 5350 5522 5718 5829
5870 9014 9070
5th Prize Rs.100/-
0560 2474 4111 4731 4938 5800 7361
7547 8159 8992
6th Prize Rs.50/-
0170 1094 2441 4220 5805 7713 8979
0217 1107 2442 4277 5956 7775 9028
0309 1165 2678 4431 6640 7858 9199
0333 1273 2871 4447 6814 7892 9320
0489 1336 2984 4601 6838 7928 9345
0492 1360 3072 4624 6927 7961 9530
0526 1372 3156 4800 7024 8022 9593
0651 1397 3189 4834 7123 8219 9703
0722 1401 3355 4879 7128 8229 9915
0838 1578 3542 5205 7173 8275 9944
0917 1713 3639 5571 7248 8643
0918 1789 3755 5629 7401 8661
0985 1855 3835 5642 7446 8721
1005 2333 3980 5659 7684 8756
1056 2377 4159 5782 7698 8875

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:11/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 111232
2nd Prize Rs.7000/- 72200
3rd Prize Rs.3500/-
10302 51180 56689 58373 60943
61830 63373 68805 82437 89440
4th Prize Rs.200/-
2288 2473 2847 3313 3899 4466 5203
5820 6404 8490
5th Prize Rs.100/-
2117 2785 3685 5309 5981 6171 7750
8559 8765 9335
6th Prize Rs.50/-
0163 1605 2728 4377 5831 7367 9141
0167 1673 2824 4600 6160 7378 9157
0448 1696 2851 4743 6200 7609 9420
0526 1776 2870 4746 6213 7944 9429
0563 1854 2882 4800 6271 8044 9582
0651 1977 2970 4973 6387 8402 9648
0806 2033 3130 5002 6414 8468 9694
0887 2121 3180 5029 6515 8570 9739
0938 2283 3367 5040 6652 8714 9951
0942 2471 3606 5105 6770 8757 9970
0998 2483 3850 5129 6960 8783
1105 2596 3897 5374 7011 8876
1159 2628 3982 5485 7149 8924
1317 2648 4201 5730 7353 8939
1362 2668 4326 5787 7354 8982

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 843951
2nd Prize Rs.7000/- 50909
3rd Prize Rs.3500/-
10526 21648 31877 39322 53587
55493 71136 75917 77502 89476
4th Prize Rs.200/-
0013 0132 0687 2018 3261 6796 7020
7036 7523 9712
5th Prize Rs.100/-
0492 0967 0980 2955 3576 3831 7948
9153 9548 9838
6th Prize Rs.50/-
0004 1351 2742 4329 5973 7206 9113
0020 1386 2881 4555 6152 7301 9237
0076 1516 2898 4619 6187 7386 9390
0149 1624 3022 4657 6194 7470 9500
0257 1642 3030 4732 6223 7725 9617
0272 1664 3127 4917 6444 8012 9735
0403 1760 3286 4960 6457 8045 9815
0436 1785 3471 5025 6515 8114 9892
0801 1883 3526 5052 6754 8338 9896
0921 2289 3554 5180 6762 8345 9991
0923 2448 3663 5294 6769 8444
0961 2452 3733 5438 6801 8445
1178 2459 3743 5728 6810 8519
1286 2474 4075 5779 7156 8869
1334 2736 4288 5881 7192 9073

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:11/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 367302
2nd Prize Rs.7000/- 92449
3rd Prize Rs.3500/-
25979 35757 57558 68776 75584
79568 80122 85696 87547 99899
4th Prize Rs.200/-
0382 0662 1525 2331 4427 4575 4879
7469 7789 7987
5th Prize Rs.100/-
0855 2144 3935 5934 6094 7011 8663
9266 9538 9667
6th Prize Rs.50/-
0248 1557 3264 4412 5455 6868 8706
0299 1753 3312 4601 5519 6974 8960
0315 1894 3314 4619 5559 7123 9057
0398 1972 3325 4666 5620 7226 9468
0422 2076 3366 4857 5636 7393 9541
0573 2214 3586 4884 5651 7425 9663
0659 2397 3611 4894 5740 7814 9854
0661 2466 3693 4953 5744 8162 9888
0755 2473 3718 4995 6135 8254 9893
0872 2767 3788 5032 6210 8276 9938
0975 2891 3805 5109 6245 8399
1198 2945 3842 5207 6530 8460
1227 2952 3860 5299 6622 8473
1268 3128 4083 5362 6804 8497
1374 3136 4127 5438 6866 8675

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 913528
2nd Prize Rs.7000/- 71078
3rd Prize Rs.3500/-
28632 36990 44405 45575 52776
55688 64215 73003 87647 90284
4th Prize Rs.200/-
0997 1728 2240 3640 5423 5921 7913
8008 8249 9374
5th Prize Rs.100/-
0194 0685 1618 2704 5998 7161 7496
7859 9430 9798
6th Prize Rs.50/-
0063 1448 2665 3542 5385 6844 8529
0130 1467 2677 3819 5526 7008 8821
0161 1544 2721 3842 5553 7073 8969
0278 1573 2738 3893 5982 7115 9054
0325 1602 2746 4011 6105 7187 9104
0407 1656 2779 4221 6130 7775 9177
0462 1857 2853 4361 6185 7783 9329
0469 1909 2862 4396 6189 7818 9376
0669 1940 2996 4671 6210 7826 9905
0682 1962 3015 4752 6319 7947 9962
0934 1985 3030 4816 6321 8154
1118 2073 3108 4823 6345 8362
1263 2292 3179 5164 6435 8376
1368 2373 3283 5174 6510 8391
1389 2391 3446 5203 6816 8455

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:11/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 423746
2nd Prize Rs.7000/- 65478
3rd Prize Rs.3500/-
01937 04508 13954 16570 34290
44991 57861 67900 73657 80193
4th Prize Rs.200/-
2304 2567 3945 4037 4987 5380 6472
7190 8234 9473
5th Prize Rs.100/-
2390 2919 2942 3016 3694 4022 5579
5836 8519 8806
6th Prize Rs.50/-
0055 1441 2811 4112 5339 6949 8752
0207 1627 2852 4230 5605 7049 8763
0481 1680 3018 4316 5629 7441 8992
0703 1763 3147 4328 5852 7489 9216
0736 1771 3186 4405 5870 7520 9279
1146 1776 3280 4428 5882 7985 9381
1164 1850 3330 4546 5974 8044 9401
1169 2085 3476 4574 6066 8166 9724
1237 2169 3513 4598 6122 8170 9774
1331 2258 3573 4641 6360 8319 9778
1335 2274 3665 4806 6619 8448
1346 2557 3802 4856 6689 8557
1354 2643 3889 4908 6701 8559
1430 2725 3916 4983 6776 8706
1434 2795 4092 5072 6908 8734

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 937774
2nd Prize Rs.7000/- 56945
3rd Prize Rs.3500/-
10871 25562 43988 46017 48130
59234 60168 76403 81353 84275
4th Prize Rs.200/-
0692 1197 2062 2210 3410 3589 4216
4813 6103 8667
5th Prize Rs.100/-
1812 2041 2506 2671 5826 7105 7872
8321 8508 9874
6th Prize Rs.50/-
0028 1914 3510 5058 6212 8233 9187
0046 2042 3529 5361 6365 8247 9226
0324 2043 3698 5387 6557 8250 9233
0442 2046 4080 5524 6618 8324 9342
0610 2174 4162 5588 6690 8420 9462
0635 2235 4306 5631 6824 8431 9686
0696 2282 4428 5764 7020 8492 9690
0755 2520 4497 5853 7053 8544 9870
0814 2702 4532 5885 7061 8669 9912
0858 2760 4631 5897 7107 8673 9928
1155 2838 4686 5968 7198 8896
1338 2893 4711 5985 7503 8949
1529 3301 4795 6113 7574 9014
1734 3420 4983 6143 7846 9086
1784 3462 5034 6199 7883 9095

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:11/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 735164
2nd Prize Rs.7000/- 46703
3rd Prize Rs.3500/-
13473 24590 35776 46219 57388
68518 79462 81523 92261 92650
4th Prize Rs.200/-
0389 1167 4483 4911 4931 6298 7310
8331 9151 9360
5th Prize Rs.100/-
0561 0841 0940 2568 3365 4286 5355
6556 7622 9562
6th Prize Rs.50/-
0167 1362 3159 4550 5672 7676 8667
0264 1432 3616 4664 5773 7763 8790
0303 1497 3627 4728 5890 7792 8864
0419 1507 3754 4748 5975 7963 8947
0598 1509 3971 4760 6113 7978 9119
0608 1650 3983 4872 6362 7986 9354
0787 1858 4077 4888 6574 8019 9438
0879 2127 4084 5001 6649 8101 9450
0933 2220 4116 5014 6659 8132 9461
0956 2278 4189 5030 6715 8206 9801
1076 2363 4240 5158 6913 8275
1145 2379 4292 5220 7355 8377
1148 2519 4309 5237 7381 8493
1172 2778 4506 5341 7415 8593
1246 2951 4546 5478 7514 8625

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 523961
2nd Prize Rs.7000/- 91148
3rd Prize Rs.3500/-
12629 23318 34108 45205 56209
67501 78634 89768 91726 91975
4th Prize Rs.200/-
0594 2215 3261 3701 5614 6112 7238
7596 8965 9624
5th Prize Rs.100/-
2892 3678 4641 4660 4719 4869 6588
8729 9208 9698
6th Prize Rs.50/-
0043 1535 2777 4098 5293 7424 8560
0165 1555 2830 4278 5410 7493 8653
0199 1597 2852 4365 5584 7524 9040
0281 1701 2878 4460 5732 7597 9677
0560 1719 2919 4479 6194 7741 9690
0778 2057 3000 4521 6480 7799 9775
0885 2082 3094 4533 6501 7811 9814
0910 2205 3303 4544 6558 7901 9846
1112 2312 3412 4547 6600 8009 9852
1155 2334 3445 4598 6655 8055 9864
1204 2408 3516 4842 7137 8062
1288 2421 3605 4849 7159 8231
1299 2428 3659 4987 7339 8452
1417 2691 3669 5000 7363 8520
1450 2716 3799 5077 7376 8522

# పవర్ స్టేషన్‌లో ఇంధన లీక్‌తో బెంబేలెత్తిన ప్రజలు

**ఇంఫాల్, జనవరి 11:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్ ఓ పవర్ స్టేషన్ నుంచి భారీగా ఇంధనం లీక్ అయ్యింది. కాంగ్‌పోక్పి జిల్లాలోని లీమాఖోంగ్ పవర్ స్టేషన్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ ఇంధన నదుల్లోకి చేరకుండా సంబంధిత శాఖలను అప్రమత్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. బుధవారం రాత్రి పవర్ స్టేషన్ నుంచి భారీగా ఇంధనం వెలుపలికి రావడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. పలు ప్రాంతాల్లో సెలయేర్లలో పారింది. అక్కడక్కడ మంటలు చెలరేగాయి. ఇంధనం చివరకు దిగువ ఇంఫాల్ లోయలోని నదిలో కలిసే ప్రమాదం ఉండడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. దీనిని కట్టడి చేయాలని సంబంధిత శాఖలకు ఉత్తర్వులు జారీచేసింది. సిబ్బంది, యంత్రాలను తక్షణమే రంగంలోకి దించాలని ఆదేశించింది. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. గతేడాది మణిపూర్‌లో మొదలైన జాతుల మధ్య వైరం ఇంకా కొనసాగుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే ఇంధన లీక్ చోటు చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు బిష్ణుపూర్ జిల్లాలో జరిగిన తాజా హింసాత్మక ఘటనలో నలుగురు కనిపించకుండా పోయారు.

# వైఎస్సార్సీ మూడో జాబితా

జయరాం,ఏలూరు పార్లమెంట్‌కు కారుమూరు సునీల్‌కుమార్,శ్రీకాకుళం పార్లమెంటుకు పేరాడ తిలక్‌లను ఇన్‌చార్జీలుగా నియమించారు.అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇచ్ఛాపురంకు పిరియా విజయ,టెక్కలి దువ్వాడ శ్రీనివాస్,చింతలపూడి విజయరామరాజు, దర్శి బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, మదనపల్లె నిస్సార్ అహ్మద్,ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి,ఆలూరు విరుపాక్షి, కోడుమూరుకు డాక్టర్ సతీష్,మేరిగ మురళీధర్,సత్యవేడు డాక్టర్ గురుమూర్తి(తిరుపతి ఎంపీ),రాయదుర్గం మెట్టు గోవిందరెడ్డి. పూతలపట్టుకు మూతిరేవుల సునీల్ కుమార్‌లను ఇన్‌చార్జీలుగా నియమించారు. ఇప్పటికే మొదటి విడుతలో 11మంది,రెండో విడుతలో 27 మందితో విడుదల చేసింది.మూడవ జాబితాలో పెనమలూరు ఎంఎల్‌ఏ పార్థసారధికి సీటు దక్కలేదు.దాంతో ఆయన అలిగి టిడిపిలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పెడనకు సారధ్యం వహిస్తున్న జోగి రమేష్‌ను పెనమలూరు నియోజకవర్గం అభ్యర్థిగా రంగంలో నిలుస్తారు.పెడన ఎంఎల్‌ఏగా ఉప్పాల రామును నియమించారు.మూడో జాబితాలో ప్రకటించిన 15 మంది ఎంఎల్‌ఏ అభ్యర్థులు(ఇన్‌చార్జీలు) జాబితాను గమనిస్తే సిఎం జగన్ వ్యూహాత్మకంగా వ్యవహరించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఆయన బలహీనవర్గాలకు ప్రాధాన్యత ఇచ్చారంటున్నారు. గెలుపు అవకాశాలున్న వారినే ఎంపిక చేసారని బొత్స సత్యనారాయణ, సజ్జల జాబితా విడుదల సందర్భంలో వ్యాఖ్యానించారు.శ్రీకాకుళం జడ్పీ చైర్మన్‌గా ఉప్పాడ నారాయణమ్మను నియమించేందుకు పార్టీ నిర్ణయించినట్లు తెలిపారు.ఇప్పటి చైర్మన్ విజయకు ఇచ్ఛాపురం ఇన్‌చార్జీగా నియమించినట్లు స్పష్టం చేసారు.

# ఐదేళ్లు నెట్టుకొచ్చేసారు!

నుండి కనీసం భూసేకరణ నైనా చేపట్టలేకపోయారు. ఇది ముమ్మాటికీ స్థానిక ప్రజా ప్రతినిధుల వైఫల్యమనేది కోనసీమ వాసులు చర్చించుకుంటున్నారు. స్వర్గీయ లోక్‌సభ స్పీకర్ బాలయోగి చొరవతో రూపొందిన కోనసీమ రైల్వే ప్రాజెక్టుపై ఆ తర్వాత ఆ స్థాయిలో కృషి చేసిన నేతలెవరు దర్శనమివ్వలేదు. గత తెలుగుదేశం హయాంలో ఎంపీగా చేసిన పండుల రవీంద్రబాబు ఈ ప్రాజెక్టు అంశంపై నిధులు రాబట్టేందుకు స్థానికంగా ఉద్యమిస్తున్న వారిని ప్రోత్సహించి ఢిల్లీ స్థాయిలో చర్చలకు సైతం తీసుకువెళ్లి తన వంతు ఎంతో కొంత ఉడతా భక్తిగా కృషి చేశారని, ఆ తర్వాత ప్రస్తుత ఎంపి చింతా అనురాధ ప్రకటనలు వినతిపత్రాలు ఇచ్చి మిన్నకుండటం మినహా ప్రాజెక్టు సాధన కోసం పోరాడిన దాఖలాలు కనిపించలేదని కోనసీమ వాసులు విమర్శిస్తున్నారు. ఈ ప్రాంతం నుండి బిజెపిలో కీలకంగా ఉన్న రామ్ మాధవ్ చొరవతో కోనసీమ రైల్వే ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వం గడిచిన కొన్ని సంవత్సరాలుగా నిధులు భారీగానే విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన వాటాగా చెల్లించాల్సిన 25శాతం నిధులు చెల్లించక పోవటంతోనే ఆ ప్రభావం రైల్వే పనులపై పడిందని, కోటిపల్లి నుండి నరసాపురం వరకు దాదాపు 57 కిలోమీటర్ల మేర రైల్వే లైను నిర్మించాల్సి ఉండగా ఈ ప్రాజెక్టులో కీలకమైనది కోనసీమలోని మూడు నదీపాయలపై వంతెనలు నిర్మించడం. మొదటిగా గౌతమి నదిపై కోటిపల్లి - ముక్తేశ్వరం మధ్య దాదాపు 2.9 కిలోమీటర్ల మేర వంతెన నిర్మించాల్సి ఉంది.

దీనికి సంబంధించి ఇప్పటికే పిల్లర్లు నిర్మాణం పూర్తి కాగా గెడ్డర్ల నిర్మాణం చేయాల్సి ఉంది. వైనతేయ నదిపై బొడసకుర్రు - పాశర్లపూడి, వశిష్ట నదిపై దిండి - చించినాడ మధ్య వంతెనలు నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా ఈ రెండు చోట్ల దాదాపు 80శాతం పిల్లర్లుల నిర్మాణం పూర్తయింది. ఇక కోటిపల్లి నుండి అమలాపురం సమీపంలోని భట్నవల్లి వరకు రైల్వే ట్రాక్ కోసం భూసేకరణను స్వర్గీయ బాలయోగి ఉన్న సమయంలోనే దాదాపు పూర్తిచేశారు.

భట్నవిల్లి నుండి నర్సాపురం వరకు చేపట్టాల్సిన భూసేకరణపై మాత్రం గుర్తొచ్చినప్పుడల్లా ఆ ఫైలును తెరపైకి తేవటం మినహా భూసేకరణను మాత్రం ఇంతవరకు పూర్తిచేయలేకపోయారు. కోనసీమ వాసుల చిరకాల వాంఛైన కోనసీమ రైల్వే లైను గత కొన్నేళ్లుగా ఎన్నికల హామీగా మాత్రమే దర్శనమిస్తూ వస్తుంది. మళ్లీ పార్టీల టికెట్లు తెచ్చుకుని తమను గెలిపిస్తే రైల్వే ప్రాజెక్టు పూర్తికి కృషిచేస్తామని హామీ ఇచ్చే నేతలను ఈ సారి ఎన్నికల్లో కోనసీమ వాసులు నమ్మే పరిస్థితి లేదు. స్వర్గీయ లోక్‌సభ స్పీకర్ బాలయోగి కోనసీమ రైల్వే లైన్ చిరకాల వాంఛ, కోనసీమ వాసుల కల ఎప్పటికీ నెరవేరుతుందో వేచి చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

తేది : 12-01-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
శు.పాడ్యమి మ.2.24, ఉత్తరాషాఢ మ.3.18
వ.సా.6.53-8.19, దు.ఉ.9.02-9.47
దు.మ.12.45-1.30, శ్రావణ కార్తె
శుభసమయం - ఉ.6.00- 6.45
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వారాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**మిథునం :** ప్రముఖుల నుండి వచ్చిన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తుంది. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు

**కర్కాటకం :** సోదరుల నుండి ధనవస్తు లాభాలు పొందుతారు. నూతన అవకాశాలు లభిస్తాయి.

**సింహం :** టెంపరరిగా ఉన్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. రాజకీయ రంగాల వారికి అనుకూలంగా ఉంది

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. బాధ్యతలు పెరుగుతాయి.

**తుల :** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. జీవిత భాగస్వామి నుండి సహాయం అందుతుంది.

**వృశ్చికం :** వృత్తివ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కాంట్రాక్టులు లభిస్తాయి. ధనలాభం పొందుతారు.

**ధనుస్సు :** సోదరుల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. ప్రయాణాలు లాభదాయకం.

**మకరం :** ఉద్యోగులకు ఎదురైన చికాకులు కొంతవరకు తొలగుతాయి. దైవదర్శనం.

**కుంభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం మంచిది. నూతన వస్తు కొనుగోలు

**మీనం :** సంతానం విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారు. ఆహ్వానాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-01Pg3exHMNWJQE:Layout 1 1/1/02 7:04 AM Page 1



# స్వచ్ఛసర్వేక్షణ్‌లో విశాఖకు 4వ స్థానం



**గోపాలపట్నం, జనవరి 11, ప్రభాతవార్త:** స్వచ్ఛసర్వేక్షణ్ 2023కు గాను విశాఖకు జాతీయ స్థాయిలో 4వ స్థానం లభించింది. పరిశుభ్ర నగరంగా పురస్కారాన్ని కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహార శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పూరి చేతుల మీదుగా రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, కమీషనర్ సాయికాంత్ వర్మలు అందుకున్నారు. మొత్తం 4477 నగరాల మధ్య జరిగిన స్వచ్ఛసర్వేక్షణ్ పోటీలో విశాఖ నగరం 4వ స్థానం సాధించడం గర్వకారణంగా వుందని మేయర్,
కమీషనర్ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ముఖ్యంగా నగర పౌరులు, కార్పొరేటర్లు, ఉద్యోగులు, దిగువ స్థాయి సిబ్బంది సమిష్టి కృషి ఫలితంతోనే 8879.25 మార్కులను సాధించి ఈ గౌరవాన్ని దక్కించు కున్నామని వారు తెలిపారు.

# కర్నూలు వైఎస్సార్సీ నేతలు టిడిపిలో చేరిక

## -పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన లోకేష్



**అమరావతి, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు నియోజకవర్గానికి చెందిన వైకాపా నేతలు టిడిపిలో చేరారు.. గురువారం ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరారు.. కర్నూలు 17వ డివిజన్ కార్పొరేటర్ కైపా పద్మాలతారెడ్డి, కెవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ అధినేత సుబ్బారెడ్డి, ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ అధినేత కైపా అశోక్‌కుమార్‌రెడ్డి వైకాపాకు రాజీనామా చేసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.. వీరికి నారా లోకేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.. జిల్లాలో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషిచేయాలని లోకేష్ సూచించారు.. టిడిపితోనే కర్నూలు జిల్లా అభివృద్ధి సాధ్యమని, వైకాపా అధికారంలోకి వచ్చాక జిల్లాకు ఒనగూరింది ఏమీ లేదని పార్టీలో చేరిన సుబ్బారెడ్డి,
పద్మాలతారెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు. కర్నూలుకు వచ్చిన పరిశ్రమలు ప్రభుత్వ వేధింపులతో పరారయ్యాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, టిడిపి నేత గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కుటుంబాలకు మెరుగైన వైద్యం

## - రూ.85 లక్షలతో నిర్మించిన నూతన లిఫ్ట్‌ను ప్రారంభించిన పిసిఎండి డాక్టర్ వెంకటేశ్వర్లు



**గుంతకల్లు రైల్వే, జనవరి 11 ప్రభాతవార్త** రైల్వే కుటుంబాల ఆరోగ్యం, పరిరక్షణలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన సేవలు అందిస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ సికె.వెంకటేశ్వర్లు తెలిపారు. గుంతకల్లు డివిజన్ రైల్వే ఆసుపత్రిలో పేషంట్ల సౌకరార్యర్థం కొత్తగా 85 లక్షల రూపాయల వ్యయంతో నిరిర్మంచిన అధునాతన లిఫ్ట్‌ను బుధవారం ఆయన డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌తో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే ఆసుపత్రిలో రైల్వే కార్మికుల, వారి కుటుంబ సభ్యులకై జోన్ పరిధిలో రైల్వే ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఖర్చుకు ఏ మాత్రం వెనుకాడకుండా కార్పోరేట్ ఆసుపత్రులతో ఒప్పందం కుదుర్చుకొని, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు డిఆర్‌ఎంలు సుధాకర్, సూర్యనారాయణ, సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి, రైల్వే అధికారులు కుందా ప్రదీప్‌బాబు, అక్కిరెడ్డి, గంగరాజు, జయశంకర్ చౌహాన్, రామస్వామి, రైల్వే వైద్యాధికారులు మురళీ మోహన్, మధుకుమార్ సుదీప్ వీర్, శంకర్, ఎఎన్‌ఓ ఈశ్వరమ్మ, చీఫ్ ఆఫీస్ సూపరింటెండెంట్ జహంగీర్ బాషా, పారా మెడికల్ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఆయన ఆసుపత్రిలో విస్తృత తనిఖీలు నిర్వహించినాంతరం జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ.. ఆపద సమయంలో ఆసుపత్రికి వచ్చే బాధిత రోగులతో
సంయమనాన్నిపాటిస్తూ ఎలా ప్రవర్తించాలో ఆయన దిశానిర్దేశం చేశారు.

**ఖాళీలను భర్తీ చేయండి :** స్థానిక రైల్వే ఆసుపత్రితోపాటు డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో ఖాళీగా ఉన్న వివిధ కేటగిరిల పోస్టులను తక్షణం భర్తీ చేయాలని పేర్కొంటు రైల్వే కార్మిక సంఘాలు వినతిపత్రాలు ఆయనకు సమర్పించారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే గత నాలుగున్నర ఏళ్ళలో ఏపీ తీసుకున్న అప్పు చాలా తక్కువ అన్నారు.తీసుకున ్న ప్రతి రుణ మొత్తాన్ని పారదర్శకంగా ప్రకటించి,సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించామన్నారు. ఏ ఆధారంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని ఆయన ప్రశ్నించారు. ఆర్థిక మంత్రి బుగ్గన గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ళ టిడిపి ప్రభుత్వ పాలనలో అప్పు 22 శాతం పెరిగింది. టిడిపి హయాంలో రూ.2,71,737 కోట్ల అప్పులు చేశారు. అదే వైఎస్సాఆర్‌సిపి ప్రభుత్వంలో నాలుగున్నరేళ్ళలో 12 శాతం మాత్రమే అప్పులు జరిగాయి. ఏపీ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు,ఎల్లో మీడియా అసత్య ప్రచారం చేస్తున్నాయి. రూ.13 లక్షల కోట్ల అప్పు చేశామని చంద్రబాబు చెబుతున్నారు. అప్పులపై నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు. ఏ ఆధారంఆ ఏపీ ఆర్థిక పరిస్థితిపై మాట్టాడుతున్నారు? చంద్రబాబు హయాంలో రెవిన్యూ ఆరు శాతం కాగా,వైఎస్సా ర్‌సిపి ప్రభుత్వంలో 16.7 శాతం రెవిన్యూ రాబడి వచ్చింది. కర్నూలుకు చంద్రబాబు చేసేందేమీ లేదు.చంద్రబాబు ప్రతి ఊరికి వెళ్ళి వైఎస్సార్‌సిపి ఎంఎల్ఏలకు పేర్లు పెడుతున్నారు. లోకేశ్‌కు మేము పేరు పెట్టలేమా? రాష్ట్రంలో అన్ని పార్టీలతో చంద్రబాబు దోస్తీ చేస్తున్నారు. బిజెపి,కాంగ్రెస్,కమ్యూ నిస్టులు,జనసేన పార్టీలతో బాబు దోస్తీ,రాష్ట్ర విభజనపై చంద్రబాబు అనేక సార్లు మాట మార్చారు. రాష్ట్ర అప్పులకు చంద్రబాబు కారణం కాదా? ప్రత్యేక హోదా రాకపోవడానికి కారణం చంద్రబాబు కాదా?;ప్రత్యేక హోదా వదిలేసి ప్యాకేజికి చంద్రబాబు ఎందుకు ఒప్పుకున్నారు. టిడిపి,కాంగ్రెస్ కలిసి రాష్ట్ర విభజన చేశాయి. ప్రత్యేక హోదా వదిలేశారు. ప్యాకేజీ రాబట్టలేకపోయారు. పోలవరం ఆలస్యానికి గత ప్రభుత్వమే కారణం.పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి వైఎస్సార్‌సిపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కేంద్రం నుండి మన వాటా నిధులు మేము సాధిస్తున్నాం. రాష్ట్రానికి ఇబ్బంది కలిగించే నిర్ణయాలు చంద్రబాబు తీసుకున్నారని వ్యాఖ్యలు చేశారు. టీడీపీ,జనసేన పొత్తుకు ప్రజామద్దతు లేదని వ్యాఖ్యానించారు.తమ పార్టీ అధినేత ప్రజాభిష్టానికి అనుగుణంగా నియోజకవర్గాల పరిసి ్థతులను సమీక్షించి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారన్నారు.ఆయన నిర్ణయాన్ని తామంతా గౌరవిస్తామన్నారు.పార్టీలో కొందరికి వారి స్థానాలను మార్చడం, టిక్కెట్లు కేటాయించక పోవడంపై కొంత అసంతృప్తి వ్యక్తమైనా, నాయకుడు తమకు మరో విధంగా న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

# రాష్ట్రంలో నేటి నుంచి గమ్యస్థానాల పొడిగింపు

## సవరింపులతో వేళల మార్పు

## తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన రైల్వే

**గుంతకల్లు రైల్వే, జనవరి 11 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో తిరిగే పలు రైలు సర్వీసుల గమ్యస్థానాలను ప్రయాణికుల సౌకర్యార్థం ఆయా ప్రాంతాల వరకు నీటి ( ఈ నెల 12 శుక్రవారం) నుంచి పొడిగిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు తాజాగా పొడిగింపు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం హుబ్లీ-విజయవాడ-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపూర్ వరకు, విశాఖపట్నం-విజయవాడ-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 22701/02 ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు వరకు,నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 07284/85 డెమో ప్రత్యేక రైలు సర్వీసులను రేణిగుంట వరకు పొడిగించిన విషయం వార్త పాఠకులకు విధితమే. దీంతో పొడిగించిన రైళ్ల రాకపోకలకు సంబంధించిన రైళ్ల వేళల తాజా వివరాలు ఇలా ఉన్నాయి.

**హుబ్లీ-నర్సాపూర్-హుబ్లీ అమరావతి ఎక్స్‌ప్రెస్ తాజా వేళలు :**

నర్సాపూర్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17225 అమరావతి ఎక్స్ ప్రెస్ రైలు ప్రతి రోజు సాయంత్రం 4:10 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి, పాలకొల్లు 04:18/20, భీమవరం జంక్షన్ 04:53/55, భీమవరం టౌన్ 5:03/05, ఆకివీడు 05:23/25, కైకలూరు 05:38/40, గుడివాడ 06:13/15, విజయవాడ 07:40/55, గుంటూరు రాత్రి 08:35/45, నర్సారావుపేట 09:29/30, వినుకొండ 10:03/04, మార్కాపురం రోడ్ 10:59/11:00, కంబం 11:25/25, గిద్దలూరు అర్థరాత్రి 12:03/04, నంద్యాల 02:20/25, హుబ్లీకు ఉదయం 11:20 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో హుబ్లీ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17226 అమరావతి ఎక్స్‌ప్రెస్ హుబ్లీ నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం 01:20 గంటలకు బయల్దేరి, నంద్యాల రాత్రి 09:10/15, గిద్దలూరు 10:13/14, కంబం 10:46/47, మార్కాపురం రోడ్ 11:09/10, వినుకొండ అర్థరాత్రి 12:04/05, నర్సారావుపేట 12:34/35, గుంటూరు 02:25/30, విజయవాడ 03:40/50, గుడిబండ 04:43/45, కైకలూరు 05:18/20, ఆకివీడు 05:33/35, భీమవరం టౌన్ 05:53/55, భీమవరం జంక్షన్ 06:13/15, పాలకొల్లు 06:58/07:00 నర్సాపూర్‌కు 7:40 గంటలకు చేరుకుంటుంది. గిద్దలూరు-హుబ్లీ, హుబ్లీ-నర్సారావుపేటల మధ్య రైలు రాకపోకల వేళల్లో ఎలాంటి మార్పు లేదని రైల్వే వర్గాలు తెలిపాయి.

**విశాఖపట్నం-గుంటూరు-విశాఖపట్నం ఉదయ్ ఎక్స్‌ప్రెస్ తాజా వేళలు :**

విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 22701 ఉదయ్ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు ఉదయం 5:20 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి విజయవాడ 11:25/35, గుంటూరుకు మధ్యాహ్నం 1:00 చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 22702 ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి రోజు సాయంత్రం 4:00 గంటలకు గుంటూరు నుంచి బయల్దేరి విజయవాడ 05:05/15, విశాఖపట్నంకు రాత్రి 10:55 గంటలకు చేరుకుంటుంది. విజయవాడ-విశాఖపట్నం-విజయవాడల మధ్య రైళ్ల రాకపోకల నిర్వహణలో ఎలాంటి మార్పు లేదు.

**నంద్యాల-రేణిగుంట-నంద్యాల డెమో ప్రత్యేక రైలు వేళలు :**

ప్రస్తుతం నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 07284/85 డెమో ప్రత్యేక రైలు సర్వీసుల రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల నుంచి రేణజగుంట వెళ్లే నెంబర్ 07284డెమో ప్రత్యేక రైలు ప్రతిరోజు ఉదయం 5:40 గంటలకు నంద్యాల నుంచి బయల్దేరి, కడప 08:43/45, ఒంటిమిట్ట 09:04/05, నందలూరు 09:23/25, రాజంపేట 09:44/45, ఓబుళవారిపల్లె 10:04/05, కోడూరు 10:24/25, బాలపల్లె 10:49/50, రైణిగుంటకు మధ్యాహ్నం 12 : 40 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రేణిగుంట నుంచి నంద్యాల వెళ్లే నెంబర్ 07285 డెమో ప్రత్యేక రైలు ప్రతి రోజు మధ్యాహ్నం 01:45 గంటలకు రేణిగుంట నుంచి బయల్దేరి, బాలపల్లె 02:09/10, కోడూరు 02:19/20, ఓబుళవారిపల్లె 02:34/35, రాజంపేట 02:53/54, నందలూరు 03:13/15,

ఒంటిమిట్ట 03:34/35, కడపకు సాయంత్రం 04:58/05:00 గంటలకు బయల్దేరి 09:00 గంటలకు నంద్యాల చేరుకుంటుంది. ఈ రైళ్లకు నంద్యాల-కడప-నంద్యాల మధ్య రాకపోకల నిర్వహణలో ఎలాంటి మార్పు లేదని రైల్వే వర్గాలు స్పష్టం చేశాయి.

# ఎస్.కోట వైఎస్సార్సీ టిక్కెట్ ఎవరికో?

**విజయనగరం, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి** :ఎస్.కోట నియోజకవర్గ వైసీపీ రాజకీయం ముదిరి పాకాన పడింది. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి అసమ్మతి రోజు రోజుకీ పెరిగిపోతోంది. ఆయనకి ఈసారి టిక్కెట్ ఇవ్వద్దనే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ పంచాయితీ జిల్లా ఎల్లలు దాటి పార్టీ అధిష్టానం వరకూ కూడా వెళ్ళింది. మంత్రి బొత్సతో పాటు వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి కూడా స్థానిక నాయకులు ఇదే విషయాన్ని తీసుకెళ్ళారు. కడుబండికి టిక్కెట్ ఇస్తే ఓడిపోవడం ఖాయమని కూడా నియోజకవర్గ వైసీపీ నాయకులు బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. అంతేకాకుండా ఆయనకి మళ్ళీ అవకాశం ఇస్తే తాము సహకరించబోమని కూడా ఒకరిద్దరు కరాఖండీగా చెబుతున్నారు. కడుబండికి బదులు మరొకరికి ఛాన్స్ ఇవ్వాలని కూడా హై కమాండ్‌ను కోరుతున్నారు. ఈసారి టిక్కెట్ రేసులో ప్రస్తుత ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుతో పాటు అల్లు జోగినాయుడు, రొంగలి జగనా ్థం కూడా ఉన్నారు. కడుబండి శ్రీనివాసరావు అందరినీ కలుపుకొని వెళ్ళడం లేదని, దీంతో క్యాడర్ కూడా ఆయన తీరు పట్ల అసంతృప్తిగా ఉందని నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు బాహాటంగానే చెబుతున్నారు. ఆయనకు బదులు ఇంకెవరికి టిక్కెట్ ఇచ్చినా సమిష్టి కృషితో అభ్యర్థిని గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇస్తామని కూడా అంటున్నారు. ఈ నేపథ్యంలో అసంతృప్తులను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇవాళో రేపో విడుదల కానున్న మార్పులు, చేర్పుల జాబితాలో ఎస్.కోట నియోజకవర్గం కూడా ఉండొచ్చనే వాదనలు కూడా అసమ్మతి నేతల నుంచి వినవస్తోంది. ఈసారి నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఆశిస్తున్న ఆశావహులు కూడా ఛాన్స్ కొట్టేసేందుకు గట్టి లాబీయింగే చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ హై కమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



# వైఎస్సార్సీలో తిరువూరు మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్, కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సుధారాణి

విజయవాడ, జనవరి11, ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా రాజకీయంగా అనువ్యా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.జిల్లా ్లకు చెందిన ఏంపీ కేశినేని నాని టీడీపీకి రాజీనామా చేసి,వైకాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ్ల ప్రకటించారు.

ఈ నేపథ్యంలో ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉండే నల్లగట్ల స్వామిదాస్,ఆయన భార్య సుధారాణి గురువారం సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరారు.స్వామిదాస్ సుదీర్ఘకాలం నుంచి పార్టీ కార్యకలపాల్లో అంత చురుగ్గా పాల్గొనడం లేదు.ఒక ఎన్ఆర్ఐకి తిరువూరు టీడీపీ టిక్కెట్టు ఇస్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన మౌనంగా ఉంటున్నారు.ఈ పరిణామాల నడుమ ఆయన తన సతీమణితో కలిసి వైకాంగ్రెస్‌లో చేరారు.స్వామిదాస్ 1094,1999లో రెండు సార్లు తిరువూరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలిచారు. సుధారాణి జిల్లా పరిషత్ చైర్మన్ పనిచేసారు.

ఈ క్రమంలో ప్రస్తుత అధికార పార్టీకి చెందిన ఎంఎల్ఏ కొక్కిలగడ్డ రక్షణనిధి జరుగుతున్న పరిణామాల పట్ల అసంతృప్తిగా ఉన్నారంటున్నారు.ఆయన సీఎంవో,వైకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్తున్న ఫోన్లకు అందుబాటులో లేరంటున్నారు.

# ఊరు వెళ్లేందుకు రక్షణ కల్పించాలని హైకోర్టును ఆశ్రయించిన ఎంపి రఘురామకృష్ణంరాజు

**విజయవాడ,జనవరి11, ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతికి తమ ఊరు వెళ్తానని,రక్షణ కల్పించాలని కోరుతూ నరసాపురం ఎంపీ కనుమూరు రఘురామకృష్ణరాజు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. పోలీసులు రఘురామరాజు 11 కేసులు పెట్టారని మరో కేసు పెట్టే అవకాశం ఉందని ఆయన తరపు న్యాయవాదులు ఉమేష్ చంద్ర,వైవి.రవిప్రసాద్ పిటిషన్‌లో పేర్కొన్నారు.గతంలో సీఐడీ అధికారులు అరెస్ట్ ్ట చేసి చిత్రహింసలకు గురిచేసారు.మరో సారి తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేసే అవకాశముంది.పోలీసులు నిబంధనలు పాటించేలా ఆదేశాలు ఇవ్వండి అని కోర్టును అభ్యర్థించారు. ఆర్నేష్‌కుమార్ కేసులో 41ఏ నిబంధనలు పాటిం చాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఈ సందర్భంగా ప్రస్తావించారు. రఘురామకృష్ణరాజు పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ప్రభుత్వ న్యాయవాది వాదిం చారు.కేసు నమోదై ఏడు సంవ త్సరాల లోపు శిక్షపడే అవకాశం ఉన్న సెక్షన్లు అయితేనే 41ఏ నిబంధనలు వర్తిస్తా యన్నారు. ఆయనపై ఎటువంటి కేసు పెట్టలేదని తెలిపారు.



# తిరుమల సమాచారం

## 15నుండి తిరుమల ఆలయంలో సుప్రభాతసేవ పునరుద్ధరణ

**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసం 14వతేదీతో ముగియనుండటంతో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజామున మేల్కొలిపే సుప్రభాతసేవ పునరుద్ధరణ జరగ నుంది. ప్రతిరోజూ వేకువజామున 2.30 గంటలకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సుప్రభాతసేవతో ఆలయ అర్చకులు, పరిచా రకులు మేల్కొలుపుతారు. డిసెంబర్ 15నుండి జనవరి 14వరకు ప్రతి ఏటా పవిత్ర ధనుర్మాసం ఆరంభంతో నెలరోజుల పాటు సుప్రభాతం స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు పఠిస్తారు. జనవరి 15వతేదీ సోమవారం యధావిధిగా స్వామివారికి సుప్రభాతసేవ పునరుద్ధరిస్తారు.

## వెండి గంగాళం విరాళంగా అందించిన కదిరి భక్తుడు సోమశేఖర్‌రెడ్డి



**తిరుమల,జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** తమ కుటంబం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తులమని, తమ కులదైవమ్ శ్రీనివాసుడికి కొంతకాలంగా తమవంతుగా కానుకలు విరాళంగా అందిస్తున్నట్లు కదిరికి చెందిన దాత సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇది వరకు తాము కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ప్రతి సారి తమబరువుకు తగ్గట్లు ఉడతాభక్తితో విరాళాలు ఇస్తున్నామని, ప్రస్తుతం స్వామివారికి వెండి గంగాళం విరాళంగా ఇచ్చామన్నారు. ఇదీ తన మొక్కుబడి అన్నారు. 6.7కిలోల బరువు వెండితో తయారుచేయించిన గంగాళాన్ని గురువారం ఉదయం దాత సోమశేఖర్‌రెడ్డి, కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డితో కలసి టిటిడి అధికారులకు అందజేశారు. ఈ గంగాళాన్ని స్వామివారి సేవలకు వినియోగించనున్నారు.

## సిఐడి విచారణకు తిరుపతికి వచ్చిన ఎన్ఆర్ఐ యశస్వి

**తిరుపతి.జనవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, అధికార పార్టీకి వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన కేసులో ఎన్ఆర్ఐ బి.యశస్వి సిఐడి విచారణకు గురువారం తిరుపతికి వచ్చారు. ఇప్పటికే సిఐడి అధికారులు ఈ కేసులో 41ఎ నోటీసు ఇచ్చిన విషయం విదితమే. గురువారం తిరుపతిలోని సిఐడి కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఆయనకు మద్దతుగా పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు వచ్చారు.

## తిరుపతిలో శ్రీవారి భక్తులకు అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలు

### - నిర్మాణ పనుల దిశగా టిటిడి అడుగులు



**ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం ప్రతిరోజూ దేశ విదేశాల నుండి లక్షమందివరకు భక్తులు తరలివస్తున్నారు. వస్తున్న భక్తులకు వసతి సౌకర్యం మెరుగ్గా కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కూడా అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుంటోంది. ఆ దిశగా వసతి సముదాయాలు నిర్మించేందుకు వడివడిగా అడుగులేస్తోంది. శేషాచలం కొండల్లో సప్తగిరులపై ఇక నూతన నిర్మాణాలు,భవనాల కట్టడాలు నిర్మించడం నిషేధం విధించిన నేపథ్యంలో తిరుపతిలో భక్తులకు అధునాతన సౌకర్యాలతో చక్కటి వసతి కల్పించేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం తిరుపతి రైల్వేస్టేషన్‌కు ఆనుకునే ఉన్న టిటిడి ఉచితసత్రాలు గోవిందరాజస్వామి, కోదండరామస్వామి సత్రాల భవనాలను పూర్తిగా పడగొట్టి వాటి స్థానంలో సుమారు 400కోట్ల రూపాయలతో అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలను నిర్మించాలని ఆలోచన చేశారు. దీనిపై టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలోనూ కీలకంగా చర్చించి ఆమోదించారు. తిరుపతిలో ఈ సత్రాలు ఎప్పుడో 70సంవత్సరాల క్రిందట నిర్మించడంతో పాతవి కావడం, కొన్ని గదులు, ప్రాంతం బాగా దెబ్బతినడంతో ఆ స్థానంలో కొత్తవి నిర్మించేందుకు టిటిడి సుముఖత చూపింది. ఒకేచోట దాదాపు 8వేలమంది భక్తులకు వసతి కల్పించేందుకు వసతిసముదాయాలు నిర్మించడం నిజంగా భక్తులకు వసతి కొరత తీరుతుందని భావిస్తున్నారు. పాతసత్రాలను పడగొట్టే పనులు మొదలయ్యాయి. ఈ పనులను గురువారం టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు పరిశీలించారు. త్వరగా పాతభవనాలను పడగొట్టి కొత్తవసతి సముదాయాల నిర్మాణాలకు పనులు చేపట్టే దిశగా కార్యాచరణ మొదలైంది.

**-రెండు బ్లాక్‌లుగా అచ్యుతం,శ్రీపథం:** తిరుపతిలో టిటిడి నిర్మించనున్న అచ్యుతం,శ్రీపథం వసతి సముదాయాలను రెండు బ్లాక్‌లుగా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. 7.04లక్షల చదరపు అడుగుల స్థలంలో 8 అంతస్థులతో నిర్మాణం చేపట్టనున్న వసతిసముదాయాల్లో మొదటి బ్లాక్‌లో రిసెప్షన్ కౌంటర్లు, ఎస్ఎస్‌డి టోకెన్లు కౌంటర్లు, రెండు రెస్టారెంట్లు, అన్నప్రసాదం ,యాత్రికులకు డార్మిటరీలు, సూట్‌గదులు, 540గదులు వరకు ఉండనున్నాయి. రెండవ బ్లాక్‌లోనూ ఇదే తరహాలో నిర్మాణం కానుంది. దాదాపు 8,200మంది భక్తులు వసతి పొందేలా ఈ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ పనులు మొదలైతే మూడేళ్ళలో భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి యోచన.

# స్వచ్ఛసర్వేక్షణ్‌లో రాష్ట్ర జిఎంసికి జాతీయ స్థాయిలో ర్యాంకులు

**గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 11,ప్రభాతవార్త :** స్వచ్ఛ సర్వేక్షన్‌లో జిఎంసి కి ఫాస్ట్ మూవింగ్ సిటిల్లో జాతీయస్థాయిలో 2,స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 17వ ర్యాంకును జిఎంసీ కైవశం చేసుకుంది.స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో గుంటూరు నగరపాలక సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధంగా జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంక్‌లను సాధించిందని నగర మేయర్ కావటి మనోహర్‌న ాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు.ఫాస్ట్ మూవింగ్ (వేగంగా అభివృద్ధి చెందుతున్న స్వచ్ఛ నగరాల్లో) సిటిల్లో జాతీయ స్థాయిలో 5స్టార్ రేటింగ్స్‌తో 2వ ర్యాంక్,స వ్చ్ఛ సర్వేక్షణ్ 2023తో 17వ ర్యాంక్ సాధించడం జరిగిందని, రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్ సాధించామని తెలిపారు. గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవార్డుల ఫంక్షన్‌లో కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ చేతుల మీదుగా అవార్డులను నగర మేయర్, కమీషనర్లు అందుకున్నారు.ఈ సందర్భంగా మేయర్, కమిషనర్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స వ్చ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను 2016నుంచి జాతీయ,రాష్ట్రస్థాయిలో ర్యాంకులు కేటాయిస్తుందని, గతంలో ఎన్నడూలేని విధంగా గుంటూరు నగరపాలక సంస్థ 2023 ఏడాదికి ఫాస్ట్ మూవింగ్ సిటిల్లో లక్ష జనాభా పైన నగరాల్లో జాతీయ స్థాయిలో 5స్టార్ రేటింగ్స్‌తో 2వ ర్యాంక్,స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో 17వ ర్యాంక్‌ను ప్రజారోగ ్య కార్మికులు,అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషి,సహకారంతోనే సాధించడం జరిగిందన్నారు.గత ఏడాది జాతీయస్థాయిలో 108వ ర్యాంక్ సాధించామని పేర్కొన్నారు. నగరంలో పారిశుద్ధ్య విభాగంలో ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నగరంలో ఇంటింటి చెత్త సేకరణకు ప్రతి ఇంటికి ఆర్ఎఫ్ఐడి ట్యాగ్‌ల ఏర్పాటు, సచివాలయం వారీగా క్లస్టర్ల ఏర్పాటు చేశామన్నారు. హోం కంపోస్టు, వ్యర్థాల తడి పొడి విభజనపై ప్రజలకు అవగాహన,ప్రోత్సా హక కార్యక్రమాలు ప్రత్యేకంగా చేపడు తున్నామని తెలిపారు.

ఇంటింటికి తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు వేరుగా సేకరించడానికి 3రకాల డస్ట్‌బిన్లను పంపిణీ చేశామని,

త్వరలో ఇంటింటి చెత్త సేకరణకు 220ఈ ఆటోలు కూడా అందు బాటులోనికి వచ్చాయని తెలిపారు.

12-1Pg4 :Layout 1 1/1/02 5:53 AM Page 1



వార్త


పొరపాట్లకు పరిష్కారం
వాటిని మరిచిపోవడమే.

- సైరన్

# కాలుష్య కోరల్లో నగరాలు

ఊదురుగొట్టడం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టడం వాడు చల్లారుస్తున్నట్లుగా ఉంది కాలుష్యం విషయంలో పాలకులు కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విష వాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు తీసుకువస్తూ ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నా కాలుష్య కాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యం చేస్తే కాలుష్య కాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తీసుకువచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ప్రధానంగా నగరాల్లో వాయుకాలుష్యంతో పాటు నీటి కాలుష్యం కూడా ఊహించని రీతిలో విస్తరించిపోతున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగానికిపైగా నగరాల్లో నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల్లో మరింత పెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు,మూడు శాతానికి మించకపోయినా కాలుష్యంలో మాత్రం అవి ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పాల్సిన అవసరం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభం గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు, నగరాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా 28కోట్లు ఉండగా, ఇప్పుడది 45 కోట్లకుపైగా పెరిగిపోయింది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణనవీకరణ కార్యక్రమం (జెఎన్‌ఎన్ యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాను అవి అందుకోలేక పోతున్నాయి.భారత్‌లో ఆరు మెట్రోనగరాల్లో ఢిల్లీ,చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, హైదరాబాద్‌లలో ఒక ప్రైవేట్ సంస్థ సర్వే నిర్వహించింది. పర్యావరణ గాలి నాణ్యత, నీటినాణ్యత, అటవీ విస్తీర్ణం, పచ్చదనం వాతావరణంలో మార్పు, చెత్త నిర్వహణ ప్రాతిపదికపై ఈ సర్వే చేశారు. విస్తరణ, తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపు తున్నవి. ముఖ్యంగా నగరాల్లో వాయుకాలుష్యం వల్ల పౌరులకు ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుందని హెచ్చ రించింది. చెన్నై, కోల్‌కతా, ముంబయిల్లో వాహన కాలు ష్యం తీవ్రంగాఉంది. తర్వాత స్థానంలో పారిశ్రామిక కాలుష్యం. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో చేరినట్లు ఆ సర్వేలో బయటపడింది. ఇక వాహనాలు, నీటి కాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. నిర్మాణ రంగంవల్ల పీల్చేగాలిలో అధిక శాతం దుమ్ము ధూళి చేరుతుండడం వల్ల ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగామారింది. హైదరాబాద్ నగరంలో వాయు కాలుష్యంతోపాటు నీటి కాలుష్యం కూడా తోడుకావడం పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నగర శివార్లలోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూ అదుపు లేకుండాపోతున్నది. ముఖ్యంగా విషపూరితమైన రసాయనిక జలాలను శుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతమంతా కాలుష్య కాసారంలో కొట్టుకమిట్టాడుతున్నది. కొందరు అధికారుల అవినీతి, అసమర్థత అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య మరింత జటిలం అవుతున్నది. కాలుష్య కాసారాలుగా మారిన చిన్ననీటి వనరుల్లో చేపలు కూడా జీవించలేని పరిస్థితి ఏర్పడింది. మూసీ కాలుష్యం విస్తరించే కొద్దీ ముందుజలచరాలు, ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవజీవనం కూడా ప్రశ్నార్థకం గా మారుతున్నది.హైదరాబాద్‌లోనేకాదు అటు విజయ వాడ, విశాఖపట్నం, గుంటూరు, తదితర ఆంధ్రప్రదేశ్ లోని పట్టణాల్లోని పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ముఖ్యంగా భావితరానికి ప్రతినిధులైన బాలల బతుకు లను వాయు, నీటికాలుష్యం చిదిమేస్తుండడం ఆందోళన కలిగించే అంశం. వాయుకాలుష్యం మనిషికే కాదు దేశ సుసంపన్న మైన చరిత్ర సంస్కృతులకు ప్రతీకలుగా భాసిల్లుతున్న వారసత్వ కట్టడాలకు కూడా ముంపు ముంచు కొస్తున్నదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించిన పరిశీలనలో 39 నగరాల్లో 138 వారసత్వ కట్టడాల పరిస్థితి వాయు కాలుష్యం వల్ల ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడయింది. ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు ప్రక్రియల్లో అర్థవం తంగా పాలుపంచుకోకపోతే జాతీయ మానవాభివృద్ధిపథం లో పయనించడం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం తాజాగా వెల్లడించిన అభిప్రాయాలను పాలకులు అర్థం చేసుకోవాల్సి న తరుణమిది.

పనిచేసే తత్త్వమూ, పని పట్ల విశ్వాసమూ విజయానికి మూలకారణాలు.



హెన్రీఫోర్డ్

పగతీర్చుకుంటే ఆ రోజు మాత్రమే ఆనందం కలుగుతుంది. ఒక రోజు ఆనందం కోసం చిరకాలం కలిగే ఆనందాన్ని బలిపెట్టకూడదు.



తిరువళ్లువర్

## ప్రజావాక్కు



### ఎన్నికల కోసమే

కాశ్మీర్‌లో పౌరుల కాల్చివేతలు ఇంకాకొనసాగుతూనే ఉన్నాయి. మణిపూర్‌లో ఎన్నో ఘోర ఘటనలు జరిగాయి. వాటిని తలుచుకుంటే ఇప్పటికి హృదయం ద్రవించిపోతుంది. మహిళలపై అత్యాచారాలు, దాడులు, నేరాలు ఏ రాష్ట్రంలో ఎక్కువగా జరుగుతున్నాయి అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఉత్తరప్రదేశ్. దేశ రాజధానిలో ఎమ్‌పిలకి మంత్రులకే రక్షణ లేదు. గతంలో ఎన్నడూలేనివిధంగా రూపాయి విలువపతనమయింది. అప్పులు పెరిగాయి. ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అయింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పేదరికంవంటి సమస్యలను పరిష్కరించలేని నేతలవల్ల దేశానికి అపఖ్యాతికలుగుతోంది.కార్పొరేట్ శక్తులు దేశాన్ని శాసిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న దేశానికి వికసితభారత్ అని ఎలాఅంటున్నారు.వికసిత భారత్ సంకల్ప యాత్ర ఎందుకు చేస్తున్నారు. మోడీ హ్యాట్రిక్ కొట్టాలనే కదా!

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నైతిక విలువల పతనం

నేడుసమాజంలో నైతికవిలువలు చాలావరకు తగ్గాయి. ప్రశ్నించేవారు, సహాయం చేసేవారు,ఆ నలుగురు లేరు. ఎవరికి ఇష్టమొచ్చినట్లు వాళ్ల ఉంటున్నారు.ఒక ఇంట్లో ఉండేవారు సెల్‌ఫోన్లతో మాట్లాడుకోవాల్సి న పరిస్థితి. అక్రమ సంబంధాలు, నైతిక పతనం షరా మామూలే. గురుశిష్యులు, భార్యభర్తల సంబంధాలు సరిగ్గా లేవు. కనుక మారుతున్న సమాజాన్ని మార్చాలి. మోరల్‌సైన్స్ అనేది ప్రతి డిగ్రీ స్థాయిలో ఉండాలి. మోరల్ సైన్స్ పాస్ అయిన వారికే డిగ్రీ పట్టా ఇవ్వాలి. డిగ్రీ క్లియరెన్స్ కోర్సు అనేది ఉండాలి.

-కె.వీరప్రసాద్, విశాఖపట్నం

### ప్రధానిని గౌరవించాలి

రాజకీయ కురువృద్ధుడు, శరత్‌పవార్ మాల్దీవ్స్ విషయంలో అత్యంత కీలకవ్యాఖ్యలుచేస్తూ భారత ప్రధాన మంత్రి మోడీపై ఇతర దేశాల వారు ఎలాంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేసినా దేశ ప్రజలు అంగీకరించరని, దేశ ప్రధానిని గౌరవిస్తామని చెప్పటంవారి అత్యంత హుందాతనం తెలుపుతుంది. దేశంలో రాజకీయ పరంగా మోడీని విమర్శించినా అది దేశ నాయకులకు పరిమితం. అంతేకానీ ఇతర దేశస్తులుప్రధానమంత్రిని విమర్శించడం దేశ వాసులు సహించరు.ఎంతో రాజకీయ అనుభవంఉన్న శరద్‌పవార్ నుండి ఇతర నాయకులు నేర్చుకోవలసినది చాలా ఉంది. ప్రతి పౌరుడు ప్రధానిని గౌరవించాలి.

- డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ జిల్లా

### ప్రత్యామ్నాయాలు వాడాలి

మనదేశంలో యేటా సుమారు 3.10మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. 2030 నాటికి 619 మిలియన్ టన్నులు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. ప్లాస్టిక్ మన జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. వీధులు, మురికికాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి.ప్లాస్టిక్ భూమిలోకలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్భజలాలు విషపూరితం అవుతున్నాయి. కాల్చితే పర్యావరణం కాలుష్యం జరుగుతుంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. ప్లాస్టిక్ వాడకం మన ఆరోగ్యానికి హానికరం. ప్లాస్టిక్ వలన జరిగే హానిని అందరూ గుర్తించి, హానికరం కాని ప్రత్యామ్నాయాలు వాడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అన్నదాతల ఆవేదన

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 18జిల్లాల్లో 9లక్షల ఎకరాల్లో ఈసారి రైతులు మిర్చి పంటను సాగు చేశారు. గత సంవత్సరంలో మిర్చి పంటకు మంచి ధర ఉండడంతో ఈ యేడాది అన్నదాతలు ఎక్కువ ఆసక్తి కనబరచి సాగు చేశారు. అయితే ఈ పంటకు గత కొంతకాలం నుంచి నల్లతామర, ఆకు ముడత, వేరు తెగుళ్ల ఉధృతి వల్ల పూత దెబ్బతిని కాయలు రాలిపోతున్నాయి. వీటి నివారణకు మార్కెట్లో దొరుకుతున్న మందులను వాడినా ఫలితం లేకుండా పోతోంది. వీటికి సంబంధించి నిర్దిష్ట పురుగు మందులు లేకపోవడంతో ఇతర పంటలకు వాడుతున్న వాటినే రైతులు వినియోగిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ కంపెనీలు లాభాల కోసం నాసిరకం ఎరువులు, మందులు బాగా పనిచేస్తాయంటూ కర్షకులకు అంటగడుతున్నారు. కావునా నాణ్యమైన ఎరువులను అందించాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### పదోన్నతులు ఇవ్వండి

తెలంగాణ రాష్ట్రంలో రెండో మల్టీజోన్‌లో జిల్లా పరిషత్ హైస్కూళ్లలో 750 గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టులు ఖాళీగా ఉండటం శోచనీయం. మార్చి నెలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నా పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందాలన్నా ఈ పోస్టుల భర్తీ కీలకం. అదీగాక అనేక మంది ఉపాధ్యాయులు సర్వీస్ కాలంలో ఎలాంటి పదోన్నతి పొందకుండానే మార్చి నెల నుండి రిటైర్ అవ్వబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక విద్యాశాఖలోనే ఇలాంటి పరిస్థితి ఉంది. కొత్త ముఖ్యమంత్రి హెడ్‌మాస్టర్ల పదోన్నతులు ఇచ్చి విద్యావ్యవస్థను కాపాడాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంటర్నెట్ వైపరీత్యాలకు రాబోయే తరం బలి!

**టీచర్లు, విద్యార్థుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి ఆరోగ్యకరమైన సురక్షితమైన వాతావరణంలో విద్యార్థులు వికాసం పొందడానికి చర్యలను చేపట్టాలి. పిల్లలు నలుగురితో కలిసిపోవాలంటే ఇతరులతో పోల్చడం మానేయాలి. చిన్నారుల్లో భావోద్వేగాలు, ఆత్మన్యూనతా భావం ఎక్కువగా ఉంటుందని చైల్డ్‌కేర్ నిపుణులు అంటున్నారు. ఇతరులతోపోల్చడం, వెక్కిరిం పులకు గురి చేయడం, పేర్లు పెట్టడం, నలుగురిలోనూ చులకన చేసి మాట్లాడడం తద్వారా వారు మరింత కుంగిపోయే ప్రమాదం ఉంది. అందుకే వారిని ఇతరులతో పోల్చకుండా ఒత్తిడికి గురి చేయకూడదు. వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసేందుకు ప్రయత్నించాలి. ప్రోత్స హించాలి.**

తరిగొప్పుల విఎల్లెన్ మూర్తి

సాధారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదవి ప్రయోజకులు కావాలని కోరుకుంటారు. పిల్లలు బాగా చదవాలంటే పిల్లల ముందు భార్యాభర్తలు ఎప్పుడూ తగువులాడుకోకూడదు. పక్కింటి, బంధువుల పిల్లలు చదివేస్తున్నారని పిల్లల్ని నిందించడం ముందుగా మానుకోవాలి. పిల్లల్ని కంట్రోల్ చేయలేకపోతున్నామనేది తల్లిదండ్రుల ఫిర్యాదు. నిజమే వాళ్ల సందేహాలు, సమస్యలూ, అవసరాలూ, అల్లర్లూ, ముద్దుముచ్చట్లూ ఒకటా రెండా. తీర్చేకొద్దీ ఇంకా పుట్టుకొస్తుంటాయి. ఆట వస్తువులతో ఆడుకునే వయసు దాటిన తర్వాత పిల్లలకు తమ చుట్టూ ఉన్న ఇతర వస్తువుల మీదకి దృష్టిపోతుంటుంది.పెద్దవాళ్లు వద్దన్న కొద్దీ ఆ వస్తువులను ఆపరేట్ చేయాలన్న ఆసక్తి పెరుగుతుంటుంది. ఇంట్లో ఉండే టీవీ, డివిడి ప్లేయర్లు, వాల్‌క్లాక్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఇంకా ఇతర ఖరీదైన వాటి మీదకి పిల్లల దృష్టి మరలుతుంటుంది. పెద్దవాళ్లకి తెలియకుండా ఆ వస్తువుల్ని కదలించి అటూ ఇటూ తిప్పి ఆపరేట్ చేసి ఆనందించాలనుకుంటారు. ఈ పరిస్థితుల్లో పిల్లల మీద కోప్పడి ప్రయోజనం లేదు. అలాచేస్తే పేరెంట్స్ ఇంట్లో లేనప్పుడు పిల్లలు ఆ పనే చేస్తారు. కాబట్టి వారి ఆసక్తిని గమనించి పనికిరాని, పాడైపోయి, పక్కన పడేసిన కొన్ని వస్తువుల్ని వారి ముందు ఉంచి ఆ భాగాలను సరిగా అమర్చే పనిని పిల్లలకు అప్పగించాలి. పిల్లల్ని స్కూల్లో చేర్పించి బుక్స్ కొనిచ్చి, ఫీజులు కట్టేయడంతో పేరెంట్స్ పని అయిపోయినట్లు కాదు. పిల్లలు ఎలా చదువుతున్నారో కూడా తెలుసుకుంటూ ఉండాలి. రోజూ ఓ గంటసేపైనా పిల్లల్ని దగ్గర కూర్చోపెట్టుకుని చదివించడం అవసరం. చిన్నారుల చదువును తల్లి, పెద్ద పిల్లల చదువును తండ్రి ఎప్పుడూ పర్యవేక్షిస్తుండాలి.ఆటల వల్ల పిల్లల్లో పరిచయాలు పెరుగుతాయి. ప్రవర్తనలో సర్దుబాటుతత్వం అలవడుతుంది. జయాపజయాలు అలవడుతాయి. అప్పుడప్పుడూ పెద్దలు కూడా పిల్లలతో కలిసి ఆడటం వల్ల పిల్లలకు, పెద్దలు మరింత దగ్గరవుతారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న శక్తిని ఆటల ద్వారా చైతన్యవంతం చేస్తే వారు క్రమశిక్షణ గల ఉత్తమ పౌరులుగా ఎదుగుతారనడంలో ఏమాత్రం సందేహం లేదు. పిల్లల చేతికి స్మార్ట్‌ఫోన్ ఇస్తే డ్రగ్స్ ఇచ్చినట్టే అంటున్నారు నిపుణులు. స్మార్ట్‌ఫోన్‌లు తల్లిదండ్రులకు పెద్ద సమస్యగా మారింది. పిల్లలని మొబైల్ నుంచి దూరంగా ఉంచడానికి నానాయాతనలు పడుతున్నారు. పేరెంట్స్, శారీరక, మానసిక ఎదుగుదలకు మొబైల్‌ఫోన్లు అడ్డంకిగా మారుతున్నాయి. చాలా మంది పిల్లల్లో చాక్లెట్ వ్యసనం కంటే స్మార్ట్‌ఫోన్‌ల వ్యసనమే ఎక్కువగా ఉంది. ఇంటర్‌నెట్‌లోని అశ్లీల సాహిత్యం, అశ్లీల చిత్రాలు, వీడియోలను పరస్పరం స్మార్ట్‌ఫోన్ల ద్వారా షేర్ చేసుకోవడం ప్రైమరీ స్కూల్ పిల్లల్లో కూడా పెరుగుతోంది.ఈ విషయమై ఎంతో మంది ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తూ పిల్లల్లో ఆన్‌లైన్ ఉపద్రవాల గురించి సరైన అవగాహన కలిగించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంటున్నారు. ఇంటర్నెట్ సోషల్ మీడియాలు అందిస్తున్న సౌకర్యాలను పిల్లలు తమ విద్యాభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలి.



అదే సమయంలో ఇంటర్నెట్‌లో గల పలు ఆకర్షణలు,వాటి వలన కలిగే దుష్పరిణామాల గురించి కూడా పిల్లలు అవగాహన కలిగి ఉండాలి. పెరుగుతోన్న టెక్నాలజీ ఆధారంగా చదువుకోవడానికి సరికొత్త పద్ధతిలో ఇంటర్నెట్ ఉపయోగపడుతుంది. ఇంట్లో ఇంటర్నెట్ సౌలభ్యం ఉందంటే కంప్యూటర్ స్క్రీన్‌పై ప్రపంచాన్ని చూడ్డం, చుట్టేయడమే. పిల్లలు ఇంటర్నెట్‌లో సెర్చింగ్ బాగా ఇష్టపడతారు. దీన్నే అలుసుగా తీసుకుని, కౌమారదశలో ఉన్న పిల్లలు చెడు మార్గాల వైపు వెతుకులాట మొదలుపెడుతున్నారు. ఇంటర్నెట్‌లో విభిన్న సైట్స్‌ను చూడ్డంవల్ల ఒక్కోసారి వారికి తెలియకుండానే కొత్త కొత్త వెబ్‌సైట్స్ వచ్చేస్తుంటాయి. కొన్ని ప్రకటనల వల్ల పిల్లలు వారికి తెలియకుండానే రహస్యమైన ప్రపంచానికి ఆకర్షితులవుతున్నారు. నిరంతరం సోషల్ మీడియాలో మునిగితేలడం, ఆన్‌లైన్ పోర్నోగ్రఫీ వంటి ఇంటర్నెట్‌లో గల అభ్యంతరకర విషయాలు పిల్లల దృష్టి మళ్లించి వారిలో తమ పట్ల ఇతరుల పట్ల అవాంఛనీయ ఆలోచనలు రేకెత్తిస్తున్నాయి. తరగతి గదుల్లో పిల్లలు నడిపే సెక్స్టింగ్ వ్యవహారం టీచర్లకు పెద్ద తలనొప్పి అయిందని 'ది నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఉమెన్ టీచర్స్' అనే టీచింగ్ యూనియన్ అంటోంది. సోషల్ మీడియా ద్వారా విద్యార్థులు తమని కూడా వేధిస్తున్నారని కొందరు టీచర్లు ఫిర్యాదు చేస్తున్నారు కూడా. తాము చేసిన సగంపైగా ఫిర్యాదులపై ఇప్పటిదాకా ఎలాంటి స్పందన రాలేదని ఆ టీచర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్లూవేల్ ఛాలెంజ్, పోకెమాన్ గో, పబ్జీ ఇవన్నీ పేరుకు ఆన్‌లైన్ గేమ్స్.కానీ మనుషుల ప్రాణాలు తీస్తున్న గేమ్స్ అని గ్రహించలేకపోతున్నారు. ఆటలో గెలవలేదని ఒత్తిడికి గురవుతున్నారు. అనుబంధాలను విస్మరిస్తున్నారు. హత్యలు కూడా జరుగుతున్నాయంటే ఆటలు ఏవిధంగా అడిక్ట్ చేస్తున్నాయో తెలుసుకోవచ్చు. ప్రస్తుతం మొబైల్ ఫోన్‌ల క్రీడల్లో 60 శాతం యువత నిత్యం గేమ్స్‌లలో మునిగిపోతున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన సంకేతమని నిపుణులు భావిస్తున్నారు. మనకు అవసరం లేని సైట్స్‌ను బ్లాక్ చేయడానికి మార్కెట్లోకి కొన్ని సాఫ్ట్‌వేర్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఈ సాఫ్ట్‌వేర్‌లు యాంటీ వైరస్‌లా పనిచేస్తాయి. అలాంటి సాఫ్ట్‌వేర్‌లను పోర్న్ సైట్స్‌ను బ్లాక్ చేసేందుకు ఉపయోగిస్తారు. పిల్లలపై తల్లిదండ్రులు ఓ కన్నేసారన్న విషయం తెలియకుండా చేస్తుంది ఈ సాఫ్ట్‌వేర్. ఈ సాఫ్ట్‌వేర్ కేవలం సైట్‌ను బ్లాక్ చేయడమే కాదు, ఇంటర్నెట్‌లో ఏం చూశారు, ఏం చేశారు అన్న విషయాలన్నింటినీ సేవ్ చేసి పెడుతుంది. ఈ సాఫ్ట్‌వేర్ ఎవరెవరితో ఏమేం చాట్ చేశామో చూపిస్తుందట. ఎంతసేపు కంప్యూటర్‌ను ఉపయోగించామనే విషయాలను కనిపెట్టడమే కాకుండా వాటన్నింటిని సేవ్ చేస్తుంది. టీచర్లు, విద్యార్థుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి ఆరోగ్యకరమైన సురక్షితమైన వాతావరణంలో విద్యార్థులు వికాసం పొందడానికి చర్యలను చేపట్టాలి. పిల్లలు నలుగురితో కలిసిపోవాలంటే ఇతరులతో పోల్చడం మానేయాలి. చిన్నారుల్లో భావోద్వేగాలు, ఆత్మన్యూనతా భావం ఎక్కువగా ఉంటుందని చైల్డ్‌కేర్ నిపుణులు అంటున్నారు. ఇతరులతోపోల్చడం, వెక్కిరింపులకు గురి చేయడం, పేర్లు పెట్టడం, నలుగురిలోనూ చులకన చేసి మాట్లాడడం తద్వారా వారు మరింత కుంగిపోయే ప్రమాదం ఉంది. అందుకే వారిని ఇతరులతో పోల్చకుండా ఒత్తిడికి గురి చేయకూడదు. వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసేందుకు ప్రయత్నించాలి. ప్రోత్స హించాలి. ♦

# భారత్ -మాల్దీవుల వివాదానికి కారణాలు..

జాజుల దినేష్

మాల్దీవుల్లోని 'మాల్' అనే పదం మలయాళ పదం 'మాల' నుంచి వచ్చింది. మాల్దీవులలో 'మాల్' అంటే దండ.దీవ్ అంటే ద్వీపం.1965లో బ్రిటన్ నుంచి స్వాతంత్య్రం పొందిన తర్వాత ఇక్కడ మొదట్లో రాచరికం ఉంది. అయితే 1968 నవంబర్‌లో రిపబ్లిక్‌గా మారింది. మాల్దీవులు భారతదేశానికి నైరుతిలో ఉంది.కొచ్చి నగరం మాల్దీవులకు దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరం. మాల్దీవులు మాల్దీవుల వైశాల్యం 300 చదరపు కిలోమీటర్లు. అంటే పరిమాణంలో ఢిల్లీకంటే దాదాపు ఐదు రెట్లు చిన్నది. మాల్దీవుల జనాభా దాదాపు ఐదు లక్షలు. మాల్దీవులలో దివేహి, ఇంగ్లీష్ మాట్లాడుతారు. ఈ దేశ ఆర్థికవ్యవస్థ టూరిజంపై ఆధారపడి ఉంది. ఇక్కడి దీవుల ఆర్థికవ్యవస్థ కూడా పర్యాటకంపై ఆధారపడి ఉంటుంది. జనవరి 5న ప్రధాని నరేంద్ర మోడీ ఒక అందమైన బీచ్‌లో తన చిత్రంతోపాటు 'తమలోని సాహిసికుడిని ఆలింగనం చేసుకోవాలనుకునే వారికి, లక్షద్వీప్ మీ జాబితాలో ఉండాలి' అనే క్యాప్షన్‌తో కూడిన పోస్ట్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. లక్షద్వీప్‌లోని మంత్రముగ్ధులను చేసే బీచ్‌ను ప్రదర్శించే అందమైన పోస్ట్ ఇంటర్నెట్‌ను తుఫానుకు గురిచేసింది. అనుకోని విధంగా, సాధారణం పోస్ట్ మాల్దీవులు, భారతదేశం మధ్య వివాదాన్ని రేకెత్తించింది. వివాదానికి కారణం మాల్దీవుల్లోని యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందినముగ్గురు డిప్యూటీ మంత్రుల ప్రతికూల వ్యాఖ్యల వెనుక ఉంది. అంటే మల్షా షరీఫ్, మహ్జూమ్ మజిద్, మర్యమ్ షునా ప్రధాన మంత్రి ఇటీవల లక్షద్వీప్ దీవులు, భారతదేశ పర్యటన గురించి మర్యమ్ షుయినా ట్విట్టర్ వేదికగా ప్లాట్‌ఫారమ్‌లో పోస్ట్ ద్వారా భారతదేశానికి ఇజ్రాయెల్‌తో ఉన్న సంబంధాలను లింక్ చేశారు. అదనంగా ఆమె సహచరులు ఆ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని లక్షద్వీప్ పర్యటన వాస్తవానికి పర్యాటకాన్ని సవాలు చేసే ఉద్దేశ్యంతో ఉందని అన్నారు. భారత ప్రధాని పోస్ట్ షోషల్ మీడియాలో విపరీతమైన ప్రజాదరణ పొందిన తరువాత, భారతీయ క్రీడాకారులు, వ్యాపార వ్యవస్థాపకులు, ప్రముఖ ప్రముఖులు భారతీయ దీవుల అందం గురించి, వారు అక్కడ ప్రయాణించడానికి ఎలా ఆసక్తిగా ఉన్నారనేదాని గురించి వ్యక్తం చేశారు. ఇంకా భారతదేశం మాల్దీవుల మధ్య వివాదం, ప్రధానమంత్రి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ జనాదరణ



కారణంగా చాలా మంది భారతీయులు మాల్దీవులకు వెళ్లాలి అనుకున్నవారు, వాస్తవానికి ఆ దేశానికి తమ హాలిడే బుకింగ్‌లను రద్దు చేసుకున్నారు. మిస్ కాకుండా ప్రజలు తమ రద్దు స్క్రీన్‌షాట్‌లను కూడా సోషల్ మీడియాలో షేర్ చేస్తూభారత్‌కు, ప్రధానికి మద్దతుగా నిలుస్తున్నారు. దేశంలోని ప్రసిద్ధ ట్రావెల్ సర్వీస్ పోర్టల్ బ్లూ స్టార్ ఎయిర్ ట్రావెల్ సర్వీసెస్ డైరెక్టర్ మాధవ ఓజా మాట్లాడుతూ మాల్దీవుల పట్ల ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోంది. వారికి భారతదేశం పట్ల దేశభక్తి ఉందన్నారు. భారతదేశం నుండి 8 విమానాల ద్వారా ప్రతిరోజు సుమారు 1,200-1,300 మంది మాల్దీవులకు వెళుతున్నారని మాధవ్ ఓజా చెప్పారు. తాజా వివాదం తర్వాత దృష్టాంత్యాన్ని పరిశీలిస్తే దాదాపు 20 నుంచి 30శాతం మంది ప్రయాణికులు తమ ప్రయాణాన్ని రద్దు చేసుకుంటున్నారు. దేశంలోని రెండవ అతిపెద్ద ట్రావెల్ బుకింగ్ యాప్ ఈజ్ మైట్రిప్ మాల్దీవులకు ట్రావెల్ బుకింగ్‌లను తీసుకోవడం ఆపివేసింది. పోర్టల్ సహ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ మేము మా దేశంతో పాటు మా ప్రధాన మంత్రికి కూడా అండగా ఉంటామని తెలిపారు. ఇకపై మాల్దీవుల కోసం ఎటువంటి బుకింగ్ ప్రారంభించబోమన్నారు. మాల్దీవులు-భారత్ మధ్య వివాదాస్పద వాతావరణ నెలకొన్న వేళ చైనా తన దుష్టబుద్ధిని బయటపెట్టింది.మాల్దీవుల అంశంలో భారత్‌పై మరోసారి విమర్శలు గుప్పించింది. ఆసియా దేశాల మధ్య దౌత్యసంబంధాల్లో భారత్ మరింత ఓపెన్‌మైండెడ్ (విశాల దృక్పథంతో) ఆలోచించాలని విమర్శలు చేసింది.డ్రాగన్ కన్ను ఎప్పుడు భారత్ మీదనే. అటు పాకిస్థాన్‌నీ ఎగేసి కయ్యానికి కాలు దువ్వుతుంది. సందు దొరికితే ఎట్లా భారత విషయంలో దురదామా అని చూస్తుంది. ఇప్పుడు మల్దీవుల విషయంలో మరోసారి చైనా వక్రబుద్ధి కనబరించింది.మాల్దీవుల్లో గత సెప్టెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో మహమ్మద్ ముయిజ్జు అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి భారత్ మాల్దీవుల మధ్యసంబంధాలు దెబ్బతిన్నాయి. ఈయనకు ముందు వరకు మాల్దీవులు భారత్‌తో సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకున్నాయి.కానీ మయిజ్జు అధికారంలోకి వచ్చాక మాల్దీవులకు చైనాతో సాన్నిహిత్యం ఎక్కువైంది. ఆ దేశంలో చైనా పెట్టుబడులు పెట్టి తనప్రభావాన్ని విస్తరిస్తోంది.అధ్యక్షునిగా పదవి చేపట్టిన వెంటనే ఆయన మొదట చైనాకే పర్యటించారు.భారతీయులలో తమ దేశం పట్ల ప్రేమ, మాల్దీవులపై ఆగ్రహం వ్యక్తమవుతున్నాయి. అయితే దేశభక్తితోపాటు ప్రధానమంత్రి పట్ల ఉన్న గౌరవం కారణంగా ప్రజలు భుజం, భుజం కలిపి నిలబడి ఉన్నారు. ♦

# యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద



పరిమి శ్యామల రాధాకృష్ణ

నేటి యువతకు ఆయన విజ్ఞత, ఇతరుల కాష్టనిష్టూరములను గ్రహించే శక్తి. ఆయన జగత్తును వీక్షించిన రీతి ఎంతో ఉపయుక్తములు! అందుకే జాతీయ యువత దినోత్సవంగా జనవరి12వ తేదీ ప్రతి సంవత్సరం ఆయన జయంతిని జరుపుకోవడం ఆనవాయితీ. అతడొక తత్వవేత్త, గొప్ప వక్త, ఉగ్రమైన దేశభక్తికలవాడు. ఎన్నో 'యిజములు' పుట్టుకొస్తున్న నేడు యువతలో ఆ దేశభక్తిని రగిల్చి, తమ జీవిత పర్యంతము సమాజ సేవకే ఉపయోగించమంటూ తన శిష్యులను ఉత్సాహపరిచారు. ఈ వివేకి,జ్ఞాని భగవంతుణ్ణి కనుగొనే నవ్యనూతన మార్గాన్ని ఆకలి, పేదరికంతో అలమటిస్తున్న దళితుల, అణచివేయబడ్డ వారికి సేవచేయడం ద్వారా మాధవసేవగా దైవాన్ని సాక్షాత్కరింప చేసుకున్న జ్ఞాని. అతిపిన్న వయస్సునుండే మతం, ఆధ్యాత్మికతల పట్ల మొగ్గుచూపించేవారు. బ్రిటిష్ ఇండియా సమయంలో భారత దేశ విస్తృత పర్యటనంతో మానవాళి జీవన స్థితిగతులను మొట్టమొదట సమాచారాలను గ్రహించి,అట్టి పరిస్థితికి చింతించి యుఎస్ చేరుకొని మనమంతా విని, చూచినంతగా ముచ్చటపడిన ఆ సర్వమత సమావేశంలో అమెరికా సోదర సోదరీమణులారా అన్నసంబోధన వారి చెవుల్లో దివ్యసంబోధన కాగా లేచినిలబడి, మూడు నిమిషాల పర్యంతముపైగా ఆగని కరతాళ ధ్వనులతో మార్మోగించి ఆ అమూల్య ఆదివ్యముహూర్తాన మన హిందుత్వాన్ని అమెరికాలో ప్రభావితంగా పరిచయం చేసిన ఆ యువత స్ఫురద్రూపిని ఆనాటి అమెరికా పత్రికలు 'దివ్య హక్కుగల వక్త. నిస్సంశయంగా పార్లమెంటులో అతి ఉత్కృష్టమైన వ్యక్తి' అని వర్ణించి శ్లాఘించారంటే నేడే కాదు, తరతరాల యువకిశోరుల శరీర వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయనేనే అతిశయోక్తి కాదు సుమా! ప్రతి మనిషిలో ఏదో ఒక శక్తి, కళ దాగివుంటుంది. నేటి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం నేడు అంతరిక్ష యానం, చంద్రమండలంలో పాదములు మోపడం లాంటి అపురూపమైనవి మేధో మధనంతో మనిషి విశ్వంలో నిగూఢమైన వానిని ఛేదిస్తుండగా నేటి యువత తమలోని శక్తిని గ్రహించి తమ యువత వనరులను అనౌచిత దారులవెంటపోక ఒక బెంగాలు వాని నరేంద్రనాథ్ దత్తా శారీరక వ్యాయామాలు, స్పోర్ట్స్ ఆటల్లో ఇండియన్ క్లాసికల్‌లో కూడా తర్ఫీదు పొంది శరీర ధార్ఢ్యతను సంతరించుకున్న యువకిశోరుడు. 'లెమ్ము లేలెమ్ము, ఉత్సాహం పుంజుకో! సోమరితనం నుండి మేల్కొనుము! నీ లక్ష్యం చేరేవరకూ నెరవేరేవరకూ ఆగకు. ఆగొద్దు.ఈ చిరస్మరణీయ చిరుపదసముదాయంతో సందేశంజగత్తులోని నిద్రమత్తులాంటి సోమరితనాన్ని పోగొట్టే హెచ్చరిక. సర్వమత సమ్మేళంలో యువశక్తిలా ఎదిగి, భారతీయ సంస్కృతి అనే జెండాను విదేశంలో ఎగురవేసి దేశభక్తికి చిరునామా వంటి వివేకానందుల జీవిత పర్యంత సంఘటనలన్నీ యువత ప్రేరణకు మూలమంటే అతిశయోక్తికానేరదు.నరేంద్రుని ఐస్పాన్‌శక్తి బహుపెద్దది. అంటే చదవడంలో గొప్పస్పీడ్ కలవాడు.అతని అద్భుత జాపక శక్తికి జోహారులు. 40 శాతం యువతలో మన భారత మాతబిడ్డల్లో కొందరిలోనైనా ఈ శక్తి లేకపోదు.తల్లిదండ్రులు ఇంట, బడిలో ఉపాధ్యాయులు చిన్నతనంలోనే గుర్తించి సానపెట్టగలిగితే నరేంద్రుని చిన్న తమ్ముళ్లు కాలేరా? ఒకసారి వివేకానందులు సర్ జాన్‌లుబ్‌బుక్ రచించిన కొన్ని గ్రంథాలను గ్రంథాలయాధికారి నుండి వేడుకొని, ఇంటికి తీసుకెళ్లి, మరునాడే తిరిగి ఇచ్చిన అతన్ని లైబ్రేరియన్ ఆ పుస్తకంలోని కొన్నింటిని సంగ్రహముగా చెప్పగలిగిన అతడు ఆ పుస్తకాలను ఒక్కరోజులో చదవగలిగాడన్న నిజాన్ని గ్రహించి అతని సత్యసంధతకు పఠనావేగానికి, శ్రుతిధారకు ముగ్ధుడయ్యారట. నేటి తరానికి ఇది చాలా అవశ్యకం. అంతటి పఠనావేగం మాటటుంచి పుస్తక పఠనాసక్తికి ఇంచుమించు డిజిటల్ సాంకేతికత పిల్లల్లో స్వస్తి చెబుతున్నది. గ్రంథాలయానికి దారి మరిచి మొబైల్ హస్తభూషణమవుతున్న యువత గ్రంథాల నుండి నేర్చుకోవలసింది ఎంతో ఉందని అది తమ వ్యక్తిత్వానికి సుభూషణమని, అలనాడు వివేకానంద లుబ్‌బుక్ రచనలు చదవడంలో అంతరార్థం ఉంది. జ్ఞానం, సారం, సాహిత్యాభిలాష, 'సమస్త నేస్తం పుస్తకం' పుస్తకాన్ని మించిన నిజస్నేహితులుండరు. 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో అన్న కందుకూరి విరేశలింగం మాటలు చెవికెక్కాలి. పదజాలం, కమ్యూనికేటివ్ స్కిల్స్‌కి పుస్తకపఠనం దోహదముకాదా? కేవలం పాశ్చాత్యులకే వర్తించే ఈసొటరిజం తన సొంతం చేసుకున్నారు వివేకానంద. మానవాళికి సేవఅంటే స్వార్థరహితంగా ఉండాలని ఆయనభావన. మనదేశం అవిద్యావంతులతో ఉండడమే కాకుండా వాస్తవానికి భారతదేశం విశ్వానికే గురువని గ్రహించేలా చేశారు.యువత ఇనుపకండరాలు.ఉక్కునరాలు కావాలి.ప్రోత్సహిస్తే ప్రేరేపితులు కాగల యువత మనవారు అన్నారు. తన దేశానికి సేవ చేయాలన్నా తపన, ఆత్మాభిమానం, ఆత్మ విశ్వాసంలోని శక్తి, వ్యక్తి స్వీయశ్రమ,సమర్థత, కౌశల్యాలను పోషించేత్యాగనిరతి, శీల నిర్మాణానికి అవశ్యకం.మరి నేటి అల్లకల్లోల సమాజ ప్రతికూల లక్షాలు సంఘవిద్రోహక చర్యలకు పాల్పడి తమ యువత వనరులు దేశ అభ్యుదయానికి కాక, అధోగతికి మరలకుండా ఆత్మపరిణతికి అనుకూల ప్రవృత్తులు, మంచి ఆలోచనా విధానం, సరైన అవగాహనాశక్తి అన్నింటిని మించి ప్రకృతితో సమానమైన సహజత్వం గల జీవన సరళి కావాలి.యువత తమ జీవితానికి ఒక అర్థం, పరమార్థం పుణికిపుచ్చుకునే వ్యక్తిత్వం పెంచుకుని భావితరాలకు మార్గదర్శకాలు కావాలని, అట్టినూరుగురు యువతను నాకందిస్తే దేశ తలరాతను మార్చివేయగలనంటూ ఆశించి 'టన్నుల కొద్దీ మాట్లాడాలి' అని అనుకోకండి సాహసించి మంచి కార్యము తలపెట్టండి అని ఆయన స్నేహసాంగత్యమును చవిచూచిన సోదరి నివేదిత.'మేము నిష్క్రమించిన తరువాత ఆయన సందేశం,మహత్కార్యము కాల గర్భంలో కలసిపోనీక, పాశ్చాత్య దేశాల వైఖరినే ఆమూలాగ్రంగా మార్చివేసిన ఆయన సంస్కృతిని భారత యువకులు 'మందలో ఒకరిగా కాక, వందలో ఒకరిగా ఆయనలా ఉండడానికి యత్నించు అన్నారు నివేదిత. స్వామివివేకానంద మరోమారు పశ్చిమదేశాల పర్యటన 1900లో ముగించి4 జులై 1902న ఆయన నిర్యానదినం బేలూర్ మఠంలో తనగదిని చేరి, తనను ఇక ఇబ్బంది పెట్టవద్దని కోరుతూ ధ్యానంచేస్తూ పరమపదించడం విషాదం. ♦



నేడు స్వామి వివేకానంద జయంతి

12-1Pg5:Layout 1 1/1/02 5:48 AM Page 1



# అయోధ్య రామునికి అరుదైన కానుకలు

## 2100 కిలోల గంట, 1100 కిలోల దివ్వె, 108 అడుగుల అగర్‌బత్తిల రాక

**అయోధ్య, జనవరి 11:** ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అయోధ్య రామమందిరం ప్రాణప్రతిష్ట కార్యక్రమాల తేదీలు దగ్గరపడుతున్న కొద్దీ బాలరామునికి కానుకలు వెల్లువలా వస్తున్నాయి. భారత్‌నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ప్రవాసభారతీయులు కానుకలు పంపిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 2100 కిలోల బరువున్న గంటను పంపించారు. అత్యంత పెద్దదయిన జ్యోతిని కూడా పంపించారు. ఈ జ్యోతి దివ్వె బరువు 1100 కిలోలుగా చెపుతున్నారు. అలాగే బంగారపు పాదరక్షలు, పది అడుగుల ఎత్తున్న తాళం, తాళం చెవులు, ఒక భారీ గడియారం కూడా వచ్చాయి. ఎనిమిది దేశాలనుంచి ఈ ప్రత్యేక బహుమానాలు రామ్ మందిరానికి వచ్చాయి. 22వ తేదీ దేవాలయంలో శ్రీరాముని విగ్రహప్రతిష్ట జనరంజకంగా జరుగుతున్నందున దేశ విదేశాల నుంచి ఏడువేలమందికిపైగా అతిథులు కూడా వస్తున్నారు. వీరందరికీ ఎలాంటి అడ్డంకులు లేకుండా వసతిఏర్పాట్లు పూర్తిచేసారు. ప్రారంభోత్సవం రోజుననే వీటిని వినియోగించాలని కళాకారులు కోరుతున్నారు. మూడువేలకుపైగా బహుమతులు రామునికోసం సీతాదేవి జన్మస్థలం నేపాల్‌లోని జనక్‌పూర్‌నుంచి వచ్చాయి.

వెండి పాదరక్షలు, ఆభరణాలు, దుస్తులు వీటిలో ఉన్నాయి. సుమారు 30 వాహనాల్లో జనక్‌పూర్ ధామ్ రామజానకి దేవాలయంనుంచి నేరుగా అయోధ్యకు వచ్చి చేరాయి. అలాగే అయోధ్యకు ఇటీవలే శ్రీలంక బృందం కూడా వచ్చింది. అశోక్‌వాటికనుంచి ప్రత్యేక బహుమతిని తెచ్చింది. రావణలంకలో సీతాదేవిని దాచిన అశోకవాటిక శిల్పాన్ని తీసుకునివచ్చారు. దేవాలయం మొదటిదశ నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. ప్రధానిమోడీ ఈనెల 22వ తేదీ సంప్రోక్షణ కార్యక్రమంలోకూడా పాల్గొంటారు. ప్రారంభోత్సవ వేడుకతోపాటు దేవాలయ అధికారులు లెక్కలేనని బహుమతులు కూడా అందుకున్నారు. 108 అడుగుల పొడవున్న అగర్‌బత్తిని కూడా తీసుకున్నారు. సుమారు 3610 కిలోల బరువు ఉంటుందని, 3.5 అడుగుల



వెడల్పుతో ఉంటుందని చెపుతున్నారు. గుజరాత్ లోని వడోదరలో ఆరునెలలపాటుశ్రమించి ఈ అగర్ బత్తిస్టిక్‌ను రూపొందించారు. వాతావరణ కాలుష్య రహితంగా ఈ అగర్‌బత్తి ఉంటుందని, నెలన్నర రోజులపాటు పనిచేస్తుందని తయారీదారులు విహా భర్వాద్ తెలిపారు. 376 కిలోల గమ్‌రెసిజ్, 376 కిలోల కొబ్బరి చిప్పలు, 190 కిలోల నెయ్యి, 1470 కిలోల ఆవుపేడ, 4209 కిలోల వన మూలికలు ఇందుకోసం వినియోగించినట్లు తేలింది. ఢిల్లీలోని కుతుబ్‌మీనార్‌లో సగానికి ఎత్తులో ఈ అగర్‌బత్తి ఉంటుందని తెలిపారు. భర్వాద్ మరో 25 మంది భక్తులు వడోదరనుంచి ఈ భారీ ఆగంబత్తి స్టిక్‌ను తీసుకుని ఒకటవ తేదీ బయలుదేరి 18వ తేదీకి అయోధ్యకు చేరేవిధంగా ప్రణాళిక వేసారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ 44 అడుగుల ధ్వజస్తంభాన్ని అయోధ్యకు తరలించారు. గుజరాత్ లోని దాబ్‌గర్‌సమాజ్ ఆధ్వర్యంలో తయారుచేసిన నగారా(అతిపెద్ద డ్రమ్)ను పంపించారు. 56 అంగు ళాల నగారు బంగారుపూతతో తయారయింది. ఆలిఘర్‌కు చెందిన సత్యప్రకాష్‌శర్మ 400 కిలోల బరువు, పది అడుగుల ఎత్తు, 4.6 అడుగుల వెడల్పు 9.5 అంగుళాల మందంతోకలిగిన తాళాన్ని తయారుచేసారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద తాళంగా రికార్డు సాధించింది. దేవాలయంలో ఈ తాళం వినియోగించేందుకు వీలుగారూపొందించామన్నారు. అలాగే 2100 కిలోల గంట అష్ఠధాతుతో రూపొందించింది కూడా తెచ్చారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఈటావద్ద జాలేసార్‌నుంచి తీసుకు వచ్చారు. ఎనిమిది దేశాల్లో కాలమానం తెలిపే విధంగా సరికొత్త గడియారాన్ని 52 ఏళ్ల అనిల్‌కుమార్‌సాహ/ రూపొందించి బహూకరించారని ట్రస్టు నిర్వాహకులు చెప్పారు. ఈ గడియారంలో భారత్, టోక్యో, మాస్కో, దుబాయి, బీజింగ్; సింగపూర్; మెక్సికోసిటీ, వాషింగ్టన్‌డిసి, న్యూయార్క్ నగరాల కాలమానం కూడా తెలుస్తుంది. అలాగేనాగ్‌పూర్‌వాసి విష్ణుమనోహర్ ఏడు వేల కిలోల రామ్ హల్వాను రూపొందిస్తానని ప్రకటించారు. అయోధ్యలోని శ్రీకృష్ణ జన్మస్థాన్‌సేవా సంస్థాన్ 200 కిలోల లడ్డును యజ్ఞంకోసం తయారుచేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని టిటిడి కూడా లక్ష లడ్డులను పంపిస్తున్నట్లు ప్రకటించింది. గుజరాత్‌లోని సూరత్ నగరంలో ప్రత్యేక చీరెను బహూకరించారు. శ్రీరాముని చిత్రంతోపాటు అయోధ్య మందిరాన్నికూడా ఈచీరెపై ముద్రించారు. శ్రీరామ పట్టమహిషి సీతాదేవికోసం రూపొందించామని, మాజానకిదేవి ఈ మొదటిచీరెను ధరింపచేస్తారని నిర్వాహకులు చెప్పారు. అలాగే ఐదువేల అమెరికా వజ్రాలతోను రెండు కిలోల వెండితోను తయారుచేసిన నెక్లెస్ కంఠాభరణాన్ని బహూకరించారు. 35రోజుల్లో ఈ కంఠాభరణం పూర్తిచేసారు. బంగారుపూతపూసిన పాదరక్షలు తయారుచేసిన శ్రీరామ్ కరసేవకుడు చల్లా శ్రీనివాస్‌శాస్త్రి హైదరాబాద్‌నుంచి అయోధ్యకు సుమారు 8వేల కిలోమీటర్లు పాదయాత్రచేసి చేరుకోవాలని నిర్ణయించారు. వడోదర వాసి అరవింద్‌భాయ్ మంగల్‌భాయ్‌పటేల్ 1100 కిలోల బరువున్న దివ్వెను తయారుచేసారు. 9.25 అడుగుల ఎత్తు, ఎనిమిది అడుగుల వెడల్పుతో ఈదివ్వె రూపొందించారు. మొత్తం 851 కిలోల నెయ్యితో ఈ దివ్వెలో దీపం వెలిగించే అవకాశం ఉంది.పంచధాతులోహాలతో రూపొందించినట్లు పటేల్ తెలిపారు. ఇదిలా ఉంటే 22వ తేదీ కార్యక్రమాలనుప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు పోటెత్తుతున్నారు.



## స్వచ్ఛసర్వేక్షణ్‌లో మహారాష్ట్ర టాప్

### నగరాల్లో ఇండోర్, సూరత్‌లే బెస్ట్

**న్యూఢిల్లీ, జనవరి 11:** స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో ఈ ఏడాది భారత్‌లో రెండునగరాలు మాత్రమే ఎంపికయ్యాయి. ఉత్తమ పనితీరు చూపించిన రాష్ట్రాల్లో గుజరాత్‌లోని సూరత్; మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరాలుఎంపికయ్యాయి. టాప్ ర్యాంకులో మహారాష్ట్ర నిలిస్తే ఆ తర్వాత స్థానాల్లో మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌ఘర్‌లు నిలిచాయి. పారిశుధ్య నిర్వహణలో అత్యుత్తమంగా నిలిచిన నగరాల్లో గుజరాత్‌లోని సూరత్, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరాలతోపాటు నవీముంబయి కూడా మూడో స్థానంలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం సాలీనా ఇస్తున్న ఈ అవార్డుల్లో ఈసారి నగరాలు పోటీ పడ్డాయనే చెప్పవచ్చు. స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు 2023 కింద రాష్ట్రాలవారీగా మహారాష్ట్ర అగ్ర స్థానంలో నిలిచింది. వరుసగా ఏడోసారి ఇండోర్‌నగరం అత్యంత స్వచ్ఛనగరంగా నిలిచింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ఈ అవార్డులను పంపిణీచేసారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరి మరికొందరు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామ మందిర ప్రారంభానికి రానున్న అద్వానీ: విహెచ్‌పి



**న్యూఢిల్లీ, జనవరి 11:** అయొధ్య రామమందిర ప్రారంభ వేడుకకు బిజెపి కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీ హాజరవుతారని విహెచ్‌పి నేత అలోక్ కుమార్ వెల్లడించారు. అయోధ్య రామమందిర ఉద్యమానికి ఊపిరులూది ఉప్పెనలా మార్చిన ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీలు రామ మందిర కార్యక్రమానికి హాజరు కావడం లేదంటూ గతంలో వార్తలువచ్చాయి. "అద్వానీ, జోషీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వారిద్దరినీ రామాలయ ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావద్దని విజ్ఞప్తి చేశాం. మా వినతిని వారిద్దరూ అంగీకరించార్ను అని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ డిసెంబర్ 18న మీడియాకు వెల్లడించగా.. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో డిసెంబర్ 20న ఆలోచ్ కుమార్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అయోధ్య రామమందిరలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానాన్ని అందించారు. ప్రస్తుతం ఎల్‌కే అద్వానీకి 96 ఏళ్లు కాగా, జోషికి89 సంవత్సరాలు.

## విమానం తలుపు తీసుకుని కిందకి దూకిన వ్యక్తి

### షాక్‌కు గురైన సిబ్బంది, ప్రయాణికులు!

**టొరంటో, జనవరి 11:** గత కొన్ని నెలలుగా విమానాల్లో జరుగుతున్న ఘటనలు చిత్రవిచిత్రంగా ఉంటున్నాయి. విమానంలోని సిబ్బంది, ప్రయాణికులు ప్రవరిస్తున్న తీరు తీవ్ర వివాదాస్పదంగా మారుతోంది. ఇక మద్యం మత్తులో ప్రయాణికులు దాడులు చేయడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, వింతవింత ఘటనలకుదిగడం, విమాన సిబ్బందిపై దాడులకు దిగడం సంచలనంగా మారుతోంది. ఇక మరికొన్ని ఘటనల్లో ఎయిర్‌లైన్స్ సంస్థల తప్పులు, పొరపాట్లు బయటకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిగిన ఓ ఘటన అందరినీ షాక్‌కు గురి చేసింది. ఎందుకంటే విమానంలో నుంచి ఓ వ్యక్తి తలుపు తీసుకుని బయటికి దూకేశాడు. కెనడాలోని టొరంటో విమానాశ్రయంలో ఈ నెల 8వ తేదీన ఈ షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఎయిర్ కెనడాకు చెందిన బోయింగ్ 747 విమానం టొరంటో ఎయిర్‌పోర్ట్‌నుంచి దుబాయ్ ఎయిర్ పోర్ట్‌కు వెళ్లేందుకు సిద్ధంగా ఉంది. రన్‌వేపై ఉన్న విమానంలో ఓ ప్రయాణికుడు ఒక్కసారిగా క్యాబిన్ తలుపు తెరిచాడు. అది గమనించేలోపే అందులో నుంచి కిందకు దూకేశాడు. ఈ ఆకస్మిక ఘటనతో ఆ విమానంలోఉన్న ప్రయాణికులు, విమాన సిబ్బంది ఒక్కసారిగా షాక్‌అయ్యారు. అయితే విమానం రన్‌వేపై ఉన్నప్పుడు ఈఘటన జరగడంతో ఆ విమానంలోని ప్రయాణికులతో పాటు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. 20 అడుగుల ఎత్తు నుంచి ఆ ప్రయాణికుడు దూకడంతో తీవ్రంగా గాయపడినట్లు ఎయిర్ కెనడా అధికారులు తమ వెబ్‌సైట్‌లో తెలిపారు. అయితే ఆ వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు పేర్కొంది. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి ఎలా ఉందో ఎయిర్‌కెనడా వెల్లడించలేదు. అతడు ఎందుకు అలా ప్రవర్తించాడో అన్న విషయాన్ని తెలుసుకునేందుకు విచారణ జరుపుతున్నారు.

## ఈ ఆరు దేశాల పాస్‌పోర్టులు అత్యంత శక్తిమంతమైనవి


**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రపంచంలోనే 2024కి గానూ ఆరు దేశాల పాస్‌పోర్టులు అత్యంత శక్తి మంతమైనవిగా నిలిచాయి. వీటిలో ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్, జపాన్, సింగపూర్ ఉన్నాయి. 'హెన్లీ పాస్‌పోర్టు సూచి' నివేదికలో ఇవి తొలి స్థానంలో నిలిచాయి. 227 దేశాలతో కూడిన ఈ జాబితాలో భారత్ 80వ స్థానం దక్కించుకొంది. తొలి స్థానంలో నిలిచిన ఆరు దేశాల పాస్‌పోర్టులతో ఏకంగా 194 దేశాలకు ముందస్తు వీసా లేకుండానే ప్రయాణించొచ్చు. గత ఐదేళ్లుగా ఈ సూచీలో సింగపూర్, జపాన్ తొలిస్థానంలో నిలుస్తున్నాయి. ఈ సారి అదనంగా మరో నాలుగు దేశాలు వాటి సరసన చేరాయి. రెండో స్థానంలో ఉన్న దక్షిణ కొరియా, ఫిన్లాండ్, స్వీడన్ దేశాల పాస్‌పోర్టులతో 193 దేశాలకు సౌకర్యవంతంగా వెళ్లొచ్చు. ఆస్ట్రియా, డెన్మార్క్, ఐర్లాండ్, నెదర్లాండ్స్ పాస్‌పోర్టులు మూడో స్థానంలో ఉన్నాయి. వీటితో 192 దేశాలకు వెళ్లేందుకు ముందస్తు వీసా అవసరం లేదు. 191 దేశాలకు ప్రయాణించే సౌకర్యం ఉన్న యూకే పాస్‌పోర్టు నాలుగో స్థానం దక్కించుకుంది. తాజా సూచీలో 80వ స్థానంలో ఉన్న భారత పాస్‌పోర్టుతో 62 దేశాలకు ప్రయాణించొచ్చు. గతయేడాది 59 దేశాలు మాత్రమే ముందస్తువీసా లేకుండా మన పాస్‌పోర్టుతో ప్రయాణించేందుకు అనుమతించాయి. దీంతో 2023లో మన దేశం ఈ జాబితాలో 85వ స్థానంలో నిలిచింది. 'హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్' ప్రకారం 2006లో భారత్ 71వ స్థానంలో ఉండేది. ఈ సారి జాబితాలో అఫ్గానిస్థాన్ చివరి స్థానం (104)లో నిలిచింది. ఆ దేశ పాస్‌పోర్టుతో 28 దేశాలు మాత్రమే ఈ రకంగా అనుమతిస్తున్నాయి. దీని కంటే మూడు స్థానాలు మెరుగ్గా 101వ ర్యాంకులో పాక్ పాస్‌పోర్టు ఉంది. దశాబ్ద కాలంలో యుఎఇ పాస్‌పోర్టు 55 నుంచి 11వ స్థానానికి ఎగబాకింది. ఉక్రెయిన్, చైనా 21 స్థానాలు మెరుగు పర్చుకున్నాయి. చైనా తాజాగా 62, ఉక్రెయిన్ పాస్‌పోర్టు 32వ స్థానంలో నిలిచింది. రష్యా పదేళ్లలో 24 స్థానాలు ఎగబాకి ఈ సారి 51వ ర్యాంకుకు చేరింది. ఆ దేశ పాస్‌పోర్టుతో 119 దేశాలకు ముందస్తు వీసాలేకుండా వెళ్లొచ్చు.

## డిసెంబర్‌లో కరోనాతో 10 వేల మంది మృతి!

### వెల్లడించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్

**న్యూయార్క్, జనవరి 11:** కరోనా ఇన్ఫెక్షన్ కేసులు ప్రపంచవ్యాప్తంగా అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రత్యేకించి కరోనా జెఎన్1 వేరియంట్ కేసులు నమోదవుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. సింగపూర్, అమెరికాలో కరోనా వేవ్ అక్కడి ప్రజలను అందోళనకు గురిచేస్తోంది. భారత్‌లో గడిచిన 50 రోజుల్లో కరోనా కేసులు భారీ సంఖ్యలోనే పెరిగాయి. ఇటీవల క్రిస్మస్, న్యూ ఇయర్ సెలవుల్లో జనం జాగ్రత్తలు పాటించక పోవడం వల్ల ప్రపంచవ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ మరింతగా విస్తరించిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ తెలిపారు. గత డిసెంబర్‌లో కరోనా ఇన్‌ఫెక్షన్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 10వేల మంది మరణించారని పేర్కొన్నారు. 50 దేశాల నుంచి అందిన డేటా ప్రకారం ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల సంఖ్య కూడా 42 శాతం మేరకు పెరిగిందన్నారు. భారత్‌లో కూడా కరోనా ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతున్నాయని, ప్రతిరోజు సగటున 600 వరకు కొత్త కేసులు నమోదవుతున్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. కాగా గత 24 గంటల్లో దేశంలో కొత్తగా 514 కరోనా కేసులు నమోదయ్యాయి.

ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 3,422. దీనికి ముందు కొత్తగా 605 కరోనా కేసులు నమోదయ్యాయి. దేశంలో కరోనా కారణంగా రోజుకు సగటున అయిదుగురు మృత్యువాత పడుతున్నారని వివిధ నివేదికలు చెబుతున్నాయి.



## ఎక్స్‌పో శాట్ పనితీరు భేష్

**శ్రీహరికోట (తడ), జనవరి 11 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ నెల 1న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఎక్స్‌పోశాట్ ఉపగ్రహం అంతరిక్షంలో మెరుగైన పరిశోధన చేస్తున్నట్లు ఇస్రో బుధవారం ప్రకటించింది. క్యాసియోపియా, ఎ-సూపర్‌నోవా అవశేషాల పరిశీలనతో ఎక్స్‌పెట్ పేలోడ్ తనిఖీలు ప్రారంభించింది. ఎక్స్‌పెట్ యొక్క స్పెక్ట్రల్ మరియు టెంపోరల్ అధ్యయనాలు మృదువైన ఎక్స్ కిరణాలలో విశ్వ రహస్యాలను ఆవిష్కరిస్తున్నట్లు ఇందులో పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోశాట్ ఉపగ్రహంలోని ఎక్స్‌పెట్‌ని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో ఇస్రో అభివృద్ధి చేసింది. ఇదిలావుంటే ఈ ఏడాది ప్రారంభంలోనే ఇస్రో వరుస గఘన విజయాలు సాధిస్తోంది. పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్ ద్వారా ఎక్స్‌పో శాట్ ఉపగ్రహ ప్రయోగంతో పాటు ఆదిత్య ఎల్1ని సురక్షితమైన లాగ్రాంజ్ పాయింట్‌లో ప్రవేశపెట్టారు. ఈ నెలాఖరుకు జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్‌ను షార్ నుంచి ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి.



## ముషారఫ్‌కు మరణానంతరం మరణశిక్ష!

### గతంలో విధించిన శిక్షను ఖరారు చేసిన సుప్రీంకోర్టు

**ఇస్లామాబాద్, జనవరి 11:** పాకిస్థాన్ మాజీ సైనిక పాలకుడు పర్వేజ్ ముషారఫ్ ఇప్పటికే మరణించినా ఆయనకు గతంలో విధించిన మరణశిక్షను సుప్రీంకోర్టు ఖరారు చేసింది. రాజ్యాంగాన్ని సస్పెండ్ చేసి 2007 నవంబరు 3న పాక్‌లో అత్యయిక స్థితిని విధించినందుకు ముషారఫ్‌కు 2019 డిసెంబరులో ప్రత్యేక కోర్టు మరణశిక్ష విధించింది. అప్పటికే ముషారఫ్ దుబాయ్‌కి ప్రవాసం వెళ్లారు. ఆ తర్వాత ప్రత్యేక కోర్టు తీర్పును 2020 జనవరిలో లాహోర్ హైకోర్టు తిరస్కరించింది. అయితే పాక్ సుప్రీంకోర్టు ప్రత్యేక కోర్టు విధించిన మరణశిక్షను సమర్థించింది.

పాక్ చరిత్రలో ఒక సైనిక నియంత రాజ్యాంగాన్ని ఉల్లంఘించారంటూ మరణశిక్ష విధించడం ఇదే మొదటసారి. ముషారఫ్ దీర్ఘకాలిక అస్వస్థతతో 2023 ఫిబ్రవరి 5న మరణించారు.

## ఏకకాలంలో 32 చోట్ల ఎన్ఐఎ దాడులు

### లారెన్స్‌బిష్ణోయ్ లింకులు ధ్వసంచేస్తున్న దర్యాప్తుసంస్థ




**న్యూఢిల్లీ, జనవరి 11:** జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ మూడు రాష్ట్రాల్లోని 32 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులునిర్వహించింది. ఉగ్రలింకులున్న గ్యాంగ్‌స్టర్‌కేసుకు సంబంధించి ఈ దాడులు నిర్వహించింది. ఎన్ఐఎ ఈనెల 6వ తేదీ లారెన్స్ బిష్ణోయ్‌కి చెందిన ఆరు స్థిరాస్తులను జప్తుచేసిన సంగతి తెలిసిందే. ఉగ్రలింకులున్న గ్యాంగ్‌స్టర్లు, డ్రగ్ స్మగ్లర్ల మాఫియాను కూకటివేళ్లతో పెకలించేందుకువీలుగా ఎన్ఐఎ భారీ ఎత్తున సోదాలు నిర్వహిస్తోంది. ఢిల్లీ, హర్యానా, పంజాబ్‌ప్రాంతాల్లో 32 కేంద్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఏజెన్సీకి చెందిన అనేక బృందాలు ఈ దాడులు సోదాల్లో పాల్గొన్నాయి. వ్యవస్థీకృత నేరాలు, ఎంపికచేసిన ప్రముఖులను టార్గెట్ చేయడం, డ్రగ్ స్మగ్లింగ్‌తో నేరుగా సంబంధాలు ఏర్పరుచుకున్న ముఠాలపై ఎన్ఐఎ కన్నేసింది. ప్రత్యేకించి లారెన్స్ బిష్ణోయ్ ఉగ్రనేర సిండికేట్‌ను బ్రేక్‌చేస్తోంది. ఏకకాలంలో అనేక బృందాలు ఒక్క సారిగా దాడులునిర్వహించాయి. జజ్జర్; సోనిపట్ ప్రాంతాల్లోకూడా ఈసోదాలు జరిగినట్లు సమాచారం అందింది. హర్యానా, పంజాబ్ ఉత్తరప్రదేశ్ లలో ఈ గ్యాంగ్‌స్టర్‌కు చెందిన ఆస్తులు మొత్తం సీజ్‌చేసారు. ఈ ఆస్తులన్నీ కూడా ఉగ్రవాదం, నేరపూరిత చర్యలద్వారా మాత్రమే సంపాదించినవని, తీవ్రస్థాయి నేరాలుచేయడం వల్లనే ఈ ఆస్తులు కూడబెట్టుకోగలిగాడని తెలుస్తోంది. ఉగ్రగ్యాంగ్‌కు ఆశ్రయం కల్పిస్తున్న వికాస్‌సింగ్ పేరిట ఉన్నట్లు ఎన్ఐఎ గుర్తించింది. పంజాబ్‌లోని ఫాజిల్కాలో కూడా మరో రెండు స్థిరాస్తులను గుర్తించారు. నిందితుడు దలీప్‌కుమార్ అలియాస్ భోలా అలియాస్ దలీప్ బిష్ణోయ్‌కి చెందినవిగా గుర్తించారు. అలాగే ఒక ఫార్చ్యూనర్ కారును కూడా స్వాధీనంచేసుకున్నారు.

జోగిందర్‌సింగ్ అనే వ్యక్తిపేరిట ఈ కారు ఉంది. వికాస్‌సింగ్ లారెన్స్ బిష్ణోయ్‌గానయంగ్‌కు పని చేస్తున్నట్లు ఎన్ఐఎ అనుమానించింది. రాకెట్ ప్రొఫెల్డ్ గ్రేనేడ్ దాడిలో ఈతని హస్తం ఉన్నట్లు తేలింది. గ్యాంగ్‌స్టర్ కాలారాణా తండ్రి జోగిందర్ సింగ్ గాంగ్‌సభ్యులకు తన వాహనంలో ఆయుధాలు, ఆయుధ సామగ్రి తీసుకెళ్లేందుకు సహకరించేవాడు. దలీప్‌కుమార్‌కు ఒక షెల్టర్, ఒక గోదాము ఉంది. వీటిలోనే ఆయుధాలను భద్రపరుచుకునేవారు. అలాగే ఉగ్ర గ్యాంగ్‌కు స్థావరంగా కూడా ఉపయోగపడేది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పరిధిలో వీరందరిపైనా కేసులు నమోదయ్యాయి.

ఈ సిండికేట్ అనేక తీవ్రస్థాయి నేరాల్లో పాల్గొన్నట్లుఎన్ఐఎ వాదిస్తోంది. పంజాబ్ సింగర్ మూసేవాలా, ఆధ్యాత్మిక నాయకులు పర్‌దీప్‌కుమార్ వంటివారి హత్యల్లో వీరి ప్రమేయం ఉంది. విదేశాలనుంచి స్కెచ్‌వేసి భారత్‌లో అమలుచేస్తున్నట్లు గుర్తించారు. పాకిస్థాన్, కెనడాల్లో ఆశ్రయం పొందుతూ భారత్‌లోని గ్యాంగ్ ద్వారా నేరాలు చేయిస్తున్నట్లు చెపుతున్నారు. ఉగ్రలింకులు, గ్యాంగ్‌స్టర్లను ఏరివేత ఒక పక్క మరోపక్క వారి స్థిరచరాస్తులను అటాచ్‌చేయడం కూడా ఎన్ఐఎ చేపట్టింది. దీనివల్ల వారిని ముందు ఏకాకులుగా మార్చడంద్వారా వారి నెట్‌వర్క్‌ను సులువుగా పట్టుకోవచ్చని తెలుస్తోంది.

## 'జమిలి ఎన్నికలతో ఏకీభవించడం లేదు!

### కోవింద్ కమిటీకి దీదీ లేఖ



**కోల్‌కతా,జనవరి 11:** ఒకే దేశం-ఒకే ఎన్నికతో ఏకభవించడం లేదని పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు.జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఈ మేరకు లేఖ రాశారు.ఈ తరహా విధానం భారత రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వాన్ని అనుమతించే వ్యవస్థగా మారుతుందన్నారు. 'నేను నిరంకుశత్వానికి వ్యతిరేకం. అందుకే జమిలి ఎన్నికలకూ దూర్గం అని మమతా పేర్కొన్నారు. జమిలి ఎన్నికల విషయంలో మీ సూత్రీకణ, ప్రతిపాదనలతో విభేదిస్తున్నాం. ఈ కాన్సెప్ట్ స్పష్టంగా లేదు. భారత రాజ్యాంగం 'ఒకే దేశం-ఒకే ప్రభుత్వం'అనే భాషను అనుసరించడం లేదు. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కారణాల వల్ల తమ ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేయక పోవచ్చు. గత 50 ఏళ్లలో లోక్‌సభ అనేకసార్లు ముందస్తుగా రద్దయింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఎన్నికలు నిర్వహించడమే మార్గం. కేవలం ఏకకాలంలో ఎన్నికల కోసమే ముందస్తుగా రద్దయింది.ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఎన్నికలు నిర్వహించడమే మార్గం. కేవలం ఏకకాలంలో ఎన్నికల కోసమే ముందుస్తుకు వెళాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఒత్తిడి చేయరాదు. ఇలా చేస్తే ఐదేళ్ల పాలన విషయంలో ఓటర్ల విశ్వాసాన్ని ప్రాథమికంగా ఉల్లంగించడమే అవుతుంది అని మమతా పేర్కొన్నారు.

'ఒకే దేశం -ఒకే ఎన్నికలకోసం గతేడాది సెప్టెంబర్‌లో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో అత్యున్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. అప్పటి నుంచి రెండు సార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల ఆరు జాతీయ జాతీయ, 33 ప్రాంతీయ పార్టీ నుంచి అభిప్రాయలు కోరింది. జమిలి ఎన్నికలపై న్యాయకమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది. ప్రజల నుంచి సలహాలు సూచనలు ఆహ్వానించింది.ఇప్పటి వరకు 5వేలకు పైగా ఈ మెయిళ్లు వచ్చినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

## ముంబయి-అహ్మదాబాద్ మార్గంలో 270 కి.మీ. పనులు పూర్తి

### బుల్లెట్ ట్రైన్‌పై రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



**ముంబయి: జనవరి 11:** బుల్లెట్ రైలుకు సంబంధించిన ప్రాజెక్టుపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ కీలక విషయాలు వెల్లడించారు. ముంబయి-అహ్మదాబాద్ మార్గంలో 508 కి.మీ. లకు గాను 270 కి.మీ. మేర పనులు పూర్తయ్యాయని చెప్పారు. పనులు సకాలంలోనే జరుగుతున్నాయన్నారు. ముంబయి-థానే మధ్య సముద్ర గర్భంలో టన్నెల్ పనులు సైతం ప్రారంభమయ్యాయని చెప్పారు. ఇదే మార్గంలో ఎనిమిది నదులపై వంతెన పనులను సైతం శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రెండు రెండు వంతెనల పనులు పూర్తయ్యాయన్నారు. సబర్మతి టెర్మినల్ స్టేషన్ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. అయోధ్య రామ మందిరం ప్రారంభం నేపథ్యంలో అయోధ్య ధామ్ స్టేషన్ సామర్థ్యం పెంపుపై సైతం రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ స్పందించారు.

అయోధ్యలో ఐదు స్టేషన్లు ఉన్నాయని, వాటన్నిటి సామర్థ్యాన్ని పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. లక్నో నుంచి వచ్చే రైల్వే లైన్లను డబ్లింగ్ చేసే పనులు కొనసాగుతున్నాయన్నారు. దాంతో పాటు వారణాసి వెళ్లే లైన్లను సైతం రెట్టింపు చేస్తామన్నారు. ప్రయాగ్‌రాజ్, గోరఖ్‌పూర్ నుంచి వచ్చే లైన్లు సైతం పొడిగిస్తున్నట్లు చెప్పారు. ముంబయి-అహ్మదాబాద్ రైల్ కారిడార్ కోసం గుజరాత్, మహారాష్ట్ర, దాద్రానగర్ హావేలీల్లో వంద శాతం భూసేకరణపనులను పూర్తిచేసినట్లు హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఎస్ఆర్‌సిఎల్) సోమవారం తెలిపింది. ప్రాజెక్టుకు అవసరమైన మొత్తం 1389.49 హెక్టార్ల భూమిని సేకరించినట్లు కేంద్రమంత్రి తెలిపారు. ముంబయి-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలుమార్గాన్ని నిర్మిస్తున్నారు.

జపాన్ షింకన్‌సెన్ టెక్నాలజీని ఉపయోగించి హై-స్పీడ్ రైలు మార్గాన్ని కేంద్రం నిర్మిస్తున్నది. రూ. 88 వేల కోట్ల సాఫ్ట్ లోన్‌తో జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ ఏజెన్సీ (జెఐసిఎ) ఈ ప్రాజెక్టుకు నిధులు సమకూరుస్తుంది. రూ. 1.10 లక్షల కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టును 2022 నాటికి పూర్తి చేయాలని భావించినప్పటికీ భూసేకరణలో అడ్డంకులు ఎదురయ్యాయి. 2026 నాటికి దక్షిణ గుజరాత్‌లోని సూరత్, బిలిమోరా మధ్య మొదటి దశ బుల్లెట్ రైలును నడపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నది.





## ఎమ్మెల్యే బాబూరావుకు వైసిపి శ్రేణుల సత్కారం

నక్కపల్లి, జనవరి 11, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాజ్యసభకు ఎంపికైన ప్రస్తుత శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు క్యాంప్ కార్యాలయం వద్ద బాబూరావును కలసి సత్కరించారు. ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు క్యాంప్ కార్యాలయం వద్ద బాబూరావును కలిసి సత్కరించారు. ఇదిలా ఉండగా మా కార్యకర్తలు అదృష్టవంతులు అంటూ సంబరాలు జరుపుకున్నారు. వైకాపా నాయ కులు శ్రీపతి రాజుతో పాటు పోలిశెట్టి పెద్ద ఈశ్వరరావు, లొడగల చంద్రరావు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, సూరకాసుల గోవిందు, గొర్ల నాగ అప్పలరాజు, అల్లురమణ, పినపాత్రుని గణేష్ ఉన్నారు.

## తంగేళ్ల కృష్ణని పరామర్శించిన వైసిపి నేతలు



నక్కపల్లి, జనవరి 11, ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్న నెల్లిపూడి ఎంపీటీసీ తంగేళ్ల కృష్ణను వైకాపా జిల్లా యూత్ నాయకులు సూరకాసుల గోవిందుతోపాటు కురందాసు నానాజీ ఆయన స్వగృహానికి గురువారం వెళ్లి పరామర్శించారు.

## జనసేన మండలశాఖ అధ్యక్షుడిగా పప్పల శివ

నక్కపల్లి, జనవరి 11, ప్రభాతవార్త



జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడిగా పప్పల శివను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం మధ్యాహ్నం తిమ్మాపురం గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త పప్పల శివకు ఈ మేరకు ఉత్తర్వులు అందడంతో జనసైనికులు ఆనందం వ్యక్తం చేశారు. అధిష్టానం తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. గ్రామాలలో గ్రామ శాఖ ఏర్పాటు చేయడంతో పాటు పార్టీ విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. తనను గుర్తించి బాధ్యత గల పదవిలో నియమించిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను, జిల్లా సమన్వయకర్త పంచకర్త రమేష్‌బాబుకు, నియోజకవర్గ బాధ్యులు గెద్దం బుజ్జికి, సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌పి ఫారమ్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఆరిలోవ, జనవరి 11, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు పరిధిలోగల ఆరిలోవలో ఉన్న జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమతి (ఎన్‌హెచ్‌ఆర్‌పి) ఆఫీసు నందు మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఎన్‌హెచ్‌ఆర్‌పి చైర్మన్ రామచంద్రనాయుడు హాజరై ఆయన చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయనతో జాతీయ ఎస్సీ,ఎస్టీ సెల్ ఇంచార్జ్ పారిపిల్లి రామా రావు, వైస్ చైర్మన్ మురళి, జిల్లా కార్యదర్శి దిపాటి అజయ్‌రాజు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య, వైద్యం, నీరు మా పార్టీ లక్ష్యం

**- జనవాహిని పార్టీ జాతీయ అధ్యక్షుడు డిఎస్ఎన్ ప్రసాద్‌బాబు**



ఆరిలోవ, జనవరి 11, ప్రభాతవార్త

ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, నీరు అందిం చడమే మా పార్టీ పూర్తి అజెండా అని జనవాహిని పార్టీ జాతీయ అధ్యక్షులు డి.ఎస్.ఎన్ ప్రసాద్‌బాబు అన్నారు. ఈ మేరకు గురువారం ఆరిలోవ ఎన్‌హెచ్‌ఆర్‌పి ఆఫీసు నందు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ప్రసాద్ బాబు మాట్లాడుతూ జనవాహిని పార్టీ సామాన్యుల కోసం పెట్టిన పార్టీ అని, 2015లో పార్టీ ఆవిర్భావం అయినప్పటి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. నీతి నిజాయితీ కట్టుబడి అర్హతగల వారికే పార్టీలో చోటు ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మురళి, కాకినాడ జిల్లా అధ్యక్షులుగా టి. తిరుమూర్తులు, బాపట్ల జిల్లా అధ్యక్షులుగా ఆర్. గోపినాథ్, గాజువాక అసెంబ్లీ అధ్యక్షులుగా జి, రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చిట్టిబాబు, ఉపాధ్యక్షులుగా నర్సింగ్‌రావు, సంయుక్త కార్యదర్శిగా చంద్రశేఖర్‌ను పార్టీ కండువా కప్పి నియమించారు.

## భారతి స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

ఆరిలోవ, జనవరి 11, ప్రభాతవార్త



ఆరిలోవ సెక్టర్ -2 ప్రాంతంలో ఉన్న భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్కూల్ అధినేత ఎంవీ రావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. స్కూల్ ఆవరణలో ఎటు చూసినా చిన్నారుల సందడే కనిపించింది. పండుగ కళ ఉట్టిపడేలా విద్యార్థులు నిర్వహించిన గంగిరెద్దుల ఆటపా టలు, గొబ్బెమ్మలు, చెరుకు పంట ఇంటికి తీసుకురావడం, హరిదాసు కీర్తనలు, పట్టు పరికిణీలతో విద్యార్థినిలు, పంచికట్టుతో చిన్నారులు ముచ్చట్లు అందరినీ ఆకర్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు ఎంతో ఉత్సహంగా పాల్గొని సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.

## విశాఖ వేదికగా అంతర్జాతీయ టెస్టు క్రికెట్ మ్యాచ్

**నిర్వహణకు పక్కా ఏర్పాట్లు - ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి**




విశాఖసిటీ, జనవరి 11 ప్రభాతవార్త

విశాఖ వేదికగా ఫిబ్రవరి 2 నుంచి 6వ తేదీ వరకు భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య 2వ అంతర్జాతీయ టెస్టు మ్యాచ్ విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోయేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి వెల్లడించారు. పీఎంపాలెంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసిఏ- వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో గురువారం మ్యాచ్‌తొలి నిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాధ్ , జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున, సిటీ పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ ,డీసీపీ శ్రీనివాసరావు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్, ఏసీఏ సీఈవో డాక్టర్ ఎం.వి.శివారెడ్డి ,సీఎఫ్‌వో ఎం.నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ మ్యాచ్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న క్లబ్ ప్లేయర్స్ కేవలం రూ.250లకు ఐదు రోజుల మ్యాచ్‌ను తిలకించేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా రెండు వేల మంది విద్యార్థులకు ఉచితంగా మ్యాచ్‌చూసే అవకాశం కల్పిస్తామన్నారు. అయితే విద్యార్థులు తమ యాజమాన్యాలు జారీ చేసిన ఐడీ కార్డులను తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుందని తెలిపారు. కలెక్టర్ ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ మ్యాచ్ కోసం అవసరమైతే అదనంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మ్యాచ్ జరిగే ఐదు రోజుల పాటు స్టేడియంతో పాటు చుట్టుపక్కల నిరంతరం విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు కమిషనర్ ఎ.రవిశంకర్ మాట్లాడుతూ విదేశాల నుంచి వచ్చే క్రీడాకారులకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. స్టేడియాం చుట్టు పక్కల పార్కింగ్ ఏరియాల్లో ట్రాఫిక్ ఇబ్బందులేకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



## ఈవిఎంలపై అవగాహన

రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల మారుమూల గిరిజన గ్రామాల్లో ఇవియంలు ద్వారా ఓటు వేసే పద్ధతిపై తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి ఆద్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొమరాపురం, వాతంగి, ఒగిపాలెం, లోదొడ్డి గ్రామాల్లో ఈకార్యక్రమాలు సాగాయి. త్రతీ ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని శాంతకుమారి అన్నారు. డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ, త్రినాద్, విఆర్వోలు, బియల్‌ఓలు పాల్గొన్నారు.

## సామాజిక సమతా సంకల్పంలో అంబేద్కర్ ఛాయచిత్ర ప్రదర్శన

అనకాపల్లి, జనవరి 11, ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలందరికీ ఆదర్శనీయుడని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి శ్లాఘించారు. సామాజిక సమతా సంకల్ప కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్రపై స్థానిక ఎంపీడీవో మందిరంలో గురువారం ఫోటో ఎగ్జిబిసన్ ఏర్పాటు చేసిన ఈ ఛాయ చిత్రాల ప్రదర్శనను జిల్లాకలెక్టర్ ప్రారంభించారు. అంబేద్కర్ జననం బాల్యం విద్యాభ్యాసం వివాహం రాజ్యాంగ రచన, వివిధ ఘట్టలను సంబంధించిన ఛాయచిత్రాలను ప్రదర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 19న విజయవాడ లో 125అడుగుల విగ్రహం అంబేద్కర్ సేవలకు ప్రతిరూపంగా నిర్మించిన స్మృతి వనాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈనెల 9నుంచి 12వ తేదాఈ వరకు గ్రామసచివాలయం మండలం, జిల్లా స్థాయిల్లో జన్ భాగిదరి కార్యక్రమం కింద అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత విశేషాలపై అవగాహన పెంపొందిస్తూ వివిధ పోటీలు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రతి గ్రామ సచివాలయం స్థాయిలోని అంబేద్కర్ విగ్రహాలను శుభ్రం చేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా అంబేద్కర్ జీవిత ఘట్టాలకు సంబంధించిన ఛాయచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ డి వారాహా సత్యవతి గ్రామ పెద్దలు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కర్మాగారానికి గనులు కేటాయించాలని విజ్ఞప్తి



గాజువాక, జనవరి 11, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంటు విజయనగరం జిల్లాలో గర్భం మాంగనీస్ గనులు, సారిపల్లి ఇసుక గనులను కేటాయించాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు గురువారం విశాఖ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. గాజువాక వచ్చిన కలెక్టర్ మల్లికార్జునకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ గనుల లీజును పొడిగించకపోవడంతో స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి వ్యయం బాగా పెరిగి నష్టాలను ఎదుర్కోవలసి వస్తుందని పేర్కొన్నారు. వినతిపత్రాన్ని అందించిన వారిలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు మస్తానప్ప, విల్లా రామ్మోహన్, తదితరులు ఉన్నారు.

## 2047 కల్లా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలి

గాజువాక, జనవరి 11, ప్రభాతవార్త



వికసిత భారత్ లక్ష్యంగా 2047కు భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా తయారు కావాలని అందుకు యువత సంసిద్ధులు కావాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వాలు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని అన్నారు. ఉద్యోగి జీతం వల్లే ఒక కుటుంబం పేదరికం నుంచి బయట పడుతుందని ఆమె అన్నారు. యువత అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని, సంపూర్ణ డిజిటల్ అక్షరాస్యతకు కృషి చేయాలని అన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో విసిత భారత్‌పై జరిగిన వక్తృత్వ పోటీలో ద్వితీయ స్థానాన్ని పొందిన సెయింట్ ఆన్స్ కళాశాల వాలంటీర్ దివ్యశ్రీని అభినందించారు. మధ్యాహ్నం జరిగిన యువజన సదస్సులో సావిత్రీబాయి పూలే అవార్డు గ్రహీత కుమారి పి.సునీతను సత్కరించారు. జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయ దేవి, జాతీయ సేవా పథక వాలంటీర్లు, పి.సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

## అర్చక పురోహితుల ఆత్మీయ కలయిక

**- ముఖ్యఅతిథిగా కంచర్ల అచ్యుతరావు హాజరు**



ఆరిలోవ, జనవరి 11, ప్రభాతవార్త

మార్గశిర మాసం పురస్కరించుకొని బాలభాను అర్చక మరియు పురోహిత సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మణ కుటుంబాలతో వన మహోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉపకార్ అధినేత కంచర్ల అచ్యుతరావు హాజరయ్యారు. సంఘం కార్యవర్గ సభ్యులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన చేతుల మీదుగా దీప ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జోష్యుల కామేశ్వర శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణులు పురోగాభివృద్ధే మా లక్ష్యం.. బాల భాను అర్చక మరియు పురోహిత సంఘం అని సంఘం కార్యవర్గ సభ్యులు మరియు సంఘంలో సభ్యులు అందరి సహాయ సహకారాలతో వార్షికోత్సవం, వన మహూత్సవం, ఉగాదికి పంచాంగం వితరణ, క్రీడ మహూత్సవ వంటి కార్యక్రమాలు ప్రతీ సంవత్సవం నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు ప్రతిభా వంతులకు సంఘం తరుపున ప్రశాంస పత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విన్నెర్స్‌కు మరియు రన్నెర్స్‌కు కంచర్ల అచ్యుతరావు చేతుల మీదుగా ట్రోపీలు అందజేశారు. ఆయనకు సంఘం కార్యవర్గ సభ్యులు శాలువా కప్పి మెమెంటో ఇచ్చి వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

## జనసేన మండలశాఖ అధ్యక్షుడిగా వెలగా సుధాకర్

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త



జనసేన పార్టీ నక్కపల్లి మండల శాఖ అధ్యక్షుడిగా చిన్న దొడ్డిగల్లు గ్రామానికి చెందిన వెలగ సుధాకర్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. చిన్నదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త వెలగా సుధాకర్‌కు ఈ మేరకు ఉత్తర్వులు అందడంతో జనసైనికులు ఆనందం వ్యక్తం చేశారు. అధిష్టానం తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. గ్రామాలలో గ్రామ శాఖల ఏర్పాటు చేయడంతో పాటు, పార్టీ విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. తనను గుర్తించిన బాధ్యత గల పదవిలో నియమించిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాన్‌కు పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, జిల్లా సమన్వయకర్త పంచకర్త రమేష్ బాబుకు, నియోజకవర్గ బాధ్యులు గెద్దం బుజ్జికి సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 'ఆత్మ చిత్రం' పుస్తకావిష్కరణ

**-ముఖ్య అతిథిగా సిపి ఎ.రవిశంకర్**

జగదాంబ, జనవరి 11, ప్రభాతవార్త



శ్రీవిశ్వకళ్యాణభారతి సేవా సంఘం ఆధ్వర్యంలో పోలీస్ ఉన్నతాధికారి కిలాడి సత్యనారాయణ రచించిన 'ఆత్మచిత్రం' పుస్తకావిష్కరణ కార్య క్రమం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిధిగా నగర పోలీస్‌కమిషనర్ ఎ.రవిశంకర్ అయ్యన్నార్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఉన్నతాధికారిగా విధులు నిర్వహిస్తు జ్ఞానపీట్ అవార్డు గ్రహీత డాక్టర్ కేదార్నాథ్ సింగ్ కవిత్వాన్ని అనువదించి ఆత్మచిత్రం అనే పుస్తకాన్ని కిలాడి సత్యనారాయణ రూపొందించడం అభినందనీయమన్నారు. ఇటు పోలీస్ శాఖ అధికారిగా, అటు కవిగా సమాజానికి ఉపయోగపడే సాహిత్యంతో కవితలతో పుస్తకాలను సమాజానికి అందిస్తున్న రచయిత కె.సత్యనారాయణను అభినందించారు. రచయిత కె.సత్యనారాయణ మాట్లాడుతూ ఎందరో కవులతో సంభాషణలు జరిపి సాహిత్యం పైన చక్కని అవగాహన పెంచుకుని అమ్మవారి అనుగ్రహం తోను తల్లితండ్రుల దీవెనలతో పుస్తకాలను రూపొందించగలుగుతున్నామన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, నగరానికి చెందిన పలువురు సాహితీవేత్తలు, ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య అంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## ఆడుదాం ఆంధ్రా ఒక సువర్ణ అవకాశం : ఎంపిపి



రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త

క్రీడాకారుల్లో క్రీడాప్రతిభను వెలుగులోకి తేవడానికి ఆడుదాం ఆంధ్ర ఒక సువర్ణ అవకాశంగా ఉపయోగ పడిందని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు.నశుక్రవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆడుదాం ఆంధ్ర పోటీల్లో మండలస్థాయి ప్రతిభ చాటిన వారికి బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమం యంపిపి వెంకటలక్ష్మి అధ్యక్షతన యంపిడిఓ విజయ రంగారావు ఆధ్వర్యంలో జరిగింది. వాలీబాల్ విన్నర్‌గా జెడ్డంగి, రన్నర్‌గా వంచంగి, షటిల్‌లో విన్నర్‌గా చెరుకుంపాలెం, రన్నర్‌గా అమీనాబాద్, షటిల్ మహిళా విభాగంలో విన్నర్‌గా జెడ్డంగి, రన్నర్‌గా గడుఓకుర్తి, కబాడీలో (మేల్) విన్నర్‌గా రాజవొమ్మంగి..2, రన్నర్‌గా అమీనాబాద్ గెలుపొందారు. క్రికెట్ పోటీలు అమీనాబాద్, రాజవొమ్మంగి..1 మద్య పోటీ శుక్రవారం జరగాల్సి ఉంది.విజేతలకు బహుమతులను యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు బహుమతులను అందించారు. కార్యక్రమంలోయంపిడిఓ విజయరంగారావు, యంపిపి వెంకటలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు,సర్పంచులు కె.మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, మండల వైసిపి ఉపాధ్యక్షులు కనిగిరి దుర్గాప్రసాద్, యంఒటి చెక్కా రమేష్, సచివాలయ ఉద్యోగులు, క్రీడాకారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## 'ఆడుదాం..ఆంధ్రా'తో రూ,100 కోట్లు వృథా!

**- సమాజ సేవకుడు అర్జున్‌రెడ్డి ధ్వజం**

కొయ్యూరు, జనవరి11, ప్రభాతవార్త



'ఓ వైపు రోమ్‌నగరం తగలబడిపోతుంటే ..మరోవైపు రాజు తనకు ఏమీపట్టనట్టుగా ఫిడేల్ వాయించినట్టు'గా రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు అన్నివర్గాలవారు తమ వేతనాల కోసం ఆందోళనలు చేస్తుంటే, సిఎం జగన్ మాత్రం తనకు ఏమీపట్టనట్టు 'ఆడుదాం.. ఆంధ్రా'కార్యక్రమానికి రూ.100 కోట్లు బడ్జెట్ కేటాయించడం విడ్డూరంగా ఉందని, అయితే ఈ నిధులు కూడా వృథా అవుతుండటం మరింత విడ్డూరంగా ఉందని సామాజిక సేవకుడు అర్జున్‌రెడ్డి ఎద్దేవా చేసారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో పంచాయితీ స్థాయి తరువాత గత రెండురోజులుగా మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని, ఈ పోటీలు నిర్వహిస్తున్నచోట తాగునీటి సౌకర్యం తప్పా ఇతర సౌకర్యాలులేవని, భోజన వసతి అరకొరగా ఉండటంతో క్రీడాకారులంతా ఆకలితో గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పంచాయితీ స్థాయిలోని విజేతలకు ఎటువంటి ప్రోత్సాహకాలు లేవని, వారంతా తమ సొంత ఖర్చులతో మండల స్థాయి పోటీలకు రావడం జరుగుతుందన్నారు. మరి రూ.100 కోట్లు నిధులు ఏమైనట్టని? రానున్న ఎన్నికలకు దాచినట్టా? అని ఆయన ప్రశ్నించారు. ఆడుదాం.. ఆంధ్రా' కేవలం పొలిటికల్ స్టంట్ మాత్ర మేనని, దీనిని క్రీడాకారులంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారన్నారు. క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీకాశ్యప్ జూనియర్ కళాశాల వీడ్కోలు దినోత్సవం

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త



మదినిండా అధ్యయన ఫలాలు కళ్ళల్లో పసిడి కాంతులు ఆచార్య ఆశీర్వాదాలతో అపురూప ఘట్టానికి వేదుకైనది శ్రీ క్యాశ్యప్ జూనియర్ కళాశాల 2022-24 బ్యాచ్ ఇంటర్ విద్యార్థులు వీడ్కోలు వేడుకలను అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు హేమంత్ కల్పన వేడుకను ఆరంభించగా కళాశాల కరస్పాండెంట్ టి ఆర్ యస్ వర్మ, డైరెక్టర్ ఎస్ నారాయణమూర్తి , జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి తస్యనారాయణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యల్ జ్యోత్స్నరెడ్డి వేదిక వద్ద జ్యోతిని వెలిగించారు. కరస్పాండెంట్ టిఆర్ఎస్ వర్మ మాట్లాడుతూ అత్యుత్తమ అధ్యాపకులు, మౌళిక వసతులు ఉన్నందున విద్యార్థుల భవిష్యత్తును అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామన్నారు. విద్యార్థులు కళాశాలలో అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని , భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ తల్లిదండ్రులకు , చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. అనంతరం కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు నాటకాలు, జానపద నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని ఆనందోత్సాహాల నడుమ ఘనంగా వీడ్కోలు దినోత్సవం జరుపుకున్నారు.

## లీడ్ ఛాంపియన్ విజేతల వెల్లడి

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

భారతదేశంలోని అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్, జనవరి 7వ తేదీన బెంగళూరులో జరిగిన గ్రాండ్ ఫినాలే ఈవెంట్‌లో లీడ్ ఛాపింయన్ షిప్ విజేతలను ప్రకటించింది. కమ్యూనికేషన్ క్రిటికల్ థింకింగ్ సహకారం వంటి 21వ శతాబ్దానికి అవసరమైన నైపుణ్యాల నుంచి విద్యార్థులకు వారినైపుణ్యాలను ప్రదర్శించడానికి, జీవితంలో విజయం సాధించడానికి అవసరమైన విశ్వాసాన్ని పెంపొందించడానికి అవకాశాన్ని అందిస్తూ లీడ్ ఈ పోటీలను నిర్వహించింది భారతదేశంలోని 3వేల కంటే ఎక్కువ లీడ్ అధారిత పాఠశాలల నుంచి కంటే ఎక్కువ లీడ్ ఆధారిత పాఠశాలల నుంచి 1.2మిలియన్ల విద్యార్థులకు అందిస్తున్న ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి వేదిక లీడ్ ఛాంపియన్‌షిప్స్ నిలిచింది. లీడ్ ఛాంపియన్‌షిప్‌లు 2023లో విశాఖలో ని భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి ఎల్ ధ్రువిక ఆర్యనా ఇంగ్లీష్ ఛాంపియన్స్ జూనియర్ విభాగంలో విజయవాడ ప్యూర్‌పాత్ హైస్కూల్ కి చెందిన విద్యార్థులు విజేతలుగా ప్రకటించబడ్డారు.

## కేఎఫ్‌సిఐ ఇండియా అన్ని కొత్త లంచ్ స్పెషల్స్‌కు ధన్యవాదాలు

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

నాకు నేటి మధ్యాహ్నం భోజనంలో ఏదైనా ఆసక్తికరంగా ఉండేది కావాలి వంటి అలోచన ఉంటే మీ చేతులు పైకెత్తండి లేదా నేను కొంతసేపటి అనంతరం భోజనం చేస్తాను. నాపని పూర్తి కావడానికి చాలా సమయం ఉంది లేదా లేదా అరరే ఈ రోజు లంచ్‌లోనూ సేమ్ అదే భోజనం మధ్యాహ్నం భోజనాల వేళ సమీపిస్తున్న కొదద్దీ మీ మనసస్సులో ఇటువంటి ఆలోచనలు వస్తుంటాయి. వివిధ రకాల ఎంపికలతో కేఎఫ్‌సి కేఎఫ్‌సీ లంచ్ స్పెషల్ కు కృతజ్ఞతలు తెలుపుతూ లంచ్ విషయంలో ఇక రాజీ పడాల్సిన పని లేదు అన్ని కేఎఫ్‌సి రెస్టారెంట్‌లలో ఉదయం 11నుంచి సాయంత్రం 4గంటల మధ్య డైన్ ఇన్ టేఖ్‌అవేతో మీ భోజనాన్ని ఆస్వాదించండి లేదా కేఎఫ్‌సి యాప్, వెబ్‌సైట్ హెచ్‌టిపిఎస్://ఆన్‌లైన్.కెఎఫ్‌సి.కో.ఇన్/) ద్వారా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయండి. రూ.149తో ప్రారంభమైన లంచ్‌టైమ్ కోసం సిద్ధంగా ఉండండి.వినియోగదారులు వివిధ రకాల వెజ్ , నాన్‌వెజ్ ఎంపికల నుంచి కావలసినవి ఎంచుకునేందుకు అవకాశం ఉండడంతో కాబట్టి ప్రతి ఒక్కరికి ఏదో ఒకటి ఉంటుంది.

## రెడ్‌మినోట్ 13 సిరీస్ సూపర్ పవర్డ్ విడుదల

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

తన ప్రీమియం ఆఫర్‌తో స్మార్ట్‌ఫోన్ రంగాన్ని మళ్లీ పునర్నిర్వచిస్తూ గ్లోబల్ టెక్నాలజీ బ్రాండ్ షవోమి భారతీయ మార్కెట్లో రెడ్‌మి నోట్ 13 సరీస్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది రెడ్‌మి నోట్ సిరీష్‌లో నిరంతరం సరిహద్దులను ఏర్పాటు చేసే వారసత్వాన్ని పెంపొందిస్తూ రెడ్‌మీ నోట్ 13ప్రోప్లస్ 5జి, రెడ్‌మీ నోట్ 13ప్రోప్లస్ 5జి స్మార్ట్‌పోన్ సామర్థ్యాలను పెంచుకోవాలనుకునే వారి కోసం లీనయమ్యేలా చేసే డిస్‌ప్లే ఫ్లాగ్ షిప్ లెవల్ ఫీచర్లను అందిస్తుండగా ఇది ఇప్పటివరకు అత్యంత పల్చని నిలువనుంది. 5జి, 8జిబిప్లస్ 256జిబి వేరెంచట్‌కు రూ. 29,999 12జిబి 256జిబి మోడల్స్ కు 31,999 అందుబాటులో ఉన్న ఆఫర్‌లతో సమా సమర్థవంతమైన ధరతో అందిస్తోంది. ఈ ఆఫర్‌లు ఎంఐస్టూడియో, అధీకృత రిటైల్ భాగస్వాముల వద్ద అందుబాటులో ఉంటాయి. ఈ ఆఫర్‌లు ఎంఐ కాం, ఫ్లిప్‌కార్డు.కామ్.ఎంఐహోమ్, ఎంఐ స్టూడియో అధీకృత రిటైల్ భాగస్వాముల వద్ద అందుబాటులో ఉంటాయి.

## సెబీ వద్ద డిఆర్‌హెచ్‌పి దరఖాస్తు చేసిన ఇ-కామర్స్

జగదాంబ, జనవరి 11, ప్రభాతవార్త

లావాదేవీ ప్రాసెసిగ్ ఏయర్‌లో, మార్చి 31, 2022తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఆదాయ పరంగా భారతదేశం యొక్క అతిపెద్ద ఇ-కామర్‌స ఎనేబుల్‌మెంట్ సాఫ్ట్‌వేర్ యాజ్ ఎ సర్వీస్ (సాస్) ఫ్లాల్‌పారమ్ యూనికామర్‌స ఈ సొల్యూషన్స్ లిఇటెడ్, ఐపిఒ కోసం మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఫ్ ఇండియా(సెబీ) వద్ద తమ గ్రాఇఫ్ట్ రెడ్ హెర్రింగ్ ఏఆస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి)ని దాఖలు చేసింది.2022 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలోనిఈ విభాగంలోని మొదటిఐదు సంస్థలలో యూనికామర్‌స మాత్రమే లాభదాయకమైన కంపెనీ మూలం రెడ్‌సీర్‌నివేదిక.2012లో స్థాపించబడిన యూనికామర్స్ ఎఫ్‌వై 21 నుండి పిఎటి-జాపిటవ్‌గా ఉంది. డిఆర్‌హెచ్‌పి ప్రకారం కంపెనీ లాభదాయకత మరియు వృద్ధికి సంబంధించి స్థిరమైన ట్రాక్ రికార్డ్‌ను కలిగి ఉంది.ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ , సిఎల్ఎస్ఎ ఇండియాప్రైవేట్ లిమిటెడ్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌లుగా ఉన్నాయి.

## 25 మందికి ఉచిత కళ్లద్దాలు పంపిణీ

**-శ్రీభరత్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**



జగదాంబ, జనవరి 11, ప్రభాతవార్త

జివిఎంసి 55వ వార్డులో ఎన్టీఆర్ సేవా సమితి ట్రస్టు, ఎంవివిఎస్ మూర్తి ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో కంటి శస్త్రచికిత్స పరీక్షలు చేయించుకున్న 25 మందికి కళ్ళ అద్దాలు ఉచితంగా రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాకసుజాత చేతుల మీదుగా 55వ వార్డుకార్యాలయం వద్ద ఉచితంగా అందచేసారు.ఈ సందర్భంగా 55వవార్డులో ఉచిత వైద్యశిబిరం నిర్వహించిన టిడిపి విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి ఎం.శ్రీభరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 55వ వార్డు నాయకులు ఎం.అప్పలనాయుడు, ఈ.ఈశ్వరరావు, జె.ప్రకాశ్, జి.నాగరాజు, జి.వీరుబు, తదితరులు పాల్గొన్నారు.

**గౌరవనీయులైన రుణాల రికవరీ అప్పీల్ ట్రిబ్యునల్ ముందు, ఏడవ అంతస్థు, తొమ్మిది పాత తంతితపాలా కార్యాలయం వీధి, కొలకత్తా -700001.**

అప్పీల్ నెం.78/2022

మధ్య:

శ్రీ వెంకటేశ్వర ఇంజనీర్స్ దాని ప్రొప్రయిటర్ శ్రీ బండారు నారాయణమూర్తి ప్రాతినిధ్యం వహిస్తున్నారు ...అప్పీలుదారు

తోటకూర ప్రసాద్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

**కారణాన్ని చూపడం కోసం పేపర్ పబ్లికేషన్ ద్వారా సమన్లు ఎందుకు ప్రార్థించిన రిలీఫ్‌లు మంజూరు చేయకూడదు.**

**R.4:** పక్కి కిరణ్‌కుమార్ S/o సూర్యనారాయణ పట్నాయక్, ప్లాట్ నెం.203, పక్కి వినాయగర్ కోట, CBM కాంపౌండ్, విశాఖపట్నం -530003.

తేదీ 21-7-2022 నాటి గౌరవనీయమైన DRT విశాఖపట్నం ఫైల్‌పై SA 155/2019లో చేసిన ఆర్డర్లను పక్కన పెట్టడం కోసం పిటిషనర్ పైనపేర్కొన్న ట్రిబ్యునల్‌కు ముందు మీపై మరియు ఇతర ప్రతివాదులకు వ్యతిరేకంగా పై రెగ్యులర్ అప్పీల్‌ను దాఖలు చేసినట్లు, అందువల్ల మీరు పై ట్రిబ్యునల్‌కు వ్యక్తిగతంగా లేదా అతని వాదానికి మద్దతుగా న్యాయవాది లేదా సముచితమైన అధీకృత ఏజెంట్ ద్వారా **తేది. 22.01.2024న ఉదయం 10.30 గంటలకు** ప్రార్థించిన ఉపశమనాలు ఎందుకు మంజూరు చేయకూడదనే దానిగురించి కారణాన్ని తెలియ జేయమని ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు. ఒకవేళ డిఫాల్ట్ అయితే, మీరు లేనప్పుడు అప్లికేషన్ వినబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

**రిజిస్ట్రార్, రుణాల రికవరీ అప్పీల్ ట్రిబ్యునల్ కోల్‌కత్తా**


8లో

# భారీ ఎత్తున ముగ్గుల పోటీలు



ఏకకాలంలో 500మందికి పైగా మహిళలు పోటీలో పాల్గొనే అవకాశం

దామా సుబ్బారావు సొంత నిధి నుంచి లక్ష రూపాయలను వైవి సుబ్బారెడ్డి చేతుల మీదుగా

# రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం



జగదాంబ, జనవరి 11, ప్రభాతవార్త

గత నెలలో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతి చెందిన డాక్‌యార్డ్ సచివాలయం వాలంటీర్ కె.దుర్గాభవాని కుటుంబసభ్యులు గురువారం వైఎస్సార్సీపి పార్టీ ఆఫీసులో వైఎస్సార్సీపి ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని కలిశారు. వారితోపాటు విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు 86వ వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు (మెడికల్ బాబు), సచివాలయం అడ్మిన్ శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దామా సుబ్బారావు వాలంటీర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే వైవి సుబ్బారెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబానికి దామా సుబ్బారావు సొంత నిధుల నుంచి ఒకలక్ష రూపాయలు అందచేసారు. కుటుంబ సభ్యులు యేసుబాబు, చిన్నారులు మణికంఠ, వేణుకార్తీక్, తల్లి సూరీడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో విశాఖకు 4వ పరిశుభ్ర నగర ఖ్యాతి


8లో

ఏపీ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆశయ సాధన దిశ -జాతీయ స్థాయిలో పరిశుభ్ర నగర పురస్కారం : జీవిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

# కన్నబాబురాజును కాదని గెలిచేదెవరు...?


8లో

# విశాఖ ఎంపీ బీసీలకే

ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ -వైసీపీ అధిష్టానం ప్రకటన



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి మాజీ ఎంపీ ఝాన్సీలక్ష్మి (తూర్పుకాపు) విశాఖ లోక్‌సభ ఎంపీగానూ, పార్లమెంట్ స్థానం ఇన్‌ఛార్జిగా నియమించారు. అలాగే, అనకాపల్లి లోక్‌సభ ఇన్‌ఛార్జిగా, ఎంపీ అభ్యర్థిగా పిల్లా రమాకుమారి నియమించారు. ఈ మేకు గురువారం వైసీపీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. ఈ ఇరువురుకి లోక్‌సభ అభ్యర్థులుగా వైసీపీ ప్రకటించనున్నదని కొద్ది రోజులు కిందట వార్త ప్రచురించింది. విశాఖ సిట్టింగ్ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఈసారి విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నడంతో, ఝాన్సీ పేరుతెరపైకి వచ్చింది. ఝాన్సీ పోటీకి మంత్రి బొత్స సత్యనారాయణ కూడా మిగతా 8లో

అనకాపల్లి నియోజకవర్గంలో

# పీలా గోవింద్ ఆధ్వర్యంలో జరిగిన సభ

పాల్గొన్న చింతకాయల విజయ్


8లో



# అంబరాన్ని అంటిన ఆడారి ఆనందన్న సంక్రాంతి సంబరాలు

రంగవల్లుల ఫైనల్ పోటీలు -రైతులకు అండగా ఉండే ప్రభుత్వం వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం


8లో



అందరి సమిష్టి సహకారం గడపగడపకు

# మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటన విజయవంతం

భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి


8లో



కోస్టల్ అక్వాకల్చర్ అధారిటీ డైరెక్టర్ డా.శంకర్రావు ఆధ్వర్యంలో విశాఖ జిల్లా భీమిలి మండలం తిమ్మాపురం నందు గల పవన్ ఆక్వా రొయ్యిపిల్లలు ఉత్పత్తి కేంద్రాలను సందర్శించి అందు నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తున్న బృంద సభ్యులు రమేష్ కుమార్ ఎంపెడీ డైరెక్టర్ ఫిషరీష్ జాయింట్ డైరెక్టర్ తదితరులు పాల్గొని సంతృప్తి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర హేచరీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్, దొరబాబు, గోగుల రామరావు తదితరులు పాల్గొన్నారు. -విశాఖపట్నం ప్రభాతవార్త

# మావోల ఇలాఖాలో పోలీసుల వాలీబాల్ పోటీలు

మన్యం క్రీడాకారుల నుండి అనూహ్య స్పందన -క్రీడా ప్రాంగణంలోనే ఉచిత మెగా వైద్యశిబిరం


8లో

# ఎప్పుడైతే ఎలక్షన్ కమిషన్ ఓటర్ లిస్టు రిలీజ్ అయిందో!

ఉత్తర నియోజకవర్గంలో ఇంటింటికి ఓటర్ లిస్టు వెరిఫికేషన్ : మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని ఉద్దేశంతోనే ఎప్పుడైతే ఎలక్షన్ కమిషన్ ఓటర్ లిస్టు మే 31నాడు రిలీజ్ అయిందో విశాఖ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని ఉద్దేశంతోనే ఎప్పుడైతే ఎలక్షన్ కమిసనర్ ఓటర్ లిస్టు మేలో రిలీజ్ అయిందో నేను ఉత్తర నియోజకవర్గంలో ఇంటింటికి ఓటర్ వెరిఫికేషన్ చేపట్టడం జరిగింది. దాంటో సుమారు నలబై వేల మంది దొంగ ఓట్లు ఉన్నాయి అని అభిప్రాయపడ్డారు. వెంటనే జిల్లా అధికారులఅఉ డిఆర్‌ఓకి ఈఆర్‌ఓకి అందరికీ కూడా పంపించడం జరిగింది. కానీ వారు అక్టోబర్‌లో 27న వచ్చిన డ్రాఫ్ లిస్ట ఏవి డిలీట్ చేయకుండా ఉంచడంతోని మేము అప్రమత్తమయ్యి డిస్ట్రిక్ట్ కలెక్టర్‌కి అలాగే అప్పుడు కొత్తగా మిగతా 8లో

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు జగనన్నతోనే సాధ్యం...

18వ వార్డులో జనంలో జనం కోసం 19వ రోజుకు చేరిన ఎంవివి -19వ రోజు 9కిలోమీటర్లు మేర కొనసాగిన పాదయాత్ర



విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

ప్రతి గడపగడపకు సంక్షేమం ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు ఈమేరకు 19వ రోజు గురువారం సచివాలయం పరిధి వాసవానిపాలెం మూలపాలెం ప్రాంతాలలలో పాదయాత్ర వార్డు వైసీపీ ఇన్చార్జి పుక్కళ్ల ధనలక్ష్మి శంకర్‌తో కలిసి నిర్వహించామని ప్రతి గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ సమస్యలు లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రతి మిగతా 8లో

## భారీ ఎత్తున ముగ్గుల పోటీలు

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగకు ఎయు ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌స ముస్తాబయ్యింది బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఆధ్యక్షతన టీం జివిఎల్ నరసింహారావు అధ్యక్షతన, టీ జీవీఎల్ నిర్వహిస్తున్న జీవీఎల్ మహా సంక్రాంతి సంబరాలు 12వ తేదీ శుక్రవారం ప్రారంభం కానున్నాయి సుమారు లక్ష మంది సదర్శకులకు అనువుగా తయారు చేసిన ఈ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం నుంచి మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు. ముగ్గుల పోటీ నిమిత్తం విశాలమైన ప్రాంగణం కేటాయించారు. సుమారు 500మంది కి పైగా మహిళలు ఈ పోటీలో ఏకకాలంలో పాల్గొనవచ్చున మహిళలు తమకు ఇష్టమైన ముగ్గులను వేసేందుకు స్వేచ్ఛ ఉంది. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుతి పొందిన మహిళలు ముగ్గుల మహారాణి బిరుదుతో పాటుగా రూ.25,116ల నగదు బహుమతి లభిస్తుంది. ద్వితీయ బహుమతి పొందిన మహిళలకు ముగ్గులరాణి బిరుదుతో పాటుగా రూ.10,116ల నగదు బహుతి లభ్ధిస్తుంది. తృతీయ బహుమతిగా ముగ్గుల యువరాణి బిరుదుతో పాటుగా రూ.5,116 నగదు బహుమతి నయోదు చేసుకోవాలి పోటీల లో విజేతను నిపుణుల కమిటీ నిర్ధారిస్తుంది. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదు కనుక వివాదాలకు తావుండ దు ఇతర వివరాలకు టీం జీవీఎల్ సభ్యులు ప్రసాద రాజును 7396739688నెంబర్ ద్వారా సంప్ర దించవచ్చు అలాగే ఇదే నంబర్‌కు వాట్సాప్ ద్వారా తమ పేరు కూడా నమోదు చేసుకోవచ్చు అని అన్నారు.

## జాతీయ స్థాయిలో విశాఖకు 4వ పరిశుభ్ర నగర ఖ్యాతి

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

స్వచ్ఛ భారతే ధ్యేయంగా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయ సాధన దిశగా జాతీయ స్థాయిలో 4వ పరిశుభ్ర నగర పురస్కారాన్ని విశాఖపట్నం పొందిందని, నేడు ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాన్ని కేంద్ర గృహ , పట్టణ వ్యవహార శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పూరి చేతుల మీదుగా జివిఎంసీ స్వీకరించడం జరిగిందని ఈ అత్యుత్తమ పురస్కార గౌరవాన్ని నగర ప్రజలకు అంకితం చేస్తూ విశాఖ నగరానికి ఈ ఖ్యాతి కేవలం విశాఖ నగర ప్రజల సహకారంతోనే లభించిందని ఆనందం వ్యక్తం చేస్తూ నగర జీవీఎంసీ కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ గురువారం ఢిల్లీ నుంచి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా జరుగుచున్న స్వచ్ఛ సర్వేక్షణ్ స్వచ్ఛ భారత్ రూపొందించినస్వచ్ఛ సర్వేక్షణ్ అంశాలను జివిఎంసీ పోటీపడుతూ విశాఖపట్నం సింగిల్ డిజిట్ పరిశుభ్ర నగర స్థాయిని పొందుతూనే వుందన్నారు. 2023 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో కూడా స్వచ్ఛ భారత్ మిషన్ రూపొందించిన సర్వీస్ లెవెల్ ప్రోగ్రెస్ (4830 మార్కులకు )సర్టిఫికేషన్ (2500మార్కులకు ) సిటిజెన్ వాయిస్ (2170 మార్కులకు అంశాలకు సంబందించిన 9500 మార్కులకు గానూ విశాఖ 8879.25 మార్కులను దక్కించుకొని 4477 నగరాల మధ్య పోటీలలో ఒక లక్ష కంటే ఎక్కువ జనాభా కలిగిన నగరాల జాబితాలో జాతీయ స్థాయిలో 4వ పరిశుభ్ర నగర స్థాయి పురస్కారాన్ని ప్రజల సహకారంతోనే విశాఖ పొందడం చాలా సంతోషంగా వుందని కమిషనర్ పేర్కొన్నారు.ఇది ఒక మంచి శుభపరినామమని మేయర్ గొలగాని హరివెంకటకుమారి వెల్లడించారు.ఈ జాతీయ స్థాయి ఖ్యాతికి నిత్యం సహకరిస్తున్న డిప్యూటీ మేయర్లకు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్‌లకు వార్డు కార్పొరేటర్లకు కృతజ్ఞతలను తెలిపారు. విశాఖనగరాన్ని నిత్యం పరిశుభ్రంగా తీర్చిదిద్దుటకు సహకరించాలని ప్రజలకు సందేశాలనుందిఊ్త ప్రజల అవగాహనకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు సినీ క్రీడా ప్రముఖులకు స్వచ్ఛ అంబాసిడర్లకు నివాసిత సంక్షేమ సంఘాలకు స్వచ్ఛంద సంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలు కమిషనర్ తెలిపారు. ఈ పురస్కార సాధనలో నిత్యం విధులు నిర్వహించిన జివిఎంసీ అన్ని విభాగాల ఉద్యోగులకు ముఖ్యంగా ప్రజారోగ్య విభాగం ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ విభాగాలకు ముఖ్యంగా బాధ్యతాయుతముగా నిత్యం పారిశుద్య సేవలు నిర్వహిస్తున్న పారిశుద్య కార్మికులకు ప్రతికా ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2024లో కూడా మొదటి 3 స్థానాలలో విశాఖ ఉత్తమ స్థానం సాధన అశయానికి ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి విజ్ఞప్తి చేశారు.

## అంబరాన్ని అంటిన ఆడారి ఆనందన్న సంక్రాంతి సంబరాలు

జగదాంబ, జనవరి 11,ప్రభాతవార్త

వైఎస్ఆర్సీపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆడరి ఆనందన్న సంక్రాంతి సంబరాల ముగ్గులు (రంగవల్లికల) పోటీలు అంబరాన్ని అంటాయి. నియోజకవర్గంలో వేలాదిమంది మహిళలంతా హాజరై ముగ్గులు వేయడంతో సంక్రాంతి శోభ రెండు రోజులు ముందుగానే వచ్చినట్టు కనిపించింది. గోపాలపట్నం హైస్కూల్‌గ్రౌండ్‌లో గురువారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగిన ఆడారిఆనంద్ అన్న సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీల్ల వైఎస్సార్సీపి ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి మంత్రి గుడివాడ అమర్నాథ్, పశ్చిం నియోజకవర్గం సమన్వయకర్త ఆదారి ఆనంద్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు (స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ జాబ్స్ ఫేర్స్) మిలీనియం శ్రీధర్‌రెడ్డి , లమంచిలి మున్సిపల్‌చైర్మన్, విశాఖ డైరీ బోర్డు డైరెక్టర్ పిల్ల రమకుమారి ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ముందుగా ఈ సంబరాలను వీరు భోగిమంటలు వెలిగించి డు డు బసవన్నలను, హరిదాసులను ఆశీర్వదించి , కోలాటమాడి అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందరళీంగా వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా తులకు మేలు చేసే ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అని అన్నారు. ఈ ప్రభుత్వం రైతులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చిందని అన్నారు. రైతులు బాగుంటేనే సమాజంబాగుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఇంట్లో వెలుగులు నింపే విధంగా ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా రావాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యంత్రి జగన్మోహనరెడ్డిని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ని గెలిపించుకోవాల్సిన భాధ్యత మీ అందరిపై ఉందన్నారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రైతులపట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికిప్రత్యేక శ్రద్ద ఉందన్నారు. ముందుగా వెయ్యి మంది వస్తారు అనుకున్న ఈ పోటీలకు మహిళలు ఉత్సాహంగా 3500 మంది పాల్గొన్నారని, అనంతరం ముగ్గుల పోటీల విజేతలుగా నిలిచిన 15 మందికి ప్రథమబహుమతి ఫ్రిజ్‌ను, ద్వితీయ బహుమతి వాషింగ్ మిషన్, తృతీయ బహుమతి ఎల్ఇడి టివిను, నాలుగో బహుమతి మైక్రోఓవెన్,ఐదో బహుమతి గ్రైండర్లు అందచేసారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు ఒక్కొక్క వార్డు నుంచి మూడు విభాగాల్లో ఐదుగురు చొప్పున 14 వార్డులకుసంబంధించి ప్రథమ,ద్వితీయ,తృతీయ, నాలుగు,ఐదు బహుమతులు అంద చేసారు. అదేవిధంగా పోటీ ల పాల్గొన్న 3,500 మంది మహిళలకు కూడా ప్రత్యేక బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీకాలు షో ఫేమ్ సోహెల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంబరాలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలందరిని ఉత్తేజపరిచారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన మన సంస్కృతి సాంప్రదాయ కార్యక్రమాలు పెద్దిస్తూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు, 14 వార్డుల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ ఎంపీ బీసీలకే

7వ పేజీ తరువాయి..

గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారికంగా వైసీపీ అధిష్ఠానం ప్రకటించింది.అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి పనిచేస్తామని మంత్రి బొత్స ప్రకటించారు.ఉత్తరాంధ్ర తూర్పు కాపు సామాజికవర్గం కావడంతో ఝాన్సీ విశాఖ లోక్‌సభ అభ్యర్థిగా ఎంపిక చేశారని సమాచారం. విశాఖ నుంచి ఇప్పటివరకు లోక్‌సభకు పోటీచేసిన వాళ్లలో చాలా మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థి నాయకులే. 2004 ఎన్నికల్లో ఎన్నికైన నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి నెల్లూరు జిల్లా నుంచి వచ్చి, 2009లో దగ్గుబాటి పురందేశ్వరి ప్రకాశం జిల్లా నుంచి ఇక్కడ ఎంపీగా ఎన్నికయ్యారు. 2014లో కృష్ణా జిల్లాకు చెందిన కంభంపాటి హరిబాబు ఎంపీగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఎంపీగా ఉన్న ఎంవీవీ సత్యనారాయణ కూడా పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వారు. ఈ క్రమంలో స్థానికులకే ఎంపీగా బరిలోకి దింపాలని, బీసీలకు అవకాశం ఇచ్చి వెనుకబడినవర్గాలను ప్రభావితం చేయవచ్చునని భావించింది. ఈ క్రమంలోనే వైసీపీ ఝాన్సీపేరును ఖరారు చేసింది.ఝాన్సీకి ఉత్తరాంధ్ర జిల్లాలో మంచిపేరు ఉంది. విద్యావంతురాలు కూడా.రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఒకసారి బొబ్బిలి నియోజకవర్గం నుంచి ఎన్నికైనా, విజయనగరం పార్లమెంట్ ఏర్పడిన తర్వాత తొలి ఎంపీగా పనిచేశారు.మాజీ మంత్రి అశోకగజపతిరాజుపై గెలుపొందారు.

## తహశీల్దార్ కార్యాలయానికి ఆధునిక హంగులు

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త



గాజువాక తహశీల్దార్ కార్యాలయం ఆధునిక హంగుల్ని సంతరించుకుంది ప్రభుత్వ నిధులు దాతల సహాయంతో ఆధునీకరణ పనులు పూర్తి కావడంతో ఆ కార్యాలయం ఇప్పుడు అదనపు వసతులతో అందుబాటులోకి వచ్చింది. దీంతో గురువారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విశాఖ కలెక్టర్ డా.ఎ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అధికారులు ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి ఉంటే అభివృద్ధి ఫలాలు సాధ్యమవుతాయని ఈసందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. పలు వేదికలను ఆధునీకరణ పనులు పేర్కొన్నారు వెంటనే రూ. 5లక్షలు మంజూరు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వ నిధులకు తోడు స్థానిక దాతలు కొంత మేర ఆర్థిక వనరులు సమకూర్చడం కూడా హర్షణీయమన్నారు. ఈ వేదిక నుంచి ప్రజలకు మరిన్ని సూచించారు. రానున్న ఎన్నికలకు ఈ ఉద్యోగుల ఉందని మంచి పని తీరు కనబర చాలని పేర్కొన్నారు ఎమ్మెల్యే నాగిరెడ్డి కూడా తెలిపారు. ప్రజా సౌకర్యార్థం నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తహసీల్దార్ (శ్రీ) ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు తెలిపారు.

## వైభవంగా కనకమహాలక్ష్మి మార్గశిర మాసోత్సవాలు

విశాఖసిటీ, జనవరి 11 ప్రభాతవార్త



అత్యంత మహిమాన్వితమైన తల్లిగా మహిళలు గృహిణులు అమితంగా ఆరాధించే అమ్మగా విశాఖపట్నం బురుజుపేటలో స్వయంభువుగా వెలసిన అమ్మవారి మార్గశిర మాసోత్సవాలో భాగంగా అమ్మ వారి గురువారం ప్రత్యేక పూజలు చేసారు. గత నెల 13 తేదీన ప్రారంభమైన ప్రత్యేక పూజలు శ్రీ చక్రనవవర్ణార్చన ,లక్ష్మీహోమం వేదపారాయణ, సప్తశతి పారాయణ మహావిద్యా పారాయణ నిర్వహించటం జరిగింది. గురువారం అమ్మవారికి శ్రీకాల పంచామృతాభిషేకం సేవలో 22 మంది ఉభయదాతలు పాల్గొన్నారు, యథావిధిగా శ్రీ చక్రనవవర్ణార్చన, లక్ష్మీ హోమం నిర్వహించటం జరిగింది. అదే విధంగా సాయంత్రం నాలుగు గంటలకు సహస్రఘటాభిషేకం అనంతరం శ్రీ అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి రాత్రి ఏడుగంటల నుంచి భక్తులకు అమ్మవారి దర్శనమును కల్పించారు. మధ్యాహ్నం నారాయణసేవ (మహాన్నదాన కార్యక్రమాన్ని) ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రారంభించారు. ఆలయ ఈవో కె.శిరీష, కార్యనిర్వాహక ఇంజనీర్ సిహెచ్ వెంకటరమణ, సహాయ ఇంజనీర్ సూర్యనారాయణ మూర్తి, ఉత్సవ సభ్యులు కొల్లి సింహాచలం ధనలక్ష్మి పాల్గొన్నారు. సుమారు 20 వేల మంది భక్తులకు మహాన్నదాన ప్రసాదం అందజేసారు.

## మావోల ఇలాఖాలో పోలీసుల వాలీబాల్ పోటీలు





చింతూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ఎపిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులను ఆనుకోని ఉన్న అల్లిగూడెం అనే మారుమూల మన్యం పల్లేలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వాలీబాల్ పోటిలతో పాటు ,ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఎయస్ఆర్ జిల్లా యస్.పి.తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు రంపచోడవరం ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి, చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా ఆధ్వర్యంలో ఈ పోటిలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిర కార్యక్రమములో ఓయస్‌డి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఏడుగురాళ్ళపల్లి నుండి మల్లంపేట,మల్లేపేట నుండి తెలంగాణా సరిహద్దు వరకు తారురోడ్డు మంజూరు చేయించామని, త్వరలో రహదారి నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని ఆయన అన్నారు.అల్లిగూడెం గ్రామానికి ప్రత్యేక మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మిస్తున్నామని,ఆరుగ్రామాలకు కరంటు సౌకర్యం కల్పిస్తున్నామని, మల్లంపేట వరకు మళ్ళి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.అల్లిగూడెం కేంద్రంగా పిహెచ్‌సి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తద్వారా ఈ ప్రాంత ప్రజలకు వైద్య సౌకర్యం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.ప్రజలు తమకు ఏ సమస్య వచ్చినా నేరుగా తమ దృష్టికి తీసుకొని రావాలని ఆయన కోరారు. మారుమూల పల్లేల్లో నివశించే యువత చెడు మార్గాల వైపు పయనించకుండా ఆటలతో పాటు దేహధారుడ్యంతో పాటు ఆరోగ్యంగా ఉండటం,చదువు వైపు దృష్టిని కేంద్రికరించి ఉద్యోగాల్లో స్ధిరపడి వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో ఇటువంటి కార్యక్రమాలకు పోలీసుశాఖ శ్రీకారం చుడుతుందిని తెలిపారు.మన్యం పల్లెలో అనేక చోట్ల సరైన రహదారి సౌకర్యం లేక పోవటం,సకాలంలో వైద్యం అందని పరిస్ధితులు,మంచినీటి సమస్యతో అనే సమస్యలకు మన్యం గ్రామాలు నిలయాలుగా మారి అక్కడి ప్రజలు అవస్థలు పడుతున్నారు.అటువంటి ప్రాంతాల్లో కొంతలో కొంతైనా మార్పు రావాలన్నదే లక్ష్యంగా ఫ్రెండ్లి పోలీసింగ్‌లో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు పోలీసు శాఖ నిర్వహిస్తుందని అన్నారు.అనంతరం వాలీబాల్ పోటిలను ప్రారంభించారు. అల్లిగూడెం గ్రామములో గురువారం వాలీబాల్ పోటిలను నిర్వహించగా దాదాపు 44 టీమ్‌లు పాల్గొనగా మొదటి బహుమతిని అల్లిగూడెం టీమ్ గెలుపొందింది.రూ॥15000(పదిహేనువేలు) నగదుతో పాటు వాలీబాల్ కిట్,షీల్డ్‌ను విజేతలకు ఓయస్‌డి,ఎయస్‌పి చేతుల మీదగా అందించారు. రన్నర్‌గా నిలిచిన నారకొండ టీం నిలవగా వారికి రూ॥10వేల నగదు,వాలీబాల్ కిట్ అందించారు.అలాగే మహిళా విభాగంలో సైతం ఆరుజట్లు పాల్గొనగా మొదటి స్ధానాన్ని అల్లిగూడెం జట్టు గెలుచుకుంది.వారికి ప్రైజ్‌మని,వాలీబాల్ కిట్ అందజేశారు.ఉచిత మెగా వైద్యశిభిరంలో దాదాపు 349 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణి చేశారు.ఈ వైద్యభిరంలో కొత్తగూడెంకు చెందిన శ్రీఉష మల్టీ స్పెషాలిటి ఆసుపత్రికి చెందిన యండి జనరల్ డా॥వెంకన్న,భద్రాచలం నిమ్స్ ఆసుపత్రి నుండి డా॥బాల నరసింహుడు, యండి జనరల్ డా॥గురుతేజ ఆర్థోపెడిక్,ప్రభుత్వ వైద్యులు డా॥శ్రీహర్ష, డా॥శశికళ,డా॥ప్రసన్న, చర్య వాధి నిపుణులు డా॥శేషరెడ్డి వైద్యసేవలు అందించగా గ్రామీణ వైద్యుల సంఘం నుండి డివిజన్ అధ్యక్షులు యస్.కె.హనీఫ్,డివిజన్ సభ్యులు నాగేంద్రా,సత్తిబాబు,పండు,కిరణ్ పాల్గొని రోగులకు మందులు,సేవలు అందించారు.ఈ వైద్యశిభిరంలో అనేక రక్త పరీక్షలు నిర్వహించారు.ముంపు మండలాల గ్రామీణ వైద్యుల సంఘం వైద్యశిభిరానికి అవసరమైన మందులను అందజేశారు.అనుకున్న దానికంటె ప్రజల నుంచి మంచి స్పందన రావటంతో అధికారులు హర్షం వ్యక్తం చేశారు.క్రిడల్లో పాల్గొన్న క్రిడాకారులకు డ్రస్‌లను అందించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటంలో చింతూరు సిఐ గజేంద్రకుమార్, యస్.ఐ.శ్రీనివాస్ కీలక పాత్ర పోషించారు.వారితో పాటు క్రిడా పోటిలను నిర్వహించిన పిఇటిలను ఓయస్‌డి,ఎయస్‌పి అభినందించారు.ఈ కార్యక్రమములో సిఆర్‌పియఫ్ కమాండెంట్ సురేష్‌కుమార్, సిఐ యస్‌బి నరేంద్రగోపి ప్రసాద్,రంపచోడవరం సిఐ వెంకటేశ్వరరావు,రాజవొమ్మంగి సిఐ అల్లుస్వామి నాయుడు, యస్‌బి యస్.ఐ..యాదగిరి,యస్.ఐ.గోపాల్ మోతుగూడెం, యస్.ఐ. శివకుమార్ దొంకరాయి,మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి సమిష్టి సహకారం గడపగడపకు ...

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా వాళ్ళు సంక్షేమ పధకాలు ప్రజలకు నేరుగా తమ సేవలు ద్వారా అందించినందుకు గాను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలో విజయవంతం అయినందకు గానూ మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురష్కరించుకొని వారికి ఆతీ్మయ కానుకలు అందించే కార్యక్రమం అవంతి ఇంజనీరింగ్ కళాశాల లో ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాబోవు సంక్రాంతి పండుగను పురుష్కరించుకొని వైసీపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యా ంత్రాంగం సక్రమమైన పద్ధతిలో ప్రజలకు సేవలు అందించాలి అంటే దానికినిర్దిష్టమైన పాలన వ్యవస్థ ఉండాలని అది అలోచనలో ఉంటే సరిపోదు ఆచరణలో పెట్టడం ప్రాముఖ్యం అని, దేశ మొత్తం మీద ఏ ముఖ్యమంత్రి ఏ ప్రజాప్రతినిధులు ఆలోచనల కూడా అందని రీతిలో గ్రామస్వరాజ్యంకి మూలమైన సచివాలయ వ్యవస్థను పెట్టి అంతటితో ఆగకుండా ప్రభుత్వం ప్రజలకు మద్య వారదలుగా వాలంటీర్లు అనే స్వచ్ఛంద ఉద్యోగులు ను నియమించి ప్రతి గడపగడపకు పాలనను చేరువ చేయడం జరిగింది ఈ విధమైన జగనన్న పాలనతో ప్రజలు కళ్ళల్లో ఏనాడు చూడని సంతోషం కనపబడుతుంది అని ప్రతీ ఒక్కరి గుండెల్లో సుస్థిరమైన స్థానం జగనన్న సంపాదించుకున్నారు. అని ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా ఎన్ని కుట్రలు పన్నినా వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అని, ప్రజలు కోరుకుంటుంది జగనన్న పాలనే అని ఆయన తన కష్టాన్ని ప్రజలను నమ్ముకున్నారని ఆయన పాలనలో నేను భీమిలీ లో వేయి కోట్లుకు పైగా సంక్షేమం అభివృద్ధి అంటుంటారు. అభివృద్ధి అంటే పెద్ద పెద్ద అద్దాల మేడ లు కాదు పేదవాడి జీవితంలో అభివృద్ధి ఉండాలి అలా పెదల పక్షాన నిలిచి సంక్షేమం అభివృద్ధి ని చూపించిన గొప్ప నాయకుడు జగనన్న పని లేని ప్రత్యర్థులు అవంతి కి సీటు లేదు అవంతి పార్టీ మారుతాడు అక్కడ ఎక్కడికో ఎంపీగా వెళతాడు అంటూ ఏవేవో జగన్ కంటే నాకంటే ముందుగా వీరికి తెలిసినట్లు మాట్లాడుతారు. నేను మళ్ళీ చెబుతున్నాను, ఇదే భీమిలి ప్రజలను నన్ను రెండు మార్లు ఆదరించొఇ గెలిపించారు. మూడోసారి కూడా వైసిపి కూడా వైసీపీ పార్టీ నుంచే భీమిలిలో పోటీ చేస్తున్నాను ఎవరు అభ్యర్థి అయినా సరే నేను భీమిలి నుంచి పోటీ చేయడం తథ్యం ఎలాంటి మార్పు లేదు నాయకులు కార్యకర్తలు అండదండలు భీమిలి ప్రజలు దీవెనలు మీ అందరి సహాయ సహకారాలు తో భీమిలిలో గెలుపు తథ్యం అందుకు మీరంతా గతంలో కంటే మరింత బాధ్యతతో పనిచేసిగెలిపించాలని అన్నారు. అనంతరం శివనందీష్ బాబు చేతులు మీదుగా రీసర్వేలో భూ యాజమానులు కు జగనన్న శాశ్వత భూ హక్కు పట్టాలను చందక పంచాయితీ లో 10మందికి అందివ్వడం జరిగింది. ప్రభుత్వ పాలన యాంత్రాంగంలో గల వారుదలైన వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి పండుగ కానుకలు అందివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా రీజనల్ యవజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివనందీష్ ఆనందపురం మండలం వైసీపీ శ్రేణులు గృహసరాధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పధకాలు జగనన్నతోనే సాధ్యం...

7వ పేజీ తరువాయి..

సమస్యలను సత్వరం పరిష్కరిస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాలు పథకాలతో సంజీవనీలా ప్రతి పేదవాడికి అండగా నిలిచారన్నారు. ఈరోజు ప్రతి గడపగడపకు వెళ్లి పాయాత్రగా వెళ్లి వారి వారి సమస్యలను అండగగా ఆప్యాయతగా పలకరిస్తూ రానున్న కాలంలో మరలఏపీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గెలిపించేదిశగా మద్దతు పలుకుతున్నారన్నారు. ప్రజలు కూడా స్ఫూర్తిదాయక హామీలతో కొనసాగుతున్న పాదయాత్రకు బ్రహ్మరథం పడుతున్నారు. ఈకార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, చొక్కర శేఖర్‌రావు, కెల్లా సునీత, సత్యనారాయణ, ఉమ్మడి స్వాతి దాసు సూరాడ వెంకటలక్ష్మి, దాసు, మారుపల్లి పరదేశి గరికిన ధనలక్ష్మి పాల్గొన్నారు.

## ఎప్పుడైతే ఎలక్షన్ కమిషన్ ఓటర్ లిస్టు రిలీజ్ అయిందో!

7వ పేజీ తరువాయి..

వచ్చిన ఈఆర్ఓకి స్టేటు చీఫ్ ఎలక్షన్ కమిసన్ కి నేను ఇంటిమేట్ చేయడం జరిగింది. మేము కూడా మరోసారి వెరిఫై చేసి సుమారు అరవై వేల ఓట్లు వరకు తేడాలు ఇవ్వడం జరిగింది. అది ఒకటే కాకుండా డిసెంబర్ 14నాడు నేను భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ సుజనా చౌదరి, సత్యకుమార్ ముఖ్య నాయకులతో చీఫ్ ఎలక్షన్ కమిషన్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. దానిపైన ఇమ్మీడియేట్‌గా యాక్షన్ తీసుకోవడం జరిగింది. 16412ఓట్లులను దొంగ ఓట్లుగా గుర్తించారు వాళ్ళు అవన్నీ కూడా తొలగించడం జరిగిందని ఈరోజు మాదృష్టికి తెలియపరిచారు. అవి కాకుండా వారికి కొన్ని ఓట్లపైసుమారు 5340ఓట్లు పై అనుమానాలు ఉన్నాయి. వారికి కూడా నోటీసులు ఇవ్వడం జరిగింది. వాటిని కూడా త్వరలోనే పరిశీలించి 21,817ఓట్లు ఇప్పుడు ఉత్తర నియోజకవర్గంలో తొలగించడం జరుగుతోంది ఉత్తర నియోజకవర్గంలో కొత్తగా నమోదు చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా తప్పనిసరిగా ఇప్పుడున్న అధికారులు కొంత మేరకు వారు ప్రయత్నం వారు చేశారని నేను తెలియజేసుకుంటున్నాను ప్రజలు కూడా అప్రమత్తమై ఈ జనవరి 22తారీఖున డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో మీ ఓట్లు ఉన్నాయో లేదో చూసుకోవాలని కోరుకుంటు న్నాను తిరుపతిలో దొంగ ఓట్లపై కూడా మేము కంప్లైంట్ చేసిన దానిపైన ఎఫ్ఐఆర్ 15/2024, జనవరి 7వ తారీఖున ప్రకారం సెక్షన్ 417, 420, 409, 109 కేసు నమోదు చేయడం జరిగింది.

## కన్నబాబురాజును కాదని గెలిచేదెవరు...?

జగదాంబ, జనవరి 11, ప్రభాతవార్త

గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) పోటీలో ఉంటే ఢీకొనే ధైర్యం ఎవరికీ లేదని వైయస్సార్సీపి నుంచి యలమంచిలి ఎమ్మెల్యే టిక్కెట్ గెలవాలంటే అది కన్నబాబురాజుకే సాధ్యమని గత ఫలితాలు నిరూపిస్తున్నాయి.గడిచిన ఎన్నికల్లో కన్నబాబు పోటీలో ఉంటే ఓటమి లేకుండా పోటీల్లో విజయం సాధించారని గత ఫలితాలు నిరూపిస్తున్నాయి. యలమంచిలి నియోజకవర్గంలోని కన్నబాబురాజుకు ఎనలేని ప్రాధాన్యత ఉన్నదని ముక్కుసూటిగా వ్యవహరించే వ్యక్తిగా మంచి పేరు ఉందని అధికారులనైనా, ఎవరినైనా ఒకే విధంగా మాట్లాడగల వ్యక్తి కన్నబాబు రాజని అలాంటిది ఎలమంచిలి నియోజకవర్గంలో వైఎస్సార్సీపికి మంచి పేరు ఉందని అధికారులనైనా, ఎవరినైనా ఒకే విధంగా మాట్లాడగల వ్యక్తి కన్నబాబురాజుది. అలాంటిది యలమంచిలి నియోజక వర్గంలో వైఎస్సార్సీపి నుండి ఈ సార్వత్రిక ఎన్నికల్లో కన్నబాబురాజుకే టిక్కెట్ ఇవ్వాలని అలా అయితేనే యలమంచిలి వైఎస్సార్సీపి గెలిచే అవకాశాలు ఉన్నాయని ఒకవేళ ఆయనను కాదని, వేరే ఎవరికి ఇచ్చినా గెలిచే అవకాశాలు చాలా తక్కువని, వైఎస్సార్సీపి నుంచి ఈ సార్వత్రిక ఎన్నికల్లోకన్నబాబు రాజు నిల్చుంటే ప్రతిపక్ష పార్టీ నుండి స్వయానాపెద్దనాయకులను చిన్న గెలుపు కన్నబాబుదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలో కన్నబాబురాజుకు ఎదురులేదని గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో కన్నబాబురాజు గెలుపొందారని కన్నబాబురాజు అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించారని అచ్చుతాపురంలో మత్స్యకారులకోసం జెట్టినిర్మాణం, యలమంచిలి పట్టణంలో ఎంతోకాలంగా ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి కాకపోయినా కన్నబాబురాజు స్వయంగా దృష్టిపెట్టి ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తిచేస్తున్నారని పనులు కూడా చివరి దశకు వచ్చాయని త్వరలోనే అది ప్రారంభిస్తారని పట్టణంలోని మున్సిపాలిటి పరిధిలోని నియోజకవ్గంలోని అభివృద్ధి పనుల్లో ముందుండే కన్నబాబురాజు ఏ విషయంలోను అవినీతి జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడతారని ఏదైనా సమస్యమీద కన్నబాబురాజు దృష్టికి తీసుకెళ్తే తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారనే భావన ప్రజల్లో ఉందని ఈసారి కూడా ఎమ్మెల్యేగా కన్నబాబురాజును గెలిపించుకుంటామని ధీమా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఎక్కువగా కనిపిస్తుంది. రానున్న సార్వత్రిక ఎన్నికల హడావిడి రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో అదే స్థాయిలో పార్టీలో ఫిరాయింపులు మొదలయ్యాయి టిక్కెట్ రాలేదని కొందరు అసంతృప్తితో మరికొందరు తమకు సరైన గౌరవం దక్కలేదని మరి కొందరు ఇలా ఎని ్నకల సమయంలో ప్రతిసారి ఫిరాయింపులు జరగడం సర్వసాధారణమే. ప్రస్తుతం 2024 సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకంగా కనబడుతున్నాయి. వాలంటీర్ వ్యవస్థ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారులకు అందజేయడంలో వైసీపీ ప్రభుత్వం సఫలీకృతమైంది. దళారుల వ్యవస్థను నిర్మూలన చేసి ప్రజల వద్దకే అందించి ప్రజల మన్ననలు పొందుతున్న వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే పనితీరుపై ప్రత్యేక సర్వే నిర్వహించి ప్రజాధరణ పొందిన నేతలకు టికెట్లు ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించడంతో కొంతమంది సిటింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ లేదని చెప్పడం తీవ్ర నిరాశతో సిటీ ఎమ్మెల్యేలు ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో పక్క పార్టీ వైపు చూపలు చూడడం పరిపాటి ఈ రాజకీయ చదరంగంలో స్థానిక ఎమ్మెల్యేలకు టికెట్లు వచ్చిందంటే అది కేవలం ప్రజాదరణ జగన్ మనసును గెలుచుకున్న వారిని చెప్పవచ్చు ఈ కోవకు చెందిన నాయకుడే ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఈయన 1999లో కాంగ్రెస్ తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి 2004లో జరిగిన కాంగ్రెస్ పార్టీనుండి కన్నబాబు రాజు గెలుపొందారు. అంతేకాకుండా 2009లో మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు రాష్ట్ర విభజన నేపథ్యంలో 2014 లో టీడీపీ కి చేరారు. అనంతరం 2018లో వైసీపీ విధానాలను నచ్చడంతో వైఎస్ఆర్ పై అభిమానంతో జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రకు ఆకర్షితుడై వైసీపీలో చేరారు. 2019 సార్వత్రిక ఎన్నికలల్లో ఎలమంచిలి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## అనకాపల్లి నియోజకవర్గంలో ...

విశాఖపట్నం, జనవరి 11, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కశంకోట మండలంలో అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద్ ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీలు ఎంపీపీలు మాజీ ఎంపీటీసీ లు సర్పంచ్ లు రాష్ట్ర జిల్లా సాధికార కన్వీనర్లతో జరిగన సభకు ముఖ్య అతిధిగా తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యే విధంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయకర్తలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు.

## కాలభైరవ స్వామికి పూజలు

విశాఖసిటీ, జనవరి 11 ప్రభాతవార్త



మార్గశిర మాసం అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈస్ట్‌షిర్డి సాయిబాబా ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాలభైరవ స్వామి వద్ద బూడిదగుమ్మడి కాయలను పగలగొట్టి అందులో దీపాలు వెలిగించి స్వామివారిని ఆరాధించారు. వేకువజామున ఆలయ అర్చకులు కాలభైరవ స్వామికి ప్రత్యేక అభిషేకములు చేసి అనేక రకాల పూలతో ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం భక్తులకు ప్రసాదములు పంపిణీ చేసారు.

## ఉత్తరంలో నలభై వేల దొంగ ఓట్లున్నాయి

### -మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఆరోపణ

జగదాంబ, జనవరి 11, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశ్యంతో ఎప్పుడైతే ఎలక్షన్ కమిషన్ ఓటర్‌లిస్టు మే 31న రిలీజ్ అయ్యిందో నేను ఉత్తర నియోజకవర్గంలో ఇంటింటికి ఓటర్‌వెరిఫికేషన్ చేపట్టడం జరిగిందన్నారు. దాంట్లో సుమారు నలభై వేల దొంగ ఓట్లున్నాయని నా అభిప్రాయం అన్నారు. అది గుర్తించిన వెంటనే జిల్లా అధిఆరులు డిఆర్‌ఒకు, ఈఆర్‌ఒకు అందరికి పంపించడం జరిగిందన్నారు.మేము ఏదైతే తేడాలు ఉన్నాయి అని ఇవ్వడం జరిగిందో వాటిని అక్టోబర్ వచ్చే డ్రాఫ్ట్ లిస్టులో సరిచేసామని అధికారులు చెప్పడం జరిగిందన్నారు. కానీ వారు అక్టోబర్‌లో 27న వచ్చిన డ్రాఫ్ట్ లిస్టులో ఎవి డిలీట్ చేయకుండా ఉంచడంతోనే మేము అప్రమత్తమై డిస్ట్రిక్ట కలెక్టర్‌కి, ఇప్పుడు నూతనగా వచ్చిన ఈఆర్‌ఒకు, స్టేట్ ఛీఫ్ ఎలక్షన్ కమిషన్‌కు ఇంటిమేట్ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మేము కూడా ఒకసారి వెరిఫై చేసి సుమారు అరవై వేల ఓట్లు వరకు తేడాలున్నాయని ఫిర్యాదు చేసామన్నారు.డిసెంబర్ 14న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి, రాజ్యసభ సభ్యులు సిఎం రమేష్, సుజనాచౌదరి, సత్యకుమార్ ముఖ్యనాయకులతో ఛీఫ్‌ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.దానిపై ఇమిడియేట్ యాక్షన్ తీసుకున్నారన్నారు. ప్రస్తుతం పొషిషన్ ఏంటంటే ఉత్తర నియోజకవర్గంలో సుమారు 2,77,620 డ్రాఫ్ట్ ఓటర్‌లిస్ట్ నోటిఫికేషన ప్రకారం ఓట్లు ఉన్నాయన్నారు.అందులో 16412 ఓట్లు దొంగ ఓట్లుగా గుర్తించారని వివరించారు. ఉత్తర నియోజక వర్గంలో కొత్తగా నమోదైన ఓట్లు 14,450 మంది కొత్తగా నమోదు చేసుకున్నారన్నారు. 11 వేల మంది మార్పులు చేర్పులు చేసుకోవడం జరిగింది. సుమారు 4,200 మందికి అడ్రస్ ఛేంజ్ చేసుకున్నార న్నారు.తిరుపతిలో దొంగ ఓట్లపై కూడా మము కంప్లైంట్‌చేసిన దానిపైన ఎఫ్ఐఆర్ 15/2024, తేదీ 7/1/24 ప్రకారం సెక్షన్ 417, 420,409 109 కేసులు నమోదు చేసారని పేర్కొన్నారు.

## ప్రభుత్వ విఫలంకావడంతోనే రా..కదలిరా విజయవంతం



విశాఖసిటీ, జనవరి 11 ప్రభాతవార్త

టీడీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూన్నా రా..కదలిరా కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలి వస్తున్నారని టీడీపీ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వాని వ్యతిరేకించడం వలనే రా..కదిలిరా అనే కార్యక్రమం ఇంత విజయవంతం అవుతున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేకతను ఎమ్మెల్యేలు, ఎంపీలపై నెట్టేసి వారిని ట్రాన్స్‌ఫర్‌లు కూడా చేస్తూన్నారని ఆయన అన్నారు. ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయలేకపోతున్నాయని యువత తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ రంగాన్ని ప్రక్కన పెడితే ప్రైవేట్ రంగంతో కూడా యువతకు ఉద్యోగ అవకాశములు లేకుండా చేసారని ఆయన దుయ్యబట్టారు. గత ఏడాదిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్యావంతులు చాపక్రింద నీరులా వైసీపీ ని వ్యతిరేకించి టీడీపీని గెలిపించారని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఇదే జరుగుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేసారు. దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జీ గండిబాజ్జీ మాట్లాడుతూ తాను రా..కదలిరా అనే కార్యక్రమం కోసం రాజాం నియోజకవర్గంలో వేళ్ళే అక్కడ ప్రజల ఉత్సహం చూస్తే ఆశ్చర్యమనిపించిందని ఆయన తెలిపారు. చంద్రబాబు సమావేశంకు వస్తానని చెప్పే సమయం కంటే బాగా ఆలస్యంగా వచ్చారని అయినప్పటికీ ప్రజలు కదలకుండా అదేవిధంగా ఉండిపోయారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నుండి రాక్షసపాలన ను పాలత్రోవాలని అనుకుంటూన్నారని ఇప్పటికే రాష్ట్రప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని తెలిపారు. మధ్యనిషేదం చేసిన తరువాతే 24 లో జరిగే ఎన్నికలలో ఓట్లు అడుగుతామని రాష్ట్ర మహిళలకు చెప్పి ఇప్పుడు మద్యం ఏరులై పారిస్తున్నారని ఆయన తెలిపారు. పాసర్లప్రసాద్ మాట్లాడుతూ రా..కదలిరా అనే కార్యక్రమం ఆనాడు స్వర్గీయ ఎన్.టీ.ఆర్ 1982లోనే ప్రారంభించారని ఇప్పుడు అ ఆయుధంతో చంద్రబాబు ప్రజల్లోకి వెళుతుండడంతో ఆదరిస్తున్నారని ఆయన తెలిపారు.

## తమ్ముడు మర్డర్ కేసులో అన్నకు ఏడేళ్ల జైలు

రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ కొమరాపురం గ్రామానికి చెందిన మార్తి వెంకటేశ్వర్లు (60) అనే వ్యక్తికి తన సొంత తమ్ముడయిన తాతారావును ఇళ్ళ స్థలం విషయంలో ఘర్షణ జరిగి తన సొంత తమ్ముడిని కర్రతో పదేపదే కొట్టడం వలన బలమైన గాయంతో చనిపోవడం 2021సం.లో జరిగింది. ఈకేసులో తాతారావుకు ఏడేళ్ళు కఠిన కారాగారశిక్షను విధిస్తూరాజమండ్రి తొమ్మిదో అదనపు జ్యూడిషియల్ కోర్టు జడ్జి యం.మాధురి సాక్షులందరినీ విచారించి నిందుతుడిపై నేరం రుజువైన కారణంగా ఏడేళ్ళు కఠినకగారా శిక్షను విధిస్తూ తీర్పును ఇచ్చారని రాజవొమ్మంగి సిఐ అల్లు స్వామినాయుడు తెలిపారు.ఈసంఘటనపై జడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబరు 60/21 అండర్ సెక్షన్ 302 ఐపిసి క్రింద కేసును నమోదు చేసి అప్పటి సిఐ నాగదుర్గారావు ముద్దాయిని అరెస్టు చేయడం జరిగింది. కోర్టుకు రాకుండా తిరుగుతున్న వెంకటేశ్వర్లుని ఇటీవల పట్టుకుని జైలుకు పంపడం జరిగిందని జెడ్డంగి ఎస్ఐ టిపరఘునాధరావు తెలిపారు. ఈకేసులో నిందుతుడుని శిక్షపడేలాచూసిన ఎస్ఐ రఘునాధరావు, సిఐ స్వామినాయుడు, అప్పటి దర్యాప్తు అధికారి సిఐ నాగదుర్గారావు,సిబ్బందిఅల్లూరి ఎస్పీ తుహిన్‌సిన్హా అభినందించారు.

## క్రీడల్లో మంచి ప్రతిభను చాటాలి : గొంపకృష్ణ

శృంగవరపుకోట, జనవరి 11 ప్రభాతవార్త



క్రీడల్లో ప్రతీ క్రీడాకారుడు మంచి ప్రతిభను చాటాలని రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి గొంపకృష్ణ తెలిపారు. గురువారం ఎస్.కోటలోని ఆకుల డిపో వద్ద గొంపకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్.కోట ప్రీమియం లీగ్ (ఎస్‌పిఎల్) క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొంప కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ యువతకు ఉద్యోగవకాశాలు రావాలన్నా క్రీడలకు మంచి ప్రోత్సాహం జరగలన్నా ఒక్క టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. అనంతరం ఆయన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ క్రెకెట్ పోటీలు 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు రనాలుగు రోజుల పాటు జరగనున్నాయి. ఈ పోటీలలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. ప్రధమ స్థానంలో నిచిలిన జట్టుకు యాభై వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 35 వేలు నగదు బహుమతులను అందజేయనున్నారు. మొత్తం మీద క్రికెట్ పోటీలతో ఎస్.కోటలో యువత సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, కొత్తవలస మండల టీడీపీ అధ్యక్షుడు గొరపల్లి రాము, ఎస్.కోట పట్టణ టీడీపీ కార్యదర్శి ఆడారి రమేష్ నాయకులు పైడిబాబు, మంగరాజు, శ్రీనురాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రెడ్డిపేటలో ఇంటింటికి అయోధ్య అక్షింతలు

గుర్ల, జనవరి 11 ప్రభాతవార్త



మండలంలోని దేవుని కనపాక పంచాయతీ మధుర రెడ్డిపేట (అంజనాద్రిపురం) గ్రామంలో ఇంటింటికి అయోధ్య అక్షింతలను కర్రోతు శరత్‌కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శరత్‌కుమార్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామంతా అక్షింతలు అందేవిధంగా చేశారు. ఈ నెల 22న అయోధ్య రామ మందిరం ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామానికి అక్షింతలు చేరడంతో భక్తి శ్రద్దలతో గ్రామంలో ప్రజలు సహకారంతో పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయం నిర్మాణ కర్త శరత్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజానికి జానకి రాముడు స్పూర్తి దాయకంగా కావాలని సూచించారు. రామ మందిరం నిర్మాణంతో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయన్నారు. అయోధ్యలో రామ మంద్రి ప్రారంభనకు తాను వెళ్ళనునన్నట్లు తెలిపారు.

## చంద్రబాబు పర్యటనతో వైసిపిలో వణుకు మొదలైంది : మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జనవరి 11 ప్రభాతవార్త



రాష్ట్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు నిర్వహిస్తున్న పర్యటనలతో వైసిపి ప్రభుత్వానికి వణుకు మొదలైందని ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. చంద్రబాబు బొబ్బిలి పర్యటన విజయవంతం కావడంతో గురువారం ఎస్.కోటలో కోళ్ల విలేకర్ల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు వైసిపి ప్రభుత్వ చేస్తున్న అన్యాయాలు, దౌర్జన్యాలు అక్రమాలను వివరించేందుకు చంద్రబాబు రా కదలిరా కార్యక్రమం నిర్వహిస్తున్నారని దీంతో సీఎంకు ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. అలాగే బొబ్బిలి సభలో పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తకలు కోళ్ల ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపిపి రమణాజీ,మండల టీడీపీ అద్యక్షుడు జి.ఎస్.నాయుడు, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, రాష్ట్ర ఐటిడిపి క్యాదర్శి సి.హెచ్ కిరణ్, పట్టణ అద్యక్షుడు కె.మల్లేశ్వరరావు, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలి

గరుగుబిల్లి, జనవరి 11 ప్రభాతవార్త



మండలంలోని తోటపల్లి జట్టు ట్రస్టు నూతన కార్యాలయ ప్రాంగణంలో గుమ్మలక్ష్మీపురం డివిజన్ చెందిన గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కొమరాడ, కురుపాం, జి.ఎల్.పురం మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి డిపిఎం షణ్ముఖరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ చేస్తున్న రైతులు తమ క్షేత్రాలను పంటల దిగుబడిని పెరిగేటట్లు కార్యకర్తలు అందుబాటులో ఉండి తగు సూచనలు, సలహాలు ఇస్తూ జీవామృతాలు తయారు చేసి ఉపయోగించేటట్లు చేయడం జరిగిందన్నారు. పురుగులు తెగుళ్ళు రాకుండా కషాయాలు, ద్రావణాలు తయారు చేసి పిచికారి చేయించేటట్లు చేయడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. జీడి, మామిడి పండ్ల తోటలలో పంచగవ్య, పుల్లటి మజ్జిగ తయారు చేసి పిచికారి చేయడం వల్ల దిగుబడులు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నెచరల్ పార్మింగ్ అసోసియేట్లు వై.తిరుపతి, జి.అన్నపూర్ణ, శ్రీనివాసరావు, దేవి ప్రసాద్, ఎంటిఎల్ గణేష్ శరత్ చంద్ర, వెలుగు సిసి కృష్ణ మండల ఇన్‌చార్జిలు ఎస్.ప్రసాద్, బి.ధనుంజయరావు, వి.పోలినాయుడు, పి.నరేష్ మాస్టర్ ట్రైనిలు పాల్గొన్నారు.

## 13న మండల స్థాయి ముగ్గులు పోటీలు

కొత్తవలస, జనవరి 11 ప్రభాతవార్త



సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ ఆధ్వర్యంలో ఈ నెల 13న కొత్తవలస మండలస్థాయి ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు టీడీపీ కొత్తవలస మంల అధ్యక్షుడు గొరపల్లి రాము తెలిపారు. కొత్తవలసలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడిమా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందు సాంప్రదాయ విలువలు పెంపొందించే దిశగా, మహిళలను చైతన్యవంతం చేసేందుకు గాను ఈ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటరీ మహిళా విభాగం అధికార ప్రతినిధి గొరపల్లి వేళంగణి సుజాత పర్యవేక్షణలో జరగనున్న ఈ పోటీలకు ప్రముఖ వైద్యులు డాక్టర్ గార్గీదేవి, న్యాయవాది డివిఎల్.దేవి, కొత్తవలస ఎస్.ఐ బొడ్డు దేవి తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధమ బహుమతి 8 వేలు, ద్వితీయ బహుమతి ఐదు వేలు, తృతీయ బహుమతి మూడుఏలు, నాలుగు, ఐదు బహుమతులుగా రెండు నగదు బహుమతిగా అందజేస్తామన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో జగనన్న తోడు లైవ్ టెలికాస్ట్

సాలూరు, జనవరి 11 ప్రభాతవార్త



నిరుపేదలైన చిరు వ్యాపారస్తులకు వారి కాళ్లమీద వారు నిలబడటానికి జగనన్న తోడు పథకం వరుసగా 8వ విడత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి గూడెం నుంచి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలోకి నేరుగా అమౌంట్ అందిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మెప్మా సీఎంఎం పుష్పా ఆధ్వర్యంలో పట్టణ మున్సిపల్ కార్యాలయం భవనం మీద ఉన్న రూమ్‌లో డిజటల్ స్క్రీన్ ఏరాట్టఉ చేసి లైవ్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా కమిషనర్ జయరాం, వైస్ చైర్మన్ వంగ పండు అప్పలనాయుడు హాజరయ్యారు. సాలూరు అర్బన్ చిరు వ్యాపారస్తులు 995 మందికి సుమారు రెండు లక్షల 14 వేల 234 రూపాయలు నేరుగా వారి బ్యాంకు అకౌంట్లో పడుతుందని మెప్మా సీఎంఎం పుష్ప స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఒ గణపతి, ఆరపిలు సిబ్బంది పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థుల గృహ సందర్శన

బాడంగి, జనవరి 11 ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాడంగి ఉపాధ్యాయులందరూ జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశానుసారం పదోతరగతిలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పది రోజుల సంక్రాంతి శెలవుల్లో వివిధ గ్రామాల్లో ఉన్న విద్యార్థుల గృహాలను సందర్శించి విద్యార్థులు సక్రమంగా చదివేటట్లు వారికున్న డౌట్స్ క్లియర్ చేయటానికి తల్లిదండ్రులు విద్యార్థుల చదువుపట్ల తగు శ్రద్ధ తీసుకునేటట్లు సూచనలు చేయటానికి ఉపాధ్యాయులు వివిధ గ్రామాలలో చదువుతున్న విద్యార్థుల గృహాలకు వెళ్లటం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్మంలో గజరాయునివలస, కామన్నవలస గ్రామాలను ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, ఫిజిక్స్ ఉపాధ్యాయుడు కేతిరెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అసత్యాలు సత్యాలు చేయగలరా చంద్రబాబు : ఎమ్మెల్యే

బొబ్బిలి, జనవరి 11 ప్రభాతవార్త




అసత్యాలు సత్యాలుగా చెప్పగల సమర్థుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌పైన, ఎమ్మెల్యే పైన తీవ్ర ఆరోపనులు చేయడంపై ఆయన మాట్లాడుతూ దేశచరిత్రలోని సిఎం ఇచ్చిన వాగ్ధానాలు శతశాతం సాధించిన ముఖ్యమంత్రి ఎక్కడ లేడని చంద్రబాబు పదవీకాలంలో ఏమిసాధించారని అన్నారు. బొబ్బిలి నియోజక వర్గం గురించి,విజయనగరం జిల్లా అభివృద్ధి గురించి ఆవగాహన లేని ఆరోపనులు మాను కోవాలని అన్నారు.తోటపల్లి ప్రోజెక్టు 90శాతం వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సాధ్యమైయిందని అన్నారు.బోగాపురం ఎయిర్‌ఫోర్ట్ ఆశోక్‌గజపతి ఎంతవరకు సాధించారో తెలియదా అన్నారు. 175సాధించడానికి మానాయకుడు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమేప్రభుత్వలక్ష్యం చేసుకొని అన్నివర్గాలకు ఇతోధికంగా లబ్ధిచేకూరుస్తున్నారన్నారు. బొబ్బిలిలో చెరువులు కబ్జా చేసింది వారిపాలనలోనే జరిగిందన్నారు. మంత్రి బొత్ససత్యానారాయణకు చంద్రబాబు విమర్శించే స్థాయిలేదన్నారు.రాష్ట్రంలో మన జిల్లాఒక్కతెలుగుదేశం అభ్యర్దిని ప్రకటించలేని అసమర్దుడన్నారు. బొబ్బిలి రాజులు అది చేస్తాం.. ఇది చేస్తామని ప్రగల్బాలే తప్ప వైసిపి జెండా ఎగురవేయాడానికి మాపార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలే కారణమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీకృష్ణారావు, మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు, వైస్‌చైర్మన్ మురళీకృష్ణ చోడిగంజి రమేషనాయుడు ,వైసిపినాయకులు శంబంగి వేణుగోపాలనాయుడు ఇతరనాయకులు పాల్గొన్నారు.

## పండుటాకుల మోముల్లో తొణికిసలాడిన దరహాసం

గరివిడి, జనవరి 11 ప్రభాతవార్త

కొత్త ఏడాది సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్న వేళలో పెరిగిన పింఛన్ పైకం పొందిన పండుటాకుల్లో ఆనందం పెల్లిబికుతోంది. ఏ ఆసరా లేని జీవితాలకు ప్రభుత్వం ఆసరా కల్పిస్తూ తమ జీవతాల్లో వెలుగు నింపుతుండటంతో అవ్వా తాతల మోముల్లో దరహాసం తొణికసలాడుతోంది. వృద్దాప్యంలో అవయవాలు సహకరించక ఏ పని చేయలేని నిస్సహయక స్థితిలో పట్టెడు మెతుకులు సముపార్జించుకోలేని దుర్భర దారిద్ర్యంలో కొట్టుమిట్టాడే బతుకులకు వెలుగు నిచ్చే ఆసరా పింఛనర్లు మంజూ వేలకు పెంచి ఆదుకోవడంతో వృద్దుల మోముల్లో చిరు మందహాసం వ్యక్తం అవుతోంది. ఇక్కసారిగా మూడు వేల పింఛన్ అందుకున్న వృద్దులు, వితంతువులు, ఇతర లబ్దిదారుల్లో పెక్కు సంతోషం ఆవిష్కృతమైంది. 30 ఏళ్లు కర్మాగారాల్లో పని చేసే శ్రమ జీవులు మూడు వేల పింఛన్‌కి నోచుకోని స్థితిలో ఉన్న సమయంలో ప్రభుత్వం మూడు వేలు పింఛన్ ఇచ్చి తమను ఆదుకుందాని వారు సంబరాలు జరుపుకున్నారు. కొత్త ఏడాది ఆగమనం, సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్న వేళలో అవ్వాతాతల వితంతువులు ఇతర పింఛన్ లబ్దిదారులు ఆనందోత్సహాలతో పింఛన్ సంబరాలు జరుపుకోవడం ముదావహం.

## అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న రైతులు

### స్థలాన్ని పరిశీలించిన అధికారులు

వేపాడ, జనవరి 11 ప్రభాతవార్త



ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడం అక్రమణలకు గురికాకుండా చూడాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో చేసిది లేక రైతులే స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న సంఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. వేపాడ మండలం పెదగుడిపాల రెవెన్యూ పరిధిలో ఆర్.అండ్.బి రహదారి, తాడాన వాని చెరువును అనుకుని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి లేఅవుట్‌ను వేయడానికి పావులు కదిపారు. ఆ మేరకు చెరువు గర్భంలో వంతెన కూడా నిర్మించారు. ఈ నేపథ్యంలో చెరువు గర్భంలో వంతెన కూడా నిర్మించారు. ఈ నేపథ్యంలో చెరువు గర్భంలో ఎటువంటి అనుమతులు లేకుంఆ ఈ వంతెన నిర్మిస్తున్నారని పనులు నిలుపు చేయాలని స్థానిక సర్పంచ్ గొటివాడ దేవి, ఆయుకట్టు రైతు సంఘం గౌరవాధ్యక్షుడు శంకరవంశం బలరాం జనాదేవ్‌రాజు, పలువురు ఆయకట్టు రైతులు రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు గత ఏడాది ఫిర్యాదు చేసినట్లు ఆయకట్టు సంఘం అద్యక్షుడు భోజంకి అప్పారావు విలేకర్లకు తెలిపారు. ఈ ఫిర్యాదుపై ఎస్.కోట సబ్‌డివిజన్‌కు చెందిన ఇరిగేషన్ అధికారులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారని, ఈ పనులకు ఎటువంటి అనుమతులు లేవని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు నివేదిక పంపించినా నేటి వరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో లేఅవుట్ యజమానులు వారి స్థలానికి ప్రహరీ గోడ నిర్మించడానికి ఉపక్రమించారు చెరువు గర్భంలో వంతెన నిర్మించినా ఎవరూ ఏమీ చేయలేకపోయారని తమకు రాజకీయ నేతలు అండదండలు ఉన్నాయన్న ఆలోచనతో చెరువు గర్భాన్ని కూడా అక్రమించి లేఅవుట్ ప్రహరీ నిర్మిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రైతులు అక్రమ నిర్మాణాల వద్దకు చేరుకుని ప్రభుత్వ సర్వే నిర్వహించిన అనంతరం మీ స్థలంలోనే ప్రహరీ కట్టుకోవాలని, చెరువు గర్భంలో ప్రహరీ నిర్మిస్తే అంగీకరించని పనులను తక్షణమే నిలిపివేయాలని లేఅవుట్ యజమానికి చెప్పడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు స్పందించి చెరవు గర్భాల అక్రమణలపై తగు చర్యలు తీసకోవాలని ఆయకట్టు రైతులంతా కోరుతున్నారు.

### తహశీల్దార్ వివరణ ...

తాడానివాని చెరువు అక్రమణలపై వేపాడ మండల తహశీల్దార్ కె.ప్రసన్నకుమార్‌ను ప్రభాతతవార్త వివరణ కోరగా బ్రిడ్జి నిర్మాణంపై డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకటన చినరామునాయుడు, ఆయకట్టు రైతులు, జిల్లా కలెక్టర్లు ఆర్జీ పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే చెరువు గర్భాన్ని ఆక్రమించి ప్రహరీ నిర్మిస్తే తక్షణ చర్యలు తీసకుంటామనానరు. ఈ మేరకు గురువారం మండల సర్వేయర్ అప్పలనాయుడు విఆర్ఒ తాతారావును అక్రమణల స్థల పరిశీలనకు పంపించారు. స్థలాన్ని పరిశీలించిన అధికారులు వీలైనంత త్వరగా సర్వే జరిపించి హద్దులను నిర్ణయిస్తామని ఇప్పటి వరకు నిర్మాణాలను నిలుపుద చేయాలని వాచ్‌మేష్, స్థల యజమానికి సూచించినట్లు తెలిపారు.

## చంద్రబాబుకు బొబ్బిలి సీటు బీసీలకు ఇచ్చే దమ్ముందా :శంబంగి

రామభద్రపురం, జనవరి 11 ప్రభాతవార్త



బొబ్బిలి బహిరంగ సభలో పదే పదే వెనుకబడిన బీసీలందరూ తనకి ఆత్మీయులని చెప్పిన చంద్రబాబుకు బొబ్బిలి సీటును బీసీలకు కేటాయించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. బుధవారం సాయంత్రం స్థానిక మండల కేంద్రంలోని వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల మీద అంత ప్రమ ఉనన వ్యక్తి స్థానికంగా 80 శాతం బీసీలు ఉంటే ఓసీల్లో కూడా రెండు శాతం మాత్రమే ఉన్న రాజులకు పెత్తనం అప్పజెప్పడం సబబు కాదన్నారు. బొబ్బిలి సీటును బీసీలకు కేటాయించే దమ్ము ఆనయకుందా అని సవాల్ విసిరారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాని అబద్దాల కోరు చంద్రబాబు అన్నారు. రాజకీయం కోసం నా సోదరుడు తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్న విషయం నియోజకవర్గమంతా తెలుసునని నేను అవినీతి పరుడునని నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మునాయుడు, జెసిఎస్ కన్వీనర్ చింతల సింహచలంనాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు దర్రు పైడిరాజు, కార్యదర్శి మండల సన్యాసిరావు, కార్యవర్గ సభ్యుడు మీసాల రామారావు, గిరడ బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

## ఎస్.కోట వైసీపీ టిక్కెట్ ఎవరికో..?



విజయనగరం, జనవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి

ఎస్.కోట నియోజకవర్గ వైసీపీ రాజకీయం ముదిరి పాకాన పడింది. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి అసమ్మతి రోజు రోజుకీ పెరిగిపోతోంది. ఆయనకి ఈసారి టిక్కెట్ ఇవ్వద్దనే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ పంచాయితీ జిల్లా ఎల్లలు దాటి పార్టీ అధిష్టానం వరకూ కూడా వెళ్ళింది. మంత్రి బొత్సతో పాటు వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి కూడా స్థానిక నాయకులు ఇదే విషయాన్ని తీసుకెళ్ళారు. కడుబండికి టిక్కెట్ ఇస్తే ఓడిపోవడం ఖాయమని కూడా నియోజకవర్గ వైసీపీ నాయకులు బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. అంతేకాకుండా ఆయనకి మళ్ళీ అవకాశం ఇస్తే తాము సహకరించబోమని కూడా ఒకరిద్దరు కరాఖండీగా చెబుతున్నారు. కడుబండికి బదులు మరొకరికి ఛాన్స్ ఇవ్వాలని కూడా హై కమాండ్‌ను కోరుతున్నారు. ఈసారి టిక్కెట్ రేసులో ప్రస్తుత ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుతో పాటు అల్లు జోగినాయుడు, రొంగలి జగనా న్ధం కూడా ఉన్నారు. కడుబండి శ్రీనివాసరావు అందరినీ కలుపుకొని వెళ్ళడం లేదని, దీంతో క్యాడర్ కూడా ఆయన తీరు పట్ల అసంతృప్తిగా ఉందని నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు బాహాటంగానే చెబుతున్నారు. ఆయనకు బదులు ఇంకెవరికి టిక్కెట్ ఇచ్చినా సమిష్టి కృషితో అభ్యర్థిని గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇస్తామని కూడా అంటున్నారు. ఈ నేపథ్యంలో అసంతృప్తులను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇవాళో రేపో విడుదల కానున్న మార్పులు, చేర్పుల జాబితాలో ఎస్.కోట నియోజకవర్గం కూడా ఉండొచ్చనే వాదనలు కూడా అసమ్మతి నేతల నుంచి వినవస్తోంది. ఈసారి నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఆశిస్తున్న ఆశావహులు కూడా ఛాన్స్ కొట్టేసేందుకు గట్టి లాబీయింగే చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ హై కమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## అంగన్వాడీల మద్దతుగా సంఘీభావం తెలిపిన లోకం మాధవి

భోగాపురం, జనవరి 11 ప్రభాతవార్త



అంగన్వాడీ వర్కర్లు నాలుగేళ్ళగా తీరని సమస్యలపై గత 61 రోజులుగా చేస్తన్న నిరవధిక సమ్మెకు మద్దతుగా నెల్లిమర్ల నియోజకవర్గ జనసేనప ఆర్టీ ఇన్‌చార్జి లోకం మాధవి గురువారం భోగాపురం ఎమ్మారో కార్యాలయం అంగన్వాడీ వర్కర్లతో మాట్లాడి ప్రస్తుత ప్రబుత్వం అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మా చట్టం ద్వారా ఏ విధంగా ఇబ్బంది పెడుతుందో తెలుసకున్నారు. అదేవిధంగా మద్దతు తెలపడమే కాకుండా అంగన్వాడీ వర్కర్ల సమ్మె పోరాట నిదికి తనవంతు సహకారం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## డీ పట్టాభూములకు ఫ్రీహోల్డ్ కల్పించింది వైసిపినే

### డిప్యూటీ సీఎం రాజన్నదొర

మక్కువ, జనవరి 11 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై నిత్యం బురదజల్లే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్న ప్రసంగాలు మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. గురువారం మండలంలోని 20 సంవత్సరాలు దాటిని డీ పట్టాదారులకు ఫ్రీ హోల్డ్ ద్వారా లబ్దిదారులకు క్రయ విక్రయాలు జరుపుకునే హక్కును కల్పించి పేదలకు ఉపయోగపడేలా చేసింది సీఎం జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన పట్టాల పంపణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రాజన్నదొర పాల్గొని ప్రసంగించారు. తెలుగుదేశం ప్రభుత్వం 14 ఏళ్ళ అధికారం ముఖ్యమంత్రిగా కొనసాగిన చంద్రబాబునాయుడు చేయలేని స్వర్ణాంధ్ర ఇప్పుడు ఎలా చేస్తారని ఆయన ఎద్దేవా చేశారు. సాలూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్దమని పలుమార్లు సాలూరు బోసుబొమ్మ సెంటర్‌కు చర్చకు రమ్మని టీడీపీ వారికి సవాల్ విసిరినప్పటికీ ఎవరు ముందుకు రాకుండా ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మండలంలోని 733 మంది లబ్దిదారులకు 712 ఎకరాల భూమిని హక్కులు కల్పిస్తూ పత్రాలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వినియోగించుకుని ప్రతి సచివాలయంలో రెండున్నర రోజులు ప్రజలతో గడిపామని డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. 211 రోజుల పాటు కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వం తరపున 20 లక్షలు మంజూరు చేశారన్నారు. దేశం గర్వచదగ్గ కార్యక్రమం అని కేంద్ర మంత్రి తనతో ప్రత్యక్షంగా అన్నారని అంతా కొనియాడుతుంటే రాష్ట్రంలో మాత్రం రాజకీయం కోసం దిగజారుడు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మావుడి శ్రీనివసారావు, వైసిపి మండల నాయకులు రంగు నాయుడు, ఎంపిపి మర్రిపారమ్మ, తహశీల్దార్ సూర్యనారాయణ, ఎంపిడిఒ సూర్యనారాయణర, ఇఒపిఆర్‌డి దేకుమార , ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోడి పందాలపై పోలీసులు దాడులు

### ఎనిమిది మంది అరెస్టు

గరుగుబిల్లి, జనవరి 11 ప్రభాతవార్త




కోడిపందాలపై పోలీసులు నిర్వహించిన దాడుల్లో రెండు కోడిపుంజులతో పాటు 8 మందిని పట్టుకుని అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి ట్రైనీ డీఎస్పీ అజీజ్ అందించిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని సన్యాసిరాజుపేట గ్రామ సమీపంలో గురువారం కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో రెండు కోడిపుంజులో పాటు ఎనిమిది మందిని పట్టుకుని అరెస్టు చేశామని పేర్కొన్నారు. గ్రామాల్లో కోడిపందాలతో పాటు బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ట్రైనీ డిఎస్పీ అజీజ్ హెచ్చరించారు. ఈ దాడుల్లో స్థానిక ఎస్.ఐ వై.అమ్మనరావు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

empty file:Layout 1 1/1/02 5:59 AM Page 1



విక్టరీ వెంకటేష్ 75వ మైల్ స్టోన్, మోస్ట్ ఎవైటెడ్ పాన్ఇండియా మూవీ సైంధవ్...శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలు, ట్రైలర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈచిత్రం జనవరి 13న గ్రాండ్‌గా విడుదలకానుంది.. ఈ నేపథ్యంలో హీరో విక్టరీ వెంకటేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం....



# నిజాయితీగా చేయాలని ప్రయత్నిస్తా

కథకు అవసరమైయ్యే ఎమోషనల్ యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయి.. యాక్ష న్ చాలా నాచురల్‌గా ఉంది.. చాలాఫాస్ట్ పేస్డ్ మూవీ ఇది.. ఇది నాకు ఒక డిఫరెంట్ బ్యాక్‌డ్రాప్ మూవీ అవుతుందని అన్పించింది.. దర్శకుడు శైలేష్ కొలను వర్క్ చేయటం చాలా మంచి అనుభూతి.

**పిల్లలతో కలిసి చాలా సినిమాలు చేశారు కదా... బేబీ సారా నటన ఎలా అన్పించింది?**

పిల్లలతో కలిసి పనిచేయటం నాకు చాలా ఇష్టం.. బేబీ సారాలో స్పార్క్ ఉంది.. అద్భుతంగా నటించింది.

**సైంధవ్‌లోచాలా డిఫరెంట్‌గా కన్పిస్తారని, క్లైమాక్స్ సరికొత్తగా ఉంటుందని విన్పిస్తోంది?**

సైంధవ్ చాలా మంచి కథ.. స్టోరీ నడిచే విధానం చాలా కొత్తగాఉంటుంది... క్లైమాక్స్‌ను ఎక్స్‌ట్రార్డినరీగా డిజైన్ చేశారు. హైలీ ఎమోషనల్‌గా ఉంటుంది... యాక్షన్ సీక్వెన్స్ లను కూడ చాలా బాగా డిజైన్ చేశారు. ఇవన్నీ కొత్తదనం తీసుకొచ్చాయి.

**ఈసినిమా విషయానికొస్తే.. ప్రమోషన్స్‌లో స్టేజీపై డాన్స్‌చేశారు కదా.?**

నాకు సహజంగానే సౌండ్ వింటే కాళ్లు ఆడతాయి... సడన్‌గా వాసు పాట వేసేసరికి అలా వచ్చేసింది.. ఆ బీట్ అలాంటిది (నవ్వుతూ)

**ఈచిత్రంలో ఇంద్రప్రస్థ అనే ఫిక్షన్‌సిటీ, డ్రగ్ కార్టెల్ , గన్స్ డీలింగ్ ఇవన్నీచూస్తుంటే హాలీవుడ్ తరహాలో కొత్తరకం సినిమా అన్పిస్తోంది.. ఈతరహా సినిమా చేయటం మీకు కూడ కొత్త అన్పిస్తోంది.? దీన్ని ఎలాచూస్తారు?**

ఇలాంటి సినిమా నాకు కొత్తే.. డైరెక్టర్ క్రియేటివ్ టీం చాలా కొత్త ఆలోచనతో వచ్చారు. సైంధవ్ వరల్డ్ బిల్డింగ్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.. సైంధవ్ తర్వాత ఈ తరహాలో ఇంకొన్ని కథలు వచ్చే అవకాశం ఉంది.

**75 సినిమాల కెరీర్‌లో ఒక్క వివాదం లేకుండా మీ ప్రయాణం సాగటం ఎలా సాధ్యమైంది?**

అది ఎలా అని తెలుసుంటే అందరికీ చెప్పేవాడిని (నవ్వు తూ),. నిజంగా నాకు తెలియదు. చిన్నప్పటి నుంచి ఎవరికీ అసౌకర్యం కల్గించకూడదనే మనస్తత్వం నాది.. స్కూల్, కాలేజీలో కూడ ఇలానే ఉండేవాడిని..

**సైంధవ్.. మీ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం కదా.. ఆ ఒత్తిడి ఏమైనా ఉందా?**

నాకు ఆ ఒత్తిడి ఏమీ లేదు.. 75 అనేది నెంబర్ మాత్రమే.. అయితే ఒక కెరీర్‌లో50, 75, 100 నెంబర్స్ సహజంగానే ఒక మైల్‌స్టోన్‌లా అనుకో వచ్చు.. నావరకూ.. ఆ సమయానికి వచ్చింది.. నాకు నిజాయితీగా చేయా లని ప్రయత్నిస్తాను.. ప్రతిసినిమా ప్రత్యేకమే... ప్రతిసినిమాకు కష్టపడి పనిచేయాలి.. ఇంకా చాలా దూరం ప్రయాణంచాలి

**దర్శకుడు శైలేష్ కథ చెప్పినపుడు మీకు నచ్చిన అంశం ఏంటి?**

చాలా బ్యూటిఫుల్ డాటర్ సెంటిమెంట్ ఉంది.. రెగ్యులర్‌గా కాకుండా

**స్వామి వివేకానంద సినిమా గురించి చెప్పండి?**

ఆ స్క్రిప్ట్ ఒక లెవల్ వరకు వచ్చింది. ఇద్దరు మేకర్స్ చేస్తున్నారు.. అయితే స్క్రిప్ట్‌పై వాళ్లకి పూర్తిస్థాయి సంతృప్తి రాలేదు.న

**తదుపరి చిత్రం గురించి?**

రెండు, మూడు కథలున్నాయి.. ఇంకా ఏమీ లాక్ చేయలేదు... అందరికీ హ్యాపీ సంక్రాంతి... ఈ సంక్రాంతికి నాలుగు సినిమాలు వస్తున్నాయి.. నాలుగు సినిమాలు అద్భుతంగా ఆడాలి.. అందరూ ఆనందంగా ఉండాలి.. థాంక్‌యూ సో మచ్...

# ఈ సారి పండక్కి క్రిష్టయ్య వస్తున్నాడు. .. బాక్సాఫీసు కొడుతున్నాడు..



vaartha.com

కింగ్ అక్కినేని నాగార్జున హోల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ.. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది.. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందించారు.. ఆషిక రంగనాథ్ హీరోయిన్... అల్లరి నరేష్, రాజ్‌తరుణ్, రుక్సర్ థిల్లాన్,మిర్నా మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి గ్రాండ్‌గా నిర్మించారు.. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, సంక్రాంతి అంటే సినిమా పండుగ అని అన్నారు. టివిలు వచ్చినపుడు సినిమాలు ఇంక చూడరని అన్నారని, తర్వాత ఫోన్లు వచ్చాయి,, చూడ రని అన్నారని, డివిడిలు,డిజిటల్ వచ్చిన తర్వాత చూడరని అన్నారని, కానీ ప్రేక్షకులు సినిమాలుచూస్తూనే ఉన్నా రని తెలిపారు. ఓటిటి వచ్చిన తర్వాత చూడరని అన్నారని, కానీచూస్తూనే ఉన్నారని అన్నారు.. పండుగ రోజు సినిమా చూడటం అనేది ఆనవా యితీగా మారిందన్నారు. నాలుగు సినిమాలు వచ్చినా చూస్తారని తెలిపారు. తెలుగువారికి సంక్రాంతి అంటే సినిమా పండుగ అని అన్నా రు. . ఈ సంక్రాంతికి నాలుగు సినిమాలు వస్తున్నా యని తెలిపారు.. ఆయా సినిమాల హీరోలకు ఆల్‌ది బెస్ట్ చెబుతు న్నారని పేర్కొన్నారు. మేం నా సామిరంగతో వస్తున్నామని తెలి పారు. మీకు సినిమా నచ్చుతుందని పేర్కొన్నారు. ఈ పండక్కికూడా అలాగే ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు.. మా సినిమాకు స్టార్ కీరవాణిగారు అని తెలిపారు.. బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ పాటలను అందించారని, ఈసినిమాను మూడు నెలల్లో పూర్తి చేశామంటే.,ఆయన మా వెనుక ఉండి ముందుకు నడిపించారని తెలిపారు. కొత్త దర్శకుడు అజయ్ బిన్నీ వెన్నుతట్టి ఆయన వెనుక ఉండి కీరవాణి, చంద్రబోస్ గార్లు ప్రోత్సహించారని తెలిపారు.. మూడు నెలల పాటు టీం అంతా కష్టపడి ఒక ఫ్యామిలీలా ఉండి ఈసినిమా తీశామ న్నారు. మూడు నెలల్లో సినిమాతీయటం అంటే అంత ఈజీ కాదని, కానీ చేశామని తెలిపారు.. ఈ కష్టం ఫలించిందా? లేదా? అన్నది జనవరి 14న తెలుస్తుందని తెలిపారు. సెప్టెంబర్20న నాన్నగారి పుట్టిన రోజుకు ఆయనకి వందేళ్లు వచ్చిన రోజున ఆయన విగ్రహం ఆవిష్కరించి నపుడు ఆయనకి నమస్కరించుకున్నపుడు ఆయన నా మనసులోచెప్పిన మాట వెళ్లి సినిమా చెయ్..నా సామిరంగ అన్నారని తెలిపారు. ఆయన చెప్పిన ధైరనయంతోనే సినిమాను పూర్తిచేశా మని అన్నారు. ఈ టీం గురించి, వాళ్లు పడిన కష్టం గురించిఇపుడు చెప్పనని, సక్సెస్ మీట్‌లో చెబుతానని నాగార్జున అన్నారు. మూడు నెలల్లో సినిమా ఎలా తీయచ్చో.. అనేది ఒక పుస్తకం కూడా రాసిస్తా మన్నారు. సినిమా విడుదల సందర్భంగా అక్కినేని అభిమానులకు ఒకమాట చెప్పాలని, ఈసారి పండక్కి కిష్టయ్య వస్తున్నాడు. బాక్సాఫీసు కొడుతున్నాడు.. అంద రికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని తెలిపారు. కార్యక్రమంలో హీరో అల్లరి నరేష్, హీరో రాజ్‌తరుణ్, దర్శకుడువిజయ్ బిన్నీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, చంద్రబోస్, ఆషిక రంగనాథ్, రుక్సర్ థిల్లాన్,మిర్నామీనన్ తదితరులు మాట్లాడారు.

**-'నా సామిరంగ' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో కింగ్ అక్కినేని నాగార్జున**

# లావణ్య త్రిపాఠి 'మిస్ ఫర్ఫెక్ట్'



ఇటీవల ఎన్నో సూపర్‌హిట్ వెబ్‌సిరీస్‌లు అందించి ఓటిటి లవర్స్‌కు ఫేవరేట్‌గా మారిన డిస్నీ ప్లస్ హాట్‌స్టార్.. మిస్ పర్ఫెక్ట్ అనే మరోసరికొత్త సిరీస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.. ఈ వెబ్‌సిరీస్‌లో లావణ్యత్రిపాఠి, అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మిస్ పర్ఫెక్ట్ వెబ్‌సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్ల గడ్డ నిర్మిస్తున్నారు.. విశ్వక్ ఖండేరావ్ దర్శ కత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ వెబ్‌సిరీస్ టీజర్‌ను రిలీజ్ చేశారు.. మిస్ పర్ఫెక్ట్ టీజర్ చూస్తే, తను చేసే ప్రతి పనిలో, తనచుఉరట్టూ ఉన్న ప్రతి విషయంలోన పర్ఫెక్షన్ కోరుకునే యువతిగా లావణ్య కన్పించింది.. ఆమె పొరుగింట్లో ఉండే కుర్రాడు అభిజీత్ కూడ ఇలాగే ప్రతిపని పర్ఫెక్ట్‌గా చేయా లనుకుంటాడు.. వీళ్లిద్దరి ఫ్యామిలీ మెంబర్స్, ఫ్రెండ్స్, చుట్టూ అల్లుకున్న హిలేరియస్ ఎంటం ర్టైనింగ్ కథే మిస్ పర్ఫెక్ట్. వెబ్‌సిరీస్ అని టీజర్‌తో తెలుస్తోంది.. త్వరలో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ వెబ్‌సిరీస్ స్ట్రీమింగ్ కానుంది..

# కాలభైరవ గాత్రంతో హనుమాన్ చాలీసా



దిలెజెండ్ ఆఫ్ హనుమాన్ సీజన్3 కోసం హనుమాన్ చాలీసా అన్‌వెర్షన్ కోసం తన గాత్రాన్ని ప్రముఖ గాయకుడు కాలభైరవ అందించటం ద్వారా కొత్త ప్రాముఖ్యతను తీసుకొచ్చా రు.. హనుమాన్, రావణుడి మధ్య తీవ్రమైన ముఖాముఖీని కలిగి ఉన్న ది లెజెండ్ ఆఫ్ హనుమాన్ యొక్క కొత్త సీజన్ త్వరలోవిడుదల కానుంది.. డిస్నీప్లస్‌హాట్‌స్టార్ పవిత్ర హను మాన్‌చాలీసా యొక్క హృదయపూర్వక వెర్షన్‌ను ఆవిష్కరిం చింది... ఈ పాటను నిర్మించటమే కాకుండా తన గాత్రాన్ని అందించిన కాలభైరవ ప్రతిభతో కూడిన ఈసంగీత ప్రదర్శనలో పివిఎన్ఎస్ రోహిత్, మనోజ్ శర్మ, అరుణ్ కౌండిన్య, హైమత్ మహమ్మద్, లోకేశ్వర్, రవిప్రకాష్, సాయి సాకేత్‌లు కూడ తమ గాత్రాన్ని అందించారు.. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారం కానున్న దిలెజెండ్ ఆఫ్ హనుమాన్ సీజన్3ని గ్రాఫిక్ ఇండియా, శరద్ దేవరాజన్, జీవన్ జె. కాంగ్ మరియు చారువి అగర్వాల్‌లు నిర్మాతలుగా వ్యవహరించారు. ప్రఖ్యాత కళాకారుడు శరద్ కేల్కర్ రావణ్‌కి గాత్రదానం చేశారు. పురాణ విజయాలు, ఉల్లాసకరమైన సాహసాలను వీక్షిస్తూ, దృశ్య మాన ప్రయాణాన్ని ప్రారంభించింది.. ఈకార్యక్రమం ప్రత్యేకంగా జనవరి 12 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మాత్రమే ప్రసారం కానుంది.

# ఎమోషనల్ థ్రిల్లర్ 'ఆరంభం'



మోహన్ భగత్, సుప్రిత సత్య నారాయణ, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలకపాత్రల్లో నటిస్తున్న సినిమా ఆరంభం.. ఈసినిమాను ఏవీటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అభిషేక్ వీటి నిర్మిస్తున్నారు.. అజయ్ నాగ్.వి. దర్శ కత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆరంభం సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా రిలీజ్ చేశారు... జైలు నిర్బంధం నుంచి తప్పించుకున్న సాహసం గల ఒక యువకుడి కథే ఆరం భం.. అన్యాయంగా అతన్ని ఎందుకు జైల్లో బంధించారు.. ఆ కుట్ర వెనుక ఉన్నది ఎవరు. ఈనిర్బంధం నుంచి ఆ యువకుడు ఎలా తప్పించుకున్నాడు అనే అంశాలతో ఆసక్తికరంగా ఆరంభం సినిమా రూపొందు తోంది... త్వరలో ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేయనున్నారు.




# 'హను-మాన్' గర్వంగా చెప్పుకునే సినిమా: ప్రశాంత్ వర్మ

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్‌హీరో మూవీ 'హను-మాన్'... తేజ సజ్జ హీరోగా నటించిన ఈచిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న (శుక్రవారం)ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో దర్శకుడు ప్రశాంత్‌వర్మ మీడియాతో మాట్లాడారు..

**'హను-మాన్' పాత్ర కోసం తేజని ఎలా మౌల్డ్ చేశారు?**



తేజ నాకంటే సీనియర్... తనకి యాక్టింగ్ నేర్పించాల్సిన అవసరం లేదు.. (నవ్వుతూ), అయితే హనుమాన్ కోసం తేజని మేకోవర్ చేయించాను.. జాంబీరెడ్డిలోసిటీ బాయ్‌గా కన్పిస్తాడు.. ఇందులో పల్లెటూరి కుర్రాడిలా కన్పిస్తా డు. మేకోవర్ సెట్ అయిన తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూడలేదు.. ఈ సినిమా కోసం తేజ చాలా కష్టపడ్డాడు. ఇది పూర్తయ్యే వరకు మరోసినిమా ఒప్పుకోలేదు.. 'హను-మాన్'పై నాకంటే ఎక్కువ హోప్స్ పెట్టుకున్నాడు తేజ.

**ఈసినిమా తొమ్మిది నెలల్లో పూర్తిచేయాలని అనుకున్నారు కదా.. కానీ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవటానికి కారణం?**

విఎఫ్ఎక్స్ గురించిపూర్తిగా తెలుసుకున్నాను. కానీ సినిమా స్టార్ట్ చేసిన తర్వాత అందులోసాధకబాధకాలు ఇంకా బాగా అర్థమ య్యాయి... జాంబీరెడ్డి 50 షాట్స్ ఉంటాయి.. ఇందులో 1600 షాట్స్ ఉన్నాయి... పైగా విఎఫ్ఎక్స్ కంపెనీ వాళ్లు అనుకున్న సమయానికి వర్క్‌ని ఇవ్వలేకపోయారు.. ఇంకా సమయం కావాలని అడిగారు.. ఈ జర్నీలో చాలా నాలెడ్జ్ వచ్చింది... ఇకపై విఎఫ్ఎక్స్ ఉన్న సినిమా ఫాస్ట్‌గా తీయగలను.

**'హను-మాన్' మూవీలో ఉండే కొత్తదనం ఏంటి?**

'హను-మాన్' సూపర్ హీరో ఫిల్మ్.. టెంప్లెట్‌లోనే ఉంటుంది... కొత దనం ఏమిటంటే.. ఇది మన తెలుగు సినిమా స్టయిల్ ఆఫ్ మేకింగ్‌లో ఉంటుంది. బ్యాట్ మ్యాన్ లాంటి సినిమాను రాజమౌళి గారు చేస్తే ఎలా ఉంటుందోఅలా ఉంటుంది... మరోలా చెప్పాలంటే కేజీఎఫ్‌లో యష్‌ని ఎలాచూపించారో నేను హనుమంతుడిని అలా చూపించబోతున్నాను.

**నిర్మాత నిరంజన్‌రెడ్డి గారు గురించి?**

నిరంజన్‌రెడ్డిగారు చాలా పాజిటివ్ పర్సన్.. సినిమాను చాలా గ్రాండ్ గా తీయాలనే అభిరుచి ఉన్న నిర్మాత..అవసరమైతే స్పానిష్ లో కూడ పాటలు చేయిద్దామని అన్నారు. ఆయనకి పెద్దసినిమాలు చేయాలనే తపన ఉంది.

**బాలకృష్ణగారికి కథ చెప్పారని విన్నాం..అది మీ సినిమాటిక్ యూనివర్స్‌లో ఉంటుందా?**

బాలకృష్ణగారికి కథచెప్పాను.. అది యూనివర్స్ లో పెట్టొచ్చు.. స్టాండ్‌ఎలోన్‌గా చేయొచ్చు... అది బాలకృష్ణగారి నిర్ణయం బట్టి ఉంటుంది.



# శ్రీకాళహస్తిలో సంక్రాంతి సంబరాలు

**శ్రీకాళహస్తి, జనవరి 11 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు నిరుపేదల జీవితాల్లో సంక్రాంతిని సంతరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెంచిన పెన్షన్ నిరుపేదలకు పండగ సంబరాలకు ఊతం ఇస్తుంది. దాంతో నిరుపేదల్లో కొనుగోలు శక్తిని పెంచుతుంది. ఈ ఏడాది సంక్రాంతి వ్యాపారాలు బుధవారం వరకు వెల వెల బోయినా గురువారం మధ్యాహ్నం నుంచి పట్టణంలోని రెండు మాల్స్ ఆఫర్స్‌తో అదుర్స్ కల్గిస్తుంది. దాంతో వందలాది బట్టల షాపుల్లో గతంలో ఇసుకేస్తేరాలనంత రద్దీ ఉండేది. అయితే మాల్ ఏర్పాటుతో దుకాణాలు వెల వెల బోతున్నాయి. పట్టణంలో రోజు రోజుకు బట్టల షాపుల సంఖ్య పెరుగుతుంది. అయినా రద్దీ తగ్గటం లేదు. గురువారం పట్టణంలోని నెహ్రూవీధి, పాతనెల్లూరుబస్టాండు, ఆర్‌టిసి సర్కిల్ వద్ద జనం గుంపులు, గుంపులుగా కనబడ్డారు. అయితే కిరాణ షాపులు మాత్రం సాదాసీదాగా కనబడింది. కానీ కొత్తగా ఏర్పాటు చేసిన రియల్స్ న్ మార్టు మాత్రం కిట కిట లాడింది. దాంతో పట్టణంలోని సూపర్‌బజార్‌లు, హోల్‌సేల్ షాపుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

**మారుతున్నవ్యాపార కేంద్రాలు:** ఒకప్పుడు వ్యాపార కేంద్రంగా బహదూరుపేట ఉండేది, క్రమంగా ఆ ప్రాంతానికి సంబంధించిన ప్రాభవం తగ్గింది. మున్సిపల్ మార్కెట్ తేరువీధిలో ఉండటంతో ఆ వీధిలో వ్యాపారాలు జోరుగా సాగేవి. కిరాణ బట్టల షాపులు ఇక్కడే కేంద్రీకృతమయ్యాయి. అయితే ఈ ప్రాంతం ప్రాభవం తగ్గింది. ఒకప్పుడు మున్సిపల్ కూరగాలయ మార్కెట్‌తో కళ కళ లాడిన తేరువీధి నేడు లాడ్జిలకు నిలయంగా మారింది. కారణం దేవస్థానంలో రాహుకేతుదోష నివారణ పూజలకు వచ్చే భక్తులకు బస కారణంగా ఈ వీదిలో గృహాలు కూడా లాడ్జిలుగా మారాయి. దాంతో వ్యాపార కేంద్రాలు మూతపడ్డాయి, లాడ్జిల వ్యవస్థ రూపుదిద్దుకుంది. అంతేకాక ఈ ప్రాంతంలో పోలీసులు ట్రాఫిక్ ముసుగులో విఐపిలు వస్తారనే భావంతో రోడ్డుపక్కనన దుకాణాలను అనుమతించకపోవటంతో పండగ వ్యాపారాల్లో ఈ వీధి వెల వెల బోతుంది.

**బాబూఅగ్రహారం నుంచి పాత నెల్లూరుబస్టాండు వరకు విస్తరణ:** ప్రస్తుతం వ్యాపారాలకు రెండు కేంద్రాలు ప్రధానంగా మారాయి. తొట్టంబేడు, బుచ్చినాయుడు కండ్రిగ, కెవిబిపురం మార్గంలోని ప్రజలు ఆర్‌టిసి బస్టాండు నుంచి పాత నెల్లూరుబస్టాండు, నెహ్రూవీధి, బాబూ అగ్రహారం వద్ద రోడ్డు సైడు వ్యాపారాలకు అనుమతించారు. అన్ని రకాల దుకాణాలు మజిలీగా ఇక్కడ ఏర్పడుతున్నాయి. ఇక్కడ ప్రతి రోజూ ట్రాఫిక్ స్థంభించిపోతుంది. ఇక శ్రీకాళహస్తి మండలంలోని గ్రామాలకు చెందిన ప్రజలు పానగల్ ప్రాంతంలోని దుకాణాలకు పరిమితమౌతున్నారు. ఇక నెహ్రూవీధిలో బట్టల షాపులు కనీసం ఓ పాతిక వెలవటం మజిలి దుకాణాలకు కేంద్రంగా మారింది. వ్యాపారాలన్నీ అక్కడే కేంద్రీకృతమౌతున్నాయి.

**ట్రాఫిక్‌చిత్తడిలో శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తిలో పండగల సందర్భంగానే కాకుండా సాధారణ సమయాల్లో కూడా ట్రాఫిక్ స్థంభిస్తుంది. పోలీసులు వన్‌వే ట్రాఫిక్‌ను రక రకాలుగా అమలు చేస్తున్నారు. పాత నెల్లూరుబస్టాండు నుంచి పెద్దమసీదు వీధిలో నుంచి ట్రాఫిక్‌ను మళ్ళించారు. ఇక్కడ ముఖ్యంగా ఓ టోకు నూనె వ్యాపారి, మరో ట్రాన్స్‌పోర్టు తో ప్రతినిత్యం సమస్యగా మారింది. గురువారం మధ్యాహ్నం రద్దీ సమయంలో నూనె టోకు వ్యాపారి లారీని నడిరోడ్డు మీద నిలబెట్టి అన్‌లోడ్‌చేసుకుంటూ గంటల తరబడి నిలబెట్టడంతో వాహన చోదకుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

ఇక పెద్దమసీదు వీధి చివరన జయరామారావు వీధి మలుపు వద్ద ఓ బేకరి, బిరియాని కేంద్రాలు, మరో ఫ్రూట్ స్టాల్ ఎదురుగా పార్కింగ్ సదుపాయం లేదు. అయితే అక్కడ మలుపు ఇటు అటు వచ్చే వాహనాలు కలుస్తాయి. ఇక దుకాణాలకు పార్కింగ్ లేనందువల్ల వాహన చోదకులు తలలు పట్టుకుంటున్నారు. మరి పోలీసులు ఈ రెండు దుకాణాల వద్ద ఎందుకు మౌనం వహిస్తారో ముక్కంటీశునికే ఎరుక. ఇలా ప్రతి నిత్యం జనం ట్రాఫిక్‌తో తల్లడిల్లుతున్నారు. గురువారం పండగ కొనుగోళ్ళకు వచ్చిన జనంతో గందరగోళంగా మారింది.




# మావోల ఇలాఖాలో పోలీసుల వాలీబాల్ పోటీలు

## మన్యం క్రీడాకారుల నుండి అనూహ్య స్పందన

## క్రీడా ప్రాంగణంలోనే ఉచిత మెగా వైద్యశిబిరం

**చింతూరు, జనవరి 11 ప్రభాతవార్త** ఎపిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులను ఆనుకొని ఉన్న అల్లిగూడెం అనే మారుమూల మన్యం పల్లెలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వాలీబాల్ పోటీలతో పాటు , ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఎయస్ఆర్ జిల్లా యస్.పి. తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు రంపచోడవరం ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి, చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా ఆధ్వర్యంలో ఈ పోటిలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమములో ఓయస్‌డి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఏడుగురాళ్ళపల్లి నుండి మల్లంపేట, మల్లేపేట నుండి తెలంగాణా సరిహద్దు వరకు తారురోడ్డు మంజూరు చేయించామని, త్వరలో రహదారి నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని ఆయన అన్నారు. అల్లిగూడెం గ్రామానికి ప్రత్యేక మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మిస్తున్నామని, ఆరుగ్రామాలకు కరంటు సౌకర్యం కల్పిస్తున్నామని, మల్లంపేట వరకు మళ్ళి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అల్లిగూడెం కేంద్రంగా పిహెచ్‌సి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తద్వారా ఈ ప్రాంత ప్రజలకు వైద్య సౌకర్యం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలు తమకు ఏ సమస్య వచ్చినా నేరుగా తమ దృష్టికి తీసుకొని రావాలని ఆయన కోరారు. మారుమూల పల్లెల్లో నివశించే యువత చెడు మార్గాల వైపు పయనించకుండా ఆటలతో పాటు దేహధారుడ్యంతో పాటు ఆరోగ్యంగా ఉండటం, చదువు వైపు దృష్టిని కేంద్రికరించి ఉద్యోగాల్లో స్థిరపడి వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో ఇటువంటి కార్యక్రమాలకు పోలీసుశాఖ శ్రీకారం చుడుతుందని తెలిపారు. మన్యం పల్లెల్లో అనేక చోట్ల సరైన రహదారి సౌకర్యం లేక పోవటం, సకాలంలో వైద్యం అందని పరిస్థితులు, మంచినీటి సమస్యతో అనే సమస్యలకు మన్యం గ్రామాలు నిలయాలుగా మారి అక్కడి ప్రజలు అవస్థలు పడుతున్నారు. అటువంటి ప్రాంతాల్లో కొంతలో కొంతైనా మార్పు రావాలన్నదే లక్ష్యంగా ఫ్రెండ్లి పోలీసింగ్‌లో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు పోలీసు శాఖ నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం వాలీబాల్ పోటిలను ప్రారంభించారు. అల్లిగూడెం గ్రామములో గురువారం వాలీబాల్ పోటిలను నిర్వహించగా దాదాపు 44 టీమ్‌లు పాల్గోనగా మొదటి బహుమతిని అల్లిగూడెం టీమ్ గెలుపొందింది. రూ॥15000(పదిహేనువేలు) నగదుతో పాటు వాలీబాల్ కిట్, షీల్డ్‌ను విజేతలకు ఓయస్‌డి, ఎయస్‌పి చేతుల మీదగా అందించారు. రన్నర్‌గా నిలిచిన నారకొండ టీం నిలవగా వారికి రూ॥10వేల నగదు, వాలీబాల్ కిట్ అందించారు. అలాగే మహిళా విభాగంలో సైతం ఆరుజట్లు పాల్గోనగా మొదటి స్థానాన్ని అల్లిగూడెం జట్టు గెలుచుకుంది. వారికి ప్రైజ్‌మని, వాలీబాల్ కిట్ అందజేశారు. ఉచిత మెగా వైద్యశిభిరంలో దాదాపు 349 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్యశిభిరంలో కొత్తగూడెంకు చెందిన శ్రీఉష మల్టీ స్పెషాలిటి ఆసుపత్రికి చెందిన యండి జనరల్ డా॥వెంకన్న, భద్రాచలం నిమ్స్ ఆసుపత్రి నుండి డా॥బాల నరసింహుడు, యండి జనరల్ డా॥గురుతేజ ఆర్థోపెడిక్, ప్రభుత్వ వైద్యులు డా॥శ్రీహర్ష, డా॥శశికళ, డా॥ప్రసన్న, చర్మవ్యాధి నిపుణులు డా॥శేషరెడ్డి వైద్యసేవలు అందించగా గ్రామీణ వైద్యుల సంఘం నుండి డివిజన్ అధ్యక్షులు యస్.కె.హనీఫ్, డివిజన్ సభ్యులు నాగేంద్రా, సత్తిబాబు, పండు, కిరణ్ పాల్గోని రోగులకు మందులు, సేవలు అందించారు. ఈ వైద్యశిభిరంలో అనేక రక్త పరీక్షలు నిర్వహించారు. ముంపు మండలాల గ్రామీణ వైద్యుల సంఘం వైద్యశిభిరానికి అవసరమైన మందులను అందజేశారు.

అనుకున్న దానికంటె ప్రజల నుంచి మంచి స్పందన రావటంతో అధికారులు హర్షం వ్యక్తం చేశారు. క్రిడల్లో పాల్గోన్న క్రిడా కారులకు డ్రస్‌లను అందించారు. ఈ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటంలో చింతూరు సిఐ గజేంద్రకుమార్, యస్.ఐ. శ్రీనివాస్ కీలక పాత్ర పోషించారు. వారితో పాటు క్రిడా పోటిలను నిర్వహించిన పిఇటిలను ఓయస్‌డి, ఎయస్‌పి అభినందించారు. ఈ కార్యక్రమములో సిఆర్‌పియఫ్ కమాండెంట్ సురేష్‌కుమార్ ,సిఐ యస్‌బి నరేంద్రగోపి ప్రసాద్, రంపచోడవరం సిఐ వెంకటేశ్వరరావు, రాజవొమ్మంగి సిఐ అల్లుస్వామి నాయుడు, ,యస్‌బి యస్.ఐ.. యాదగిరి, యస్.ఐ .గోపాల్ మోతుగూడెం, యస్.ఐ. శివకుమార్ డొంకరాయి, మరియు వారి సిబ్బంది పాల్గోన్నారు.

# విరవాడలో వ్యక్తి దారుణహత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 11, (ప్రభాతవార్త):** పిఠాపురం మండలంలో విరవాడ గ్రామంలో బుధవారం రాత్రి ఒక వ్యక్తిని మరో వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం..పిఠాపురం మండలం విరవాడ గ్రామంలో సిద్ధాంతం అప్పారావు, భార్య చిన్ని ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటూ అప్పారావు కూలిపని చేసుకుంటూ బ్రతుకుతున్నారు. కాగా అప్పారావుకు గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామానికి చెందిన నూరుకుర్తి సురేష్‌తో నాలుగేళ్ల క్రితం ఖమ్మం జిల్లాలో ఇటుకబట్టి పనుల్లో పరిచయమై ఇద్దరు స్నేహితులుగా మారారు. ఆ స్నేహంతో సురేష్, అప్పారావు భార్య చిన్నితో పరిచయం కొనసాగుతున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. అప్పారావు, సురేష్‌ల మధ్య పది రోజుల క్రితం వివాదం జరిగిన నేపథ్యంలో బుధవారం రాత్రి గ్రామానికి వచ్చిన సురేష్ అప్పారావును ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కత్తితో అతి దారుణంగా హత్య చేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయమై పిఠాపురం సిఐ శ్రీనివాస్, రూరల్ ఎస్సై గుణశేఖర్ సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఇద్దరు చిన్నారులను బలితీసుకున్న నీటికుంట

## - వైపాలెంలో ఈతకు వెళ్లిన ఇద్దరు పిల్లలు మృతి



**యర్రగొండపాలెం, ప్రభాతవార్త** సరదా ఆడుకునేందుకు ఈతకు వెళ్ళి ఇద్దరు చిన్నారులు మృతిచెందిన ఘటన ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం పాతగోళ్ళవిడిపి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలోకి వెళితే.. పాతగోళ్ళవిడిపి గ్రామానికి చెందిన నార్నపాటి సాయి(10), నార్నపాటి శివాంజి(8)లతో పాటు మరో ముగ్గురితో కలిసి గురువారం పొలాల వెంట రేగిపళ్ళ కోసం వెళ్ళారు. ఆడుకుంటున్న సమయంలో సమీపపొలాల్లో నీటి కుంట చూసి సరదాగా ఆడుకోవాలని ఆలోచనతో అక్కడికి వెళ్ళి కుంటపైన ఆడుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు నీటి కుంటలో ఇద్దరు పడ్డారు. పక్కనే ఉన్న ముగ్గురు కేకలు వేసుకుంటూ పక్కా పొలంలో ఉన్న రైతులకు విషయం తెలిపారు. అక్కడికి చేరుకున్న గ్రామస్తులు నీటి కుంటలో పడిపోయిన చిన్నారులను బయటికి తీశారు. అప్పటికే ఇద్దరు మృత్యువాత పడ్డారని వారు తెలిపారు. నార్నపతి శివాంజి ఎర్రగొండపాలెంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులు కావడంతో స్వగ్రామానికి వచ్చి ఇలా మృత్యువాత పడటంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. ఇద్దరు మృతికి నీటికుంటే కారణమని బంధువులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న యర్రగొంపాలెం సిఐ మరుతికృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి మృతుని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

# రాష్ట్రంలో ఎన్నికల విధుల్లోకి ఉపాధ్యాయులు!

## చాలకపోతే బోధనేతర సిబ్బందిని విధుల్లోకి తీసుకోమన్న సిఇఒ

**విజయవాడ, జనవరి11, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులను, బోధనేతర సిబ్బందిని భాగస్వామ్యులను చేస్తున్నారు. ఎన్నికల విధులకు సచివాలయ సిబ్బంది సరిపోరనే విజయవాడలో కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారితో కూడిన బృందంతో నిర్వహించిన సమావేశంలో అంశం ప్రస్తావనకు వచ్చింది. సిబ్బంది సరిపోక పోతే, అవసరతను బట్టి ప్రభుత్వ పాఠశాలల బోధన, బోధనేతర సిబ్బందిని ఉపయోగించుకోవాలని సీఈవో ఆదేశించారు. దాంతో ఉపాధ్యాయులను ఎన్నికల విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. శుక్రవారం ఉదయం 11గంటల్లోగా టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలను ఇవ్వాలని జిల్లా విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రిసైడింగ్., అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా వారిని నియమించనున్నారు. ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పించింది. విద్యాహక్కు చట్ట పరిధిలో ఏపీ ఉచిత., నిర్బంధ విద్య నియమాలు-2010లో సవరణ చేసింది. వారికి బోధనేతర పనులను అప్పగించవద్దని విద్యకు సంబంధించిన కార్యకలాపాలకే పరిమితం చేయాలని నిర్ణయించింది. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగించకూడదనే నిర్ణయం చేసింది. ఈ క్రమంలో వారిని ఇతర విధులకు అనుమతించడం లేదు., సీఈవో ఆదేశాలను అనుసరించి ఉపాధ్యాయులను ఎన్నికల విధులకు వినియోగించుకునే దిశలో వారి వివరాలను సేకరిస్తుంది.

# పురవీధుల్లో గౌరమ్మ గ్రామోత్సవం



**శ్రీకాళహస్తి, జనవరి 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా గౌరమ్మను పట్టణంలో ఊరేగించే సంప్రదాయం ఉంది. ఉదయం మొదటి కాలాభిషేకం తరువాత అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అలంకార మండపంలోముస్తాబు చేసి బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురంనుంచి రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ అమ్మవారిని పూజలు జరిపి సప్పరంలో ప్రతిష్ఠించారు. తరువాత ఉభయ దారులు వెంటరాగా గ్రామోత్సవం నాలుగుమాడ వీధుల్లో సాగింది. గ్రామోత్సవం తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధి, బజారువీదుల మీదుగా సాగింది. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్, సూపరింటెండెంట్ నాగభూషనం నాయక్, దఫేదార్ రాజా వారిసహాచరులున్నారు.

# తమ్ముడు మర్డర్ కేసులో అన్నకు యేడేళ్లు శిక్ష

**రాజవొమ్మంగి, జనవరి 11, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ కొమరాపురం గ్రామానికి చెందిన మార్తి వెంకటేశ్వర్లు (60)సం. అనే వ్యక్తికి తన సొంత తమ్ముడయిన తాతారావును ఇళ్ళ స్థలం విషయంలో ఘర్షణ జరిగి తన సొంత తమ్ముడిని కర్రతో పదేపదే కొట్టడం వలన బలమైన గాయంతో చనిపోవడం 2021సం.లో జరిగింది. ఈకేసులో తాతారావుకు ఏడేళ్ళు కఠిన కారాగారశిక్షను విధిస్తూరాజమండ్రి తొమ్మిదో అదనపు జ్యూడిషియల్ కోర్టు జడ్జి యం.మాధురి సాక్షులందరినీ విచారించి నిందుతుడిపై నేరం రుజువైన కారణంగా ఏడేళ్ళు కఠినకగారా శిక్షను విధిస్తూ తీర్పును ఇచ్చారని రాజవొమ్మంగి సిఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. ఈసంఘటనపై జడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబరు 60/21 అండర్ సెక్షన్ 302 ఐపిసి క్రింద కేసును నమోదు చేసి అప్పటి సిఐ నాగదుర్గారావు ముద్దాయిని అరెస్టు చేయడం జరిగింది. కోర్టుకు రాకుండా తిరుగుతున్న వెంకటేశ్వర్లుని ఇటీవల పట్టుకుని జైలుకు పంపడం జరిగిందని జెడ్డంగి ఎస్ఐ టిపరఘునాధరావు తెలిపారు. ఈకేసులో నిందుతుడుని శిక్షపడేలాచూసిన ఎస్ఐ రఘునాధరావు, సిఐ స్వామినాయుడు, అప్పటి దర్యాప్తు అధికారి సిఐ నాగదుర్గారావు, సిబ్బందిఅల్లూరి ఎస్సీ తుహాన్‌సిన్హా అభినందించారు.

# కేశినేని నాని బయటకు పోతే టిడిపికి నష్టం లేదు

## - నాని సోదరుడు కేశినేని శివనాధ్(చిన్ని)



**విజయవాడ, జనవరి11, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఎంపీ కేశినేని నాని టీడీపీని వదిలిపెట్టినంత మాత్రం చేత పార్టీకి ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన సోదరుడు కేశినేని శివనాధ్(చిన్ని) అన్నారు. నష్టమంటూ జరిగితే అమరావతిని నాశనం చేసిన జగన్ పంచన చేరిన నానికే జరుగుతుందన్నారు. కేశినేని కుటుంబంలో సమస్యలు మాత్రమే ఉండేవన్నారు. వాటిని నాని కలహాలు స్థాయికి తీసుకుని వచ్చారన్నారు, ఈ వ్యవహారానికి తమ పార్టీ నాయకుడు చంద్రబాబుకుగాని, లోకేష్‌కుగాని సంబంధం ఏమిటని ప్రశ్నించారు. టీడీపీకి రాజీనామా చేసే సందర్భంలో కేశినేని నాని చేసిన విమర్శలుపై కేశినేని చిన్ని స్పందించారు. మా కుటుంబాల్లో దశాబ్దాలుగా సమస్యలున్నాయి. ఎంపీ టికెట్ ఇచ్చి రెండు సార్లు ఆదరించిన నందమూరి, నారా కుటుంబాలను విమర్శించే స్థాయి కేశినేని నానికి లేదన్నారు. అమరావతిని సర్వనాశనం చేసిన జగన్ చెంతకు చేరడాన్ని విజయవాడ ప్రజలు ఎంత మాత్రం హర్షించరన్నారు. చంద్రబాబు పెట్టిన రాజకీయ బిక్షను మరచి మాట్లాడటం తగదన్నారు. స్టిక్కరు గురించి నా భార్యపై మీరు దొంగ కేసు పెట్టారు,. పార్టీ, కుటుంబ విషయాలు కలపకూడదని ఏ రోజు తాను మాట్లాడలేదన్నారు. నాని మాత్రం సంస్కారం లేకుండా కుటుంబ విషయాలు ప్రస్తావిస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ వెంట లక్షలాది మంది ప్రజలు, కార్యకర్తలు నడిచారన్నారు. విజయవాడకు హెచ్‌సీఎల్ సహా ఎన్నో సంస్థలు వచ్చాయంటే దానికి ఆయనే కారణమన్నారు. ఎంతో మంది మహామహులు వీడినా తెలుగుదేశం పార్టీకి ఏమీ కాలేదన్నారు. వచ్చే వాళ్ళు వస్తుంటారన్నారు. పోయే వాళ్ళు పోతుంటారు. నాని పోతే ఏమీ జరుగదన్నారు. తాను తొలి నుంచి తెలుగుదేశం పార్టీని నమ్ముకున్నానన్నారు.. తన విధానం నచ్చే చంద్రబాబు ప్రాధాన్యతను ఇచ్చారు. కేశినేని నాని తమ్ముడిగా కాకుండా ఒక పార్టీ కార్యకర్తగానే అధిష్టానం తనను గుర్తించిందన్నారు. గత అయిదేళ్ళగా కేశినేని నాని ఎలా వ్యవహరిస్తున్నారో. ఎలా మాట్లాడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారన్నారు. నాని 1999 నుంచి ఎన్ని అంటున్నా, తాను సర్దుకుని పోతున్నానన్నారు.

# మెట్టు గోవిందరెడ్డి మద్దతు దారుల్లో ఆనంద హేల

## - రాయదుర్గం వైఎస్సార్సీ అభ్యర్థిగా మెట్టు గోవిందరెడ్డి పేరు ఖరారు

## - అధికారికంగా ప్రకటించిన వైఎస్సార్సీ అధిష్ఠాన వర్గం

**అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే ఎన్నికల్లో రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి వైసీపీ తరపున మెట్టు గోవిందరెడ్డి బరిలో ఉంటారని వైసీపీ అధిష్టాన వర్గం గురువారం రాత్రి ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులు వైసీపీ తరపున బరిలో ఉండే అభ్యర్థుల మూడవ జాబితాను 21 పేర్లతో ప్రకటించారు. ఆ జాబితాలో రాష్ట్ర ఏపి ఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పేరును రాయదుర్గం స్థానానికి ఖరారు చేయడంతో రాయదుర్గం నియోజకవర్గంలో మెట్టు మద్దతు దారుల్లో ఆనందోత్సవాలు నెలకొన్నాయి. రాయదుర్గం పట్టణంలోని మెట్టు గోవిందరెడ్డి స్వగృహానికి పలువురు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి మెట్టు గోవిందరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కొందరు వైసీపీ నాయకులు స్వీట్లు పంచుకున్నారు. రాయదుర్గం స్థానానికి వైసీపీ తరపున మెట్టు గోవిందరెడ్డి పేరును అధికారికంగా ప్రకటించడంతో ఆ నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు మధ్య ఉన్న గందరగోళానికి తెర దించినట్లు అయింది. రాయదుర్గం స్థానం నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా కాపురామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బరిలో నిలిపేందుకు వైసీపీ తరపున కాపు రామచంద్రారెడ్డికి వివిధ కారణాల వల్ల టికెట్టు ఇవ్వలేమని పార్టీ కోసం పని చేస్తే భవిష్యత్తులో తగిన గుర్తింపు ఇస్తామని ఆ పార్టీ అధిష్టాన వర్గం ఇప్పటికే చెప్పేసింది. అయితే తమ బాధను, తమ అభిప్రాయాలను చెప్పుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అపాయింట్ మెంట్ ఇవ్వలేదని కోపంతో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఇటీవల తాడేపల్లిలో వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు, వచ్చే ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా లేదా అవకాశం ఇచ్చిన వేరే పార్టీకో బరిలో ఉంటానని ప్రకటించిన విషయం తెలిసిందే., గత మూడు నాలుగు రోజులుగా కాపు రామచంద్రారెడ్డికి టికెట్టు రావడం లేదని, మెట్టు గోవిందరెడ్డికే టికెట్టు ఖరారు అవుతోందని, సూచన ప్రాయంగా తెలిసినప్పటికీ అధికారికంగాప్రకటన రాకపోవడంతో రాయదుర్గం నియోజకవర్గంలోని వైసీపీ మ ండల, గ్రామస్థాయి నాయకుల్లో గందరగోళం నెలకొని తటస్థంగా కూడా కొందరు ఉన్నారు. కొంత మంది నాయకులు, కార్యకర్తలు ఎటు పోవాలో తేల్చుకోలేక ఇబ్బందికి గురయ్యారు. అయతే వైసీపీ అధిష్టాన వర్గం గురువారం రాత్రి అధికారికంగా మెట్టు గోవిందరెడ్డి పేరు ప్రకటించడంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో సస్పెన్స్ వీడినట్లైంది. వివాద రహితుడుగా.. పారిశ్రామిక వేత్తగా గుర్తింపు ఉన్న మెట్టు గోవిందరెడ్డి రాబోవు ఎన్నికల్లో వైసీపీ తరపున బరిలో దిగుతుండటం చర్చనీయాంశంగా మారింది. టిడిపి తరపున మాజీ మంత్రి



మెట్టు గోవిందరెడ్డికి సీటు ఖరారు కావడంతో స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకుంటున్న మద్దతు దారులు

కాలవ శ్రీనివాసులు పేరు దాదాపు ఖరారైనట్లే చెప్పవచ్చు. టీడీపీ పొలిట్‌బ్యూరోగా గుర్తింపు ఉన్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుతో మెట్టు గోవిందరెడ్డి పోటీ పడాల్సి ఉంది. టీడీపీ తరపున రాయదుర్గంస్థానానికి మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు,


మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డిలు ఇప్పటికే ఆశిస్తున్నారు. తెర వెనుక వారి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కాలవ శ్రీనివాసులును చివరి నిమిషంలో ఎంపిగా బరిలో దింపితే తమకు అవకాశం వస్తుందని దీపక్‌రెడ్డిపూల నాగరాజు, యోచిస్తున్నారు. అయితే మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాత్రం తనకే రాయదుర్గం శాసనసభ టిడిపి టికెట్ అని ఈ విషయంలో నేను క్లియర్‌గా ఉన్నాను, మా సారు క్లియర్‌గా ఉన్నారని ధీమాతో తమ సన్నిహితుల వద్ద చెబుతుండటం గమనించ దగ్గ విషయం.

# ప్రజల్ని మాయమాటలతో మభ్యపెడుతున్న సిఎం

## మాజీ మంత్రి ఆలపాటి రాజా

**అమరావతి, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు ఇచ్చిన అధికారంతోరాష్ట్రాన్ని దోచుకుని లక్షల కోట్లు దాచుకున్న సిఎం జగన్‌రెరడ్డి, ప్రజల్ని మాయమాటలతో మభ్యపెడుతూ తన దుర్మార్గపు చర్యల్ని సమర్ధించుకుంటున్నారని తెదేపాసీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటిరాజేంద్రప్రసాద్ అన్నారు.. జగన్‌కు చిత్తుశుద్ధి ఉంటే అవినీతి కేసుల్లో తననిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని పేర్కొన్నారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు.. దేశంలో ఏ రాజకీయనాయకుడిపై లేనన్ని పెద్దపెద్ద కేసులు ఆయనపై ఉన్నా, కోర్టుల విచారణకు హాజరుకాకుండా కుంటిసాకులు చెబుతూ తప్పించుకుంటున్నారని దుయ్యబట్టారు.. న్యాయస్థానాలు, న్యాయకోవిధులపై జగన్‌రెడ్డి బురద చల్లింది నిజం కాదా? అని అన్నారు. ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా పౌరుల స్వేచ్ఛకు భంగం కల్గిస్తూ జగన్‌రెడ్డి వారిని వేధిస్తుందని నిజం కాదా? అని ప్రశ్నించారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి



**అమరావతి, జనవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** వడ్డెరల ఆరాధ్య దైవం వడ్డె ఓబన్న జయంతిని గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. బ్రిటీషు వారిని వణికించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైన్యాధ్యక్షుడిగా చూపిన తెగువ అచంచలమైందని కొనియాడారు.. నమ్మి బాధ్యతలు అప్పగిస్తే ఎలా చేయాలో చాటిచెప్పిన మహనీయుడు ఓబన్న అని అన్నారు. బ్రిటీషువారివైపు కన్నెత్తి చూడటానికి భయపడే పరిస్థితుల్లో ప్రజలు, రాజ్యాలు, రాజులు ఉన్నసమయంలో మిత్రుడు రాజు నరసింహారెడ్డి చెప్పిన మాటకు ఏకంగా బ్రిటీషు అధికారి తల నరికి బహుమతిగా ఇచ్చిన ధీశాలికి నివాళులర్పించే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో బిసి సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, వడ్డెర సాధికార సమితి కన్వీనర్ వడ్డే వెంకట్, గుంటూరుపార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్, బిసి సాధికార సమితి జోన్-3 కోఆర్డినేటర్ రమాదేవి, జోన్-5 కోఆర్డినేటర్ నరసింహులు, పలువురు బిసి నేతలు, కార్యకర్తలున్నారు.

# జగ్గయ్యపేటలో సాష్టాంగదండ ప్రమాణంతో అంగన్‌వాడీల నిరసన

**జగ్గయ్యపేట, జనవరి 11, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్ధయగా ఎస్మా ప్రయోగిస్తున్నా ఏమాత్రం ఆందోళన, భయం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు ఆందోళన కొనసాగిస్తున్న నేపథ్యంలో 31వ రోజు గురువారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో అంగన్‌వాడీలు సున్నా ఆకారంలో వర్తులంగా కూర్చొని అనంతరం సాష్టాంగదండ ప్రమాణంతో తమ నిరసన వినూత్నంగా ప్రదర్శించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ఉద్యమిస్తుంటే చర్చలకు పిలిచి వారి కోర్కెలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై ఎస్మా ప్రయోగించటం అత్యంత దుర్మార్గపు చర్య అని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ కమల అన్నారు. ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలకు ఆమె మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బి రాము, ప్రజాసంఘాల నాయకులు కోట కృష్ణ,



రావెళ్ళ శ్రీను, దంతాల వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మధుకుమారి, అంజమ్మ, విశాలాక్షి, సువర్చల, రత్నకుమారి, లక్ష్మీ , మేరి, లీల, జానమ్మ, ఉమారాణి, ఖాజాబీ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# పాత పింఛన్ పథకాన్ని పునరుద్ధరించే వారికే రైల్వే కార్మికుల ఓట్లు

## - మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ శంకర్‌రావు అల్టిమేటం

**గుంతకల్లు రైల్వే, జనవరి 11 ప్రభాతవార్త** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించే వారికే రైల్వే కార్మికులు తమ ఓట్లను వేయనున్నారని అఃల భారత రైల్వే కార్మిక సమాఖ్యజాతీయ కోశాధికారి, దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చోడవరపు శంకర్‌రావు, గుంతకల్లు డివిజన్ కార్యదర్శి యస్. విజయ్‌కుమార్‌లు ప్రకటించారు. ఎఐఆర్ఎఫ్, జిఎఫ్ఆర్ఓపిఎస్ ఇచ్చినపిలుపు మేరకు రైల్వే మజ్దూర్ ఆధ్వర్యంలో స్థానిక డిఆర్ఎం క ఆర్యాలయం ఎదుట గురువారం రైల్వే కార్మికులు, నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు పంపిన తన సందేశాన్ని స్థానిక మజ్దూర్ యూనియన్‌రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికులకు వినిపించింది. పాతపెన్షన్ విధానం అమలు చేసే రాజకీయ పార్టీలకే రైల్వే కార్మికుల మద్దతు ఉంటుందని ఆయన వెల్లడించారు. నూతన పెన్షన్ విధానం రద్దు చేసేంత వరకు తమ పోరాటం సాగిస్తామన్నారు. ఎన్నికల్లోపు నూతన పెన్షన్ విధానం రద్దు చేయని పక్షంలో రైల్వే కార్మికుల నిరవదిక సమ్మెరుచేంటో ప్రస్తుత పాలకులకు చూపిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి దీక్ష శిభిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ సంఘీభావం తెలియజేశారు. పెన్షన్ అనేది ఎవరో పెట్టే బిక్ష కాదని, ఉద్యోగికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. రైల్వే కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం విస్మరించడం సోచనీయం అని అన్నారు. రైల్వే కార్మికుల పోరాటానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. సున్నితమైన ఈ అంశాన్ని తమ అధినేత చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి తమ ఎంపిలు చేత పార్లమెంట్‌లో లేవనెత్తి రైల్వే కార ఇమకులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పవన్‌కుమార్‌గౌడ్, అనిల్‌కుమార్‌గౌడ్, ముక్కన్న, రామాంజినేయులు, మన్ను ఖాన్, ఉడదల శివ, కేశప్ప, హనుమంతు, మస్తానప్ప, రైల్వే కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నాకురాని ఛాన్స్ కోహ్లీ, రోహిత్‌లకు వచ్చింది

## దక్షిణాఫ్రికా దిగ్గజం ఎబిడివిలియర్స్




**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలు టి20 ఫార్మాట్‌లో రీ ఎంట్రీ ఇవ్వడం తనకేమీ ఆశ్చర్యం లేదని దక్షిణాఫ్రికా క్రికెట్ వీరుడు ఎబిడివిలియర్స్ అన్నాడు. ఈపరిస్థితుల్లోనే తనకు దక్కని అవకాశం కోహ్లీ రోహిత్‌లకు దక్కిందని తెలిపాడు. అనుభవం కలిగిన కోహ్లీ, రోహిత్‌లను టి20జట్టులోకి తీసుకుని టీమిండియా మేనేజ్‌మెంట్‌మంచి పనిచేసిందని అన్నాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న ఎబి డివిలియర్స్ మాట్లాడుతూ కోహ్లీ, రోహిత్‌శర్మ టి20ల్లోకి రీ ఎంట్రీ ఇవ్వడం నాకేమీ ఆశ్చర్యం కలిగించలేదని ఈ ఇద్దరూ మరో ప్రపంచకప్ ఆడుతున్నందుకు సంతోషంగా ఉందన్నాడు. టి20 ప్రపంచకప్ గెలవాలంటే అత్యుత్తమ జట్టుతోనే బరిలోకి దిగాలని, కోహ్లీ, రోహిత్ రీఎంట్రీ నేపథ్యంలో వస్తున్న విమర్శలను అర్థంచేసుకోవాలని ఈ ఇద్దరి రాకతో కొంతమంది యువకులకు అన్యాయం జరుగుతుందని అన్నాడు.

గత కొంతకాలంగా జట్టులోకొనసాగిన కుర్రాల్లు ఛాన్స్ కోల్పోతారని, కానీ అనుభవం కలిగిన ఆటగాళ్లతో టీమ్‌కు బలం పెరుగుతుందని అన్నాడు. ప్రపంచకప్ జట్టులో కోహ్లీ, రోహిత్ అవసరాన్ని 20 ఏళ్లకుర్రాళ్లకు అర్థం అవుతుందని, తన కెరీర్‌లో ఇలాంటిపరిస్థితుల్లోనే అవకాశం రాలేదని, జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని కానీ కోహ్లీ, రోహిత్‌లకు ఛాన్స్ వచిచందని, ఇది సరైన చర్యేకాకుండా తెలివైన నిర్ణయం కూడా అన్నాడు. సీనియర్ ఆటగాళ్ల జట్టులో ఉంటే గతంలో మాదిరే ప్రపంచకప్ విజయం కోసం శ్రమిస్తారని డివిలియర్స్ అన్నాడు.

# వేలం తర్వాత పవర్‌ఫుల్‌గా లక్నో సూపర్‌జెయింట్స్



**లక్నో:** ఐపిఎల్‌లోకి ప్రవేశిస్తూనే సంచలనం రేపిన కొత్తఫ్రాంచైజీ లక్నో సూపర్‌జెయింట్స్ రెండేళ్లుగా ఊరిస్తున్న టైటిల్‌పై కన్నేసింది. వరుసగా రెండు సీజన్లలో ప్లే ఆఫ్స్ చేరిన ఆ జట్టు అదృష్టం కలిసిరాక ఫైనల్‌చేరలేకపోయింది. గత సీజన్‌లో కెప్టెన్ కెఎల్‌రాహుల్ గాయంతో జట్టుకు దూరం కావడం విజయావకాశాలను దెబ్బతీసింది. ఈక్రమంలోనే అప్‌కమింగ్‌సీజన్‌కోసం ఎల్‌ఎస్జీ శక్తివంతమైన జట్టుగా తయారవుతోంది. కోచ్ మెంటార్‌ను మార్చిన లక్నో దుబాయ్ వేదికగా జరిగినమినీ వేలంలో జట్టుకు కావాల్సిన ఆటగాళ్లను కొనేసింది. యువపేసర్ శివమ్‌మావికి 6.40 కోట్లు యువ ప్లేయర్ ఎం సిద్ధార్థ్‌ను 2.40 కోట్లకు తీసుకుంది. ఇంగ్లండ్ వెటరన్‌పేసర్ డేవిడ్ విల్లేను రెండుకోట్లతో రాబట్టింది.

కోర్‌టీమ్ మొత్తాన్ని రిటైన్‌చేసుకున్న లక్నో బ్యాకప్ ప్లేయర్లను మాత్రమే వేలంలో కొనుగోలుచేసింది. ఆసీస్ మాజీ హెడ్‌కోచ్ జస్టిన్ లాంగర్‌పర్యవేక్షణలో ఐపిఎల్ 2024 ఆడనుంది. ఇకటీమ్ కాంబినేషన్ అంతా బాగున్నా అసలు సమరంలో ఎలా ఉంటుందన్నది చూడాలి. తుదిజట్టుపరంగా కెప్టెన్ కెఎల్‌రాహుల్, క్వింటన్ డీకాక్, దేవదత్‌పడిక్కల్, నికోలస్ పూరన్, కృనాల్‌పాండ్యా, మార్కస్ స్టొయినీస్, దీపక్‌హుడా, శివమ్‌మావి, మార్క్‌వుడ్, రవిబిష్ణోయ్, మోహిసిన్‌ఖాన్, యశ్‌ఠాకూర్‌లు ఉంటారు. ఇక వేలంలో అర్షిణికులకర్ణిని 20 లక్షలకు, ఆష్టన్‌టర్నర్‌ను కోటి, డేవిడ్ విల్లేను రెండుకోట్లు,మ హ్మద్ అర్షద్‌ఖాన్‌ను 20 లక్షలకు కొనుగోలుచేసింది.



# కోహ్లీతో పెట్టుకుంటే వార్ వన్‌సైడే!

## ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ గ్రేమ్‌స్వాన్

**లండన్:** ఆఫ్ఘన్‌తో టి20 సిరీస్ తర్వాత స్వదేశంలో ఇంగ్లండ్‌తో భారత్ టెస్టుసిరీస్ ఆడుతుంది. ఈనెల 25నుంచి మార్చి 11 వరకూ ఇంగ్లీష్‌జట్టుతో టీమిండియా ఐదు టెస్టుల సిరీస్ తలపడుతుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ టేబుల్‌లో టాప్2లో స్థానాన్ని సుస్థిరంచేసుకోవాలంటే ఇరుజట్లకనఉ ఈసిరీస్ ఎంతో కీలకం అవుతుంది. మరోవైపు సొంతగడ్డపై భారత్‌ను ఓడించడం ఏజట్టుకైనా కష్టతరమే. ఈక్రమంలోనే ఇంగ్లండ్ జట్టుకు మాజీ స్పిన్నర్ గ్రేమ్‌స్వాన్ పొరపాటున కూడా కోహ్లీని కవ్వించవద్దని, తమ యజట్టుకే నష్టం వస్తుందని హెచ్చరించాడు.

కోహ్లీతో ఏమీ మాట్లాడొద్దని, గతంలో మాకు స్పష్టంగా చెప్పారు. ఎందుకంటే ఆ తర్వాత మైదానంలో వార్‌వన్‌సైడ్ అన్నట్లుగా కోహ్లీరెచ్చిపోతాడని చెప్పాడు.గతంలో స్టీఫెన్‌ఫిన్ బౌలింగ్‌లో కోహ్లీ అద్భుతషాట్లతో బౌండరీలు సాధించాడు. తర్వాత కోహ్లీని స్టీఫెన్ కవ్వించాడు. దీనితో కోహ్లీ గర్జించాడు. మైదానం నలుమూలలా బౌండరీలతో విరుచుకుపడ్డాడు. స్టీవెన్ రెట్టింపుగా నష్టపోయాడు. ఇప్పటివరకూ విరాట్ వైట్‌బాల్‌క్రికెట్‌లోనే తన పోరుచూపించాడు. టెస్టుల్లో ఆతడి సత్తాను ఎవ్వరూ ఊహించలేరని గ్రేమ్‌స్వాన్ అన్నాడు.

# ఇంగ్లండ్‌కౌంటీలపై ఢిల్లీకేపిటల్స్ నజర్!

**న్యూఢిల్లీ:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్‌ఫ్రాంచైజీ ఢిల్లీ కేపిటల్స్ ప్రపంచ వ్యాప్తంగా తమ బ్రాండ్‌ను విస్తరిస్తోంది. ఇప్పటికే దుబాయ్, దక్షిణాఫ్రికా టి20లీగ్‌ల్లో జట్లను సొంతంచేసుకున్న డిసి సహ యజమాన్యం జిఎంఆర్‌గ్రూప్ ఇపుడు ఇంగ్లండ్‌లోని కౌంటీలపూ ఆసక్తిచూపుతోంది.అందుకోసం




ముందస్తుచర్చలు కొనసాగిస్తోంది. హాంప్‌షైర్ జట్టులో షేర్లను కొనుగోలుచేసే ప్రయత్నాలను ముమ్మరంచేసినట్లు తెలుస్తోంది. కౌంటీ క్రికెట్ క్లబ్‌లో మెజార్టీ వాటాదారు రాడ్‌బ్రాన్స్‌గ్రోవ్ ఈజట్టుకు మాజీ ఛైర్మన్ అయిన రాడ్‌నుంచి స్టాక్‌ను కొనుగోలుచేసేందుకు ఇప్పటికే ముందస్తు చర్చలుజరిగాయి. హాంప్‌షైర్‌లో భాగస్వామి అయ్యేందుకు జిఎంఆర్‌గ్రూప్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఒకవేళ ఈ డీల్‌కుదిరితే విదేశీ ఫ్రాంచైజీ యాజమాన్యం కిందకువెళ్లిన తొలి ఇంగ్లండ్ కౌంటీ జట్టుగా హాంప్‌షైర్‌నిలుస్తోంది. ఇంగ్లండ్ హండ్రెడ్ టోర్నమెంట్‌కు విపరీతమైన ఆదరణ ఉంటుంది.

ఇపుడు కౌంటీల్లోకి అడుగు పెట్టడం వల్ల ఐపిఎల్‌లో సొంతంగాప్లేయర్లను ఏర్పాటుచేసుకునే ఛాన్స్ ఉంటుంది. ఇటీవలే ఇంగ్లండ్‌క్రికెట్ బోర్డు కౌంటీ జట్టుకు స్టాక్‌ను 50శాతంవరకూ విక్రయించుకునేం దుకు అవకాశం కల్పించింది.



# స్టీవ్‌స్మిత్ ఆటకు జకోవిచ్ ఫిదా!

**బ్రిస్బేన్:** ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్‌స్మిత్‌కు టెన్నిస్ దిగ్గజం సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ సలాం కొట్టాడు. ఆసీస్ స్టార్ బ్యాటర్ టెన్నిస్ స్కిల్స్ చూసి జకోవిచ్ షాక్ అయ్యాడు. ఆతనితో సరదాగా టెన్నిస్ ఆడిన జకోవిచ్ స్మిత్ టెన్నిస్ నైపుణ్యానికి ఫిదా అయ్యాడు. సూపర్ ఫుట్‌వర్క్‌తో స్టీవ్ స్మిత్ పాయింట్ సాధించడంతో విస్తుపోయిన జకోవిచ్ కోర్టులోనే ఆతడికి స్టాండింగ్‌ఒవేషన్ ఇచ్చాడు. జనవరి 14నుంచి ఆసీస్ ఓపెన్‌ప్రారంభం అవుతోంది. ఈ ఇద్దరు సూపర్‌స్టార్లు ఒక ఛారిటీ మ్యాచ్ ఆడారు. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ పవర్‌ఫుల్ సర్వీస్‌ను ఎదుర్కొన్న స్మిత్ సూపర్ ఫుట్‌వర్క్‌తో బంతిని నెట్‌పైనుంచి దాటించాడు. స్మత్ కొట్టిన సాట్‌కు జకోవిచ్‌వద్ద జవాబులేదు. వెంటనే స్మిత్‌కు జకోవిచ్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చాడు. ఆ తర్వాత టెన్నిస్‌కోర్టులోనే జకోవిచ్ బ్యాటింగ్‌చేసాడు. కానీ స్మిత్‌లా ఆకట్టుకోలేకపోయాడు. కనీసం బంతిని బ్యాట్‌తో టచ్‌కూడా చేయలేకపోయాడు. బ్యాట్‌తో తనకు ఆడటం రాలేదనిటెన్నిస్ రాకెట్‌తో క్రికెట్ ఆడాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా జకోవిచ్‌ఆసీస్ ఓపెన్ ఆడనున్నాడు. ప్రీక్వార్టర్‌లో తొలి మ్యాచ్ ఆడతాడు. 25వ గ్రాండ్‌స్లామ్‌టైటిల్‌పై కన్నేసిన జకోవిచ్ క్వార్టర్‌లో స్టెఫనోస్ సిట్సిపాస్‌తో తలపడే అవకాశం ఉంది. ఈ ఏడాది అన్నిటోర్నీల్లో గెలిచిన జకోవిచ్ పారిస్ ఒలింపిక్స్‌లో గోల్డ్‌మెడల్‌సాధించే పట్టుదలతో ఉన్నాడు. మరోవైపు స్టీవ్‌స్మిత్ వెస్టిండీస్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆసీస్‌జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. ప్యాట్‌కమిన్స్‌కు రెస్ట్ ఇవ్వడంతో ఆతడికి కెప్టెన్సీ దక్కింది.

# టీమ్ కాంబినేషన్‌కోసమే ఆముగ్గురిని పక్కనపెట్టాం

## సంజూ,ఆవేశ్, యశస్విలపై కెప్టెన్ రోహిత్‌శర్మ



**మొహాలి:** 3టి20ల సిరీస్‌లోభాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న తొలి టి20లో టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈనిర్ణయం వెనుక ప్రత్యేకకారణం ఏమీ లేదని కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. పిచ్‌చూసేందుకు బాగుందనిఅన్న రోహిత్ పెద్దగా మారే ఛాన్స్‌లేదన్నాడు. టీమ్‌కాంబినేషన్‌కోసమే సంజూశాంసన్, ఆవేశ్‌ఖాన్, యశస్విజైస్వాల్, కుల్దీప్‌యాదవ్‌లను పక్కనపెట్టామన్నాడు. మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నామని, ఇందుకు కచినచతమైన కారణం ఏమీ లేదని, పిచ్‌బాగుందని, పెద్దగా మారే అవకాశం లేదన్నాడు. మెగా టోర్నీ ముందు ఐపిఎల్‌మాత్రమే ఆడనున్నాం. ఈ మూడుమ్యాచ్‌లను మా టీమ్ కాంబినేషన్‌కు వాడుకుంటాం అన్నాడు. ఇప్పటికే హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌తో చర్చించానని, జట్టుకు కావాల్సిన కాంబినేషన్ ఎంపికచేసేందుకు ఈసిరీస్‌ను ఉపయోగించుకుంటామన్నాడు. ఈ సిరీస్ గెలవడంకూడా మాకు ముఖ్యమేనని టీమ్ కాంబినేషన్‌కోసమే సంజూశాంసన్, ఆవేశ్‌ఖాన్, యశస్విజైస్వాల్, కుల్దీప్ యాదవ్‌లకు అవకాశం ఇవ్వలేదని రోహిత్ అన్నాడు.

# టాప్ 10లో ఏకైక ఇండియన్ కంపెనీ టిసిఎస్

**ముంబై, జనవరి 11:** దేశ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా చాటిచెబుతున్న వ్యాపార సమూహాల్లో టాటాగ్రూప్ ముందు వరుసలో ఉంటుంది. ఇక దేశీయ టెక్ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టాప్ అంతర్జాతీయ సంస్థలకు పోటీ ఇస్తూ సాగిపోతోంది. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాలలో టిసిఎస్ రికార్డు సృష్టించింది. గూగుల్, మైక్రోసాఫ్ట్, టెస్లా వంటి గ్లోబల్ కంపెనీలకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ధీటుగా నిలిచింది. భారీగా ఉపాధి కల్పించడంలో వాటితో పోటీపడుతోంది. ఉద్యోగులపరంగా ప్రపంచంలోని టాప్ 10 కంపెనీలలో ఒకటిగా పేరుగాంచింది. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ డేటా ప్రకారం, టిసిఎస్‌లో 6,14,795 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. సిబ్బందిపరంగా టిసిఎస్ కంటే ముందు వరుసలో కేవలం 5 కంపెనీలే ఉన్నాయి. అమెరికాకు చెందిన వాల్‌మార్ట్, అమెజాన్‌లో వరుసగా 21 లక్షలు, 15.14 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. తైవాన్ కంపెనీ ఫాక్స్‌కాన్‌లో 8.26 లక్షలు, యాక్సెంచర్ మరియు వోక్స్‌వ్యాగన్‌లో 7.33 లక్షలు విధులు నిర్వహిస్తున్నారు. వీటి తర్వాత అత్యధికంగా 6.14లక్షల మందితో టిసిఎస్ 6వ స్థానంలో ఉంది. ప్రపంచంలోని అతిపెద్ద ఐటి కంపెనీలలో టిసిఎస్ ఒకటి. మార్కెట్ విలువ చూస్తే టిసిఎస్ భారతదేశంలో రెండవ అతిపెద్ద కంపెనీ. జనవరి 5 నాటికి కంపెనీ మార్కెట్ విలువ 13లక్షల 52వేల కోట్లు. ఇక టాప్ 100లో టిసిఎస్‌తో పాటు ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ కూడా జాబితాలో ఉన్నాయి. వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ డేటా ప్రకారం, ఇన్ఫోసిస్ 3.28 లక్షలు, మహీంద్రా అండ్ మహీంద్రా 2.60లక్షలు, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.36లక్షల మంది ఉద్యోగులు ఆయా కంపెనీల్లో పనిచేస్తున్నారు.




# బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌లకు అమెరికా ఓకే..

**వాషింగ్టన్, జనవరి 11:** ప్రధాన మంత్రి పెట్టుబడి ఫండ్లలోకి బిట్‌కాయిన్‌ను అనుమతిస్తూ అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. స్పాట్ బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్లను అనుమతించింది. దీంతో క్రిప్టోకరెన్సీల్లో ఇకపై పెన్షన్ ఫండ్స్ నుంచి సాధారణ పెట్టుబడిదారుల వరకు ఎవరైనా ఇన్వెస్ట్ చేయొచ్చు. కీలక మైలురాయిగా చెబుతున్న ఈ నిర్ణయంతో పెట్టుబడులు వెల్లువలా వస్తాయని క్రిప్టో పరిశ్రమ ఆశిస్తోంది. బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌లను ఆఫర్ చేసేందుకు పలు ప్రముఖ సంస్థలు చేసుకున్న 11 దరఖాస్తులకు అమెరికా 'సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్' (ఎస్ఇసి) ఆమోదం తెలిపింది. అదే సమయంలో క్రిప్టోలతో ఉన్న ముప్పును గుర్తుచేస్తూ ఇన్వెస్టర్లను అప్రమత్తం చేసింది. క్రిప్టోకరెన్సీపై ఆసక్తి ఉన్నవారు మాత్రం తాజా పరిణామంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుసార్లు ఈ తరహా దరఖాస్తులను ఎస్ఇసి తిరస్కరించింది. ఇన్వెస్టర్లకు నష్టం కలిగే



అవకాశం ఉన్న పెట్టుబడి సాధారణాలను ప్రోత్సహించలేమని తన నిర్ణయాన్ని సమర్థించుకుంది. కానీ ఎస్ఇసి చెబుతున్న కారణాలు తిరస్కరణకు సరిపోవని ఓ న్యాయస్థానం అభిప్రాయపడింది. దీంతో ఈ తరహా ఇటిఎఫ్‌లకు అనుమతివ్వడం అనివార్యమైంది. బిట్‌కాయిన్ ఇటిఎఫ్ అనుమతిని, తాము క్రిప్టోకరెన్సీలకు ఇస్తున్న మద్దతుగా పొరబడొద్దని ఎస్ఇసి ఛైర్మన్ గ్యారీ జెన్స్‌లర్ సోమవారమే ఇన్వెస్టర్ల తెలిపారు. బిట్‌కాయిన్ ఊహాజనితమైందని, విలువలో భారీ ఊగిసలాటలుంటాయని హెచ్చరించారు. దీన్ని అక్రమ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారని తెలిపారు. అందుకే ఇన్వెస్టర్లు క్రిప్టోలతో అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ఇటిఎఫ్‌లు కూడా స్టాక్స్ తరహాలోనే పనిచేస్తాయి. మ్యూచువల్ ఫండ్ లక్షణాలతో స్టాక్ మార్కెట్లో అవసరమైనప్పుడు ట్రేడ్ చేయగల సెక్యూరిటీల మిశ్రమమే ఇటిఎఫ్. ఇన్వెస్టర్ల దగ్గరి నుంచి సమీకరించిన నిధులతో వీటిని కొనుగోలు చేస్తారు. సెక్యూరిటీల మిశ్రమాన్ని ఇటిఎఫ్ యూనిట్‌గా పేర్కొంటారు. అవి స్టాక్ మార్కెట్లో ట్రేడ్ అవుతుంటాయి. స్టాక్ తరహాలోనే వాటి విలువ వేగంగా మారుతూ ఉంటుంది. తాజాగా ఎస్ఇసి అనుమతితో సెక్యూరిటీ మిశ్రమాల్లో బిట్‌కాయిన్‌నూ భాగం చేస్తారు. ఇటిఎఫ్‌లు ఇటు షేర్లతోపాటు అటు మ్యూచువల్ ఫండ్‌ల వలె కూడా పనిచేస్తాయి. స్టాక్ మార్కెట్లో కొన్ని ఇటిఎఫ్ బ్లాక్‌లు కలిసి షేర్లలాగా వ్యవహరిస్తాయి.

# వాణిజ్యం

## 'మెడి అసిస్ట్ హెల్త్‌కేర్' ఐపిఒ

**ముంబై, జనవరి 11:** బీమా కంపెనీలకు థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేషన్ సేవలను అందించే మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ వచ్చేవారం ఐపిఒకు రానుంది. ఇది 2024 సంవత్సరంలో రెండో అతిపెద్ద ఐపిఒ వస్తోంది. జ్యోతి సిఎన్‌జి ఐపిఒ 2024 మొదటి పెద్ద ఐపిఒగా ఉంది. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ జనవరి 15న ఓపెన్ కానుంది. పెట్టుబడిదారులు జనవరి 17, 2024 వరకు ఐపిఒ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ ద్వారా మార్కెట్ నుంచి రూ.1,172 కోట్లను సమీకరించనుంది. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.397-418గా నిర్ణయించారు. యాంకర్




ఇన్వెస్టర్లు జనవరి 12న షేర్ల కోసం వేలంలో పాల్గొనవచ్చు. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒలో అన్ని షేర్లు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. కంపెనీ ప్రమోటర్లు, పెట్టుబడిదారులు ఐపిఒలో 2.8 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద కంపెనీ ప్రమోటర్లు విక్రమ్ జీత్ సింగ్ చత్వాల్, మెడిమీటర్ హెల్త్ మేనేజ్‌మెంట్, బెస్సెమర్ హెల్త్ కేపిటల్ ఎల్‌ఎల్‌సి షేర్లను విక్రయిస్తున్నాయి. ఇది కాకుండా ఇన్వెస్టర్ ఇన్వెస్ట్‌కార్ప్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్ కూడా ఆఫర్ ఫర్ సేల్‌లో వాటాలను విక్రయించబోతోంది. ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ ద్వారా డబ్బు సమీకరించనుంది. ఐపిఒలో, సంస్థాగత పెట్టుబడిదారులకు 50శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 35శాతం, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం వాటాను కేటాయించారు. బెంగళూరుకు చెందిన మెడి అసిస్ట్ హెల్త్ కేర్ ఒక ఆరోగ్య-టెక్, ఇన్సరటెక్ కంపెనీగా ఉంది. ఇది యజమానులు, రిటైల్ సభ్యులు, ప్రజారోగ్య పథకాలపై దృష్టిసారిస్తుంది. యాక్సిస్ కేపిటల్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్లు మర్చంట్ బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ సానుకూల అంశాలతో ఉదయమే లాభాలతో మొదలైన సూచీలు, ఆద్యంతం లాభాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 71,991.97 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 63.47 పాయింట్లు పెరిగి 71,721 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు నిఫ్టీ కూడా 28.50 పాయింట్లు పెరిగి 21,647.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.03గా ఉంది. హీరోమోటోకార్ప్, బజాజ్ ఆటో, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, భారత్ పెట్రోలియం వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పాలీక్యాబ్ ఇండియా, ఆస్ట్రాజెనికా ఫార్మా, ఫొయెనిక్స్ మిక్స్, కెఇఐ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మరోవైపు ఐరోపా మార్కెట్లలో డిఎక్స్, సిఎసి సహ ప్రధాన సూచీలన్నీ లాభాల్లోనే కొనసాగుతున్నాయి. బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌కు అమెరికా అనుమతిచ్చిన నేపథ్యంలో కాయిన్ విలువ 1.32శాతం పెరిగి 46,346 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




# టెక్ కంపెనీలలో మళ్లీ లేఆఫ్స్ షురూ

**న్యూఢిల్లీ, జనవరి 11:** టెక్ కంపెనీలు ఇప్పటికీ ఆర్థిక మందగమనం నుంచి బయటపడినట్లు కనిపించడంలేదు. గతేడాది తొలగింపుల ధోరణిని 2024లోనూ కొనసాగిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ లేఆఫ్స్‌ను ప్రకటించగా, తాజాగా టెక్ దిగ్గజం గూగుల్ కూడా భారీగా తొలగింపులను ప్రకటించింది. కంపెనీ పునర్వ్యవస్థీకరణ, వ్యయ నియంత్రణలో భాగంగా ఏఐ విభాగంలో వందలాది మందిని ఇంటికి సాగనంపే ప్రక్రియను ప్రారంభించింది. ముఖ్యంగా హార్డ్‌వేర్, డిజిటల్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ విభాగాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నట్లు గూగుల్ స్పష్టం చేసింది. వాయిస్ ఆధారిత గూగుల్ అసిస్టెంట్, ఆగ్మెంటెడ్ రియాలిటీ హార్డ్‌వేర్ విభాగాల్లో పనిచేసే సిబ్బందితో సహా ఇతరులపై ప్రభావం ఉంటుందని ఒ ప్రకటనలో పేర్కొంది. ఇవికాకుండా కంపెనీ సెంట్రల్ ఇంజినీరింగ్ విభాగంలోనూ తొలగింపులు ఉండొచ్చని సంకేతాలిచ్చింది. మరోవైపు గూగుల్‌కు చెందిన ఫిట్‌బిట్ సహ-వ్యవస్థాపకులు జేమ్స్ పార్క్, ఎరిక్ ఫ్రైడ్‌మన్, ఇతర కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు తమ పదవులకు రాజీనామా చేయడం పరిశ్రమలో పెద్ద చర్చకు దారితీసింది. వీరి రాజీనామాల తర్వాతే గూగుల్ పెద్ద సంఖ్యలో లేఆఫ్స్ నిర్ణయం తీసుకుంది.




# క్షీణించిన పాలీక్యాబ్ షేర్లు

**ముంబై, జనవరి 11:** ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ డిసెంబరులో పాలీక్యాబ్ కంపెనీకి చెందిన పలు ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించినట్లు వచ్చిన నివేదికల నేపథ్యంలో జనవరి 11, గురువారం పాలీక్యాబ్ ఇండియా షేరు ధర ఓ దశలో 22శాతానికిపైగా పడిపోయింది. పాలీక్యాబ్ ఇండియా షేరు ధర క్రితం ముగింపు రూ.4,913.15కి వ్యతిరేకంగా గురువారం 10శాతం తగ్గి రూ.4,421.85 వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత స్టాక్ 22.4శాతం క్షీణతను నమోదు చేసి రూ.3.812.35 స్థాయికి చేరుకుంది. గురువారం ఉదయం బహుళ బ్లాక్ డీల్స్‌లో రూ.1,293 కోట్ల విలువైన దాదాపు 33 లక్షల షేర్లు చేతులు మారాయి. కంపెనీపై పన్ను ఎగవేత ఆరోపణలకు సంబంధించిన నివేదికల మధ్య పాలీక్యాబ్ ఇండియా షేరు ధర అస్థిరంగా ఉంది. జనవరి 9న మంగళవారం పాలీక్యాబ్‌పై పన్ను ఎగవేత ఆరోపణలు వచ్చాయి. ఈ కంపెనీలో ఆదాయపు పన్ను శాఖ రూ.200 కోట్ల అప్రకటిత ఆదాయాన్ని గుర్తించింది.

ఆ తర్వాత స్టాక్ 9శాతం పడిపోయింది. డిసెంబరు 2023లో సెర్చ్ ప్రొసీడింగ్స్ సమయంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులకు పూర్తిగా సహకరించాం. సెర్చ్ ఫలితానికి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ నుంచి కంపెనీకి ఎలాంటి సమాచారం అందలేదు అని కంపెనీ తెలిపింది. ఆదాయపు పన్ను శాఖ ఇటీవల పాలీక్యాబ్ ప్రాంగణంలో సోదాలు నిర్వహించింది. ఆర్థిక రికార్డులలో వ్యత్యాసాలను వెలికితీసింది. ప్రమోటర్ ఖాతాల్లో నమోదైన రూ.250-300 కోట్ల విలువైన లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖ గుర్తించిందని నివేదికలు పేర్కొన్నాయి. శోధన ఆపరేషన్ సమయంలో పత్రాలు, డిజిటల్ డేటా రూపంలో పెద్ద సంఖ్యలో నేరారోపణ సాక్ష్యాలు కనుగొన్నాం. ఈ సాక్ష్యాలు కొంతమంది అధికృత పంపిణీదారులతో సహకరిస్తూ సమూహం




అనుసరించిన పన్ను ఎగవేత విధానాన్ని వెల్లడిస్తున్నాయి. ప్రాథమిక విశ్లేషణ ఫ్లాగ్‌షిప్ కంపెనీ తన పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని అణచివేసేందుకు లెక్కలేనటువంటి నగదు అమ్మకాలు, లెక్కించబడని కొనుగోళ్లకు నగదు చెల్లింపులు, నిజమైన రవాణా, సబ్-కాంట్రాక్ట్ ఖర్చులు మొదలైనవాటిలో మునిగిపోయింది అని నివేదిక పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.